శుక్రవారం 9-9-2022



'రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు కళకళలాడాలి. పాడిపంటలతో పులకించిపోవాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+6 వెల: ₹ 5.50

సంపుటి: 15 సంచిక: 169

SIMULTANEOUSLY PRINTED AT SRIKAKULAM | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

క్లాస్ రూమ్ శిక్షణతోనే వేలాది NEET ర్యాంకులు సాధించాం

కోట్లాది తల్లిదండ్రుల హృదయాలను గెలిచాం



నీట్ 2022 లో శ్రీచైతన్య మొత్తం ర్యాంకులు **27659**

ఆలిండియా టాప్ 10 లోపు ర్యాంకులు (ఆల్ కేటగిరి)





Rank	Name	Appl. No.
1	V. JASWANTH SAI	Appl. No. 220410884698 (OBC)
2	J. VARAD VAIBHAV	Appl. No. 220410799845 (EWS)
3	E. SIDHARTH RAO	Appl. No. 220410343140 (GEN.)
3	G.H. VARDHAN NAIDU	Appl. No. 220410669896 (OBC)
3	VADITHYA TEJASWINI	Appl. No. 220410676934 (ST)
5	LAVODYA BRINDA	Appl. No. 220410184976 (ST)
6	ANUMEHA BHUKYA	Appl. No. 220410190951 (ST)
6	KRISHNA S R	Appl. No. 220410005635 (GEN.)
7	ARPIT NARANG	Appl. No. 220410854094 (GEN.)
8	C. YASHASWINI SREE	Appl. No. 220410394382 (OBC)
10	JUTURI NEHA	Appl. No. 220411203684 (GEN.)

వివిధ కేటగిరీల్లో శ్రీచైతన్య సాధించిన టాప్ ర్యాంకులు



INDIA'S LARGEST SCHOLARSHIP EXAM

SCORE STEM CHALLENGE – INDIA'S LARGEST SCHOLARSHIP EXAM – For Grades 1-13

OFFLINE Exam Dates: OCT 9th & 16th (SUNDAY)

REGISTER NOW

₹1000* Crores worth Scholarships | 100 Cash Rewards | 5 Trips to NASA | Upto 100% SCHOLARSHIP

For more details visit : infinitylearn.com/score

Marks-based concessions for Long-term Coaching admissions

MARKS IN NEET-2022	% of concession
> 460	90%
450 to 459	80%
440 to 449	70%
430 to 439	60%
420 to 429	50%
410 to 419	30%
400 to 409	20%
380 to 399	15%

Note: Offer for Limited Period Only

సరికొత్త శిక్షణా విధానంతో ర్యాంకు సాధనే లక్ష్యంగా సృష్టించిన లాంగ్‌టర్మ్ ప్రోగ్రాంతో

మీ డాక్టర్ కలని నిజం చేసుకోండి

NEET లాంగ్‌టర్మ్ అడ్మిషన్లు జరుగుచున్నవి

For more details & registration:

Scan QR Code for Website

040-66 06 06 06 | www.srichaitanya.net

Extraordinary Performance from Longterm Students in 2022

Student Name	Marks in 2021	Marks in 2022	Increse in Marks in NEET- 2022
PATCHA VENGALA RAO	217	589	372
D. VAMSI KRISHNA	260	603	343
T. RAJ KUMAR	227	560	333
KANDALA SYAM	220	551	331
KASA HARSHINI	297	602	305
N CHAKRADHAR RAO	261	558	297
KARUTURI GOPI PRIYA	294	585	291
SAJJARU ANOOP	385	660	275
H SHREYA KEDLAYA	363	636	273
D SRIKARI	302	571	269
ULCHI GAYATHRI	315	580	265
RONTALA MANIDEEP	291	551	260
REDDY SANDHYA RANI	361	620	259
U AKSHARA	358	615	257
RATHOD ARUN	329	581	252
K VARUN RAGHAV	401	650	249
J KOWSHIK	364	613	249
C. NAVYA CHOWDARY	371	615	244
K RAMESSHVAR REDDY	361	615	254
P. PRANAY KUMAR REDDY	400	635	235
PALLA SSVNE ASRITA	410	645	235

VIJAYAWADA: GOSALA SRI VYBHAVI-1: **9490871206** | SARASWATHI: **9177614839** | GOSALA SRIPRADHA: **8309191128** | GOSALA SRIPRADHA (EDPUGALLU): **9177730783 / 7780138848** | INDRA TOWERS: **8142566888** | RAMAN-1: **9652699222 / 9959099444** | **GUNTUR:** LONGTERM CAMPUS: **9490820195** | **VIZAG:** ASILMETTA VYAS BHAVAN DAYS: **9177033599** | GAJUWAKA RAMAN BHAVAN DAYS: **9177643514** | NAD DAYSCHOLLAR: **9177209834** | RAMAN BHAVAN SRIPADA BOYS HOSTEL: **9966102208** | SATYAM CAMPUS GIRLS: **7989126399** | **TIRUPATHI:** VEDAVYAS BHAVAN: **8686468610** | SARASWATHI G1 GIRLS CAMPUS: **9701168828** | VENKATADRI BHAVAN: **8247517039**

శ్రీచైతన్య విద్యాసంస్థలు

సత్యమేవ జయతే


సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+6 వెల: ₹ 5.50

సంపుటి: 15 సంచిక: 169

శుక్రవారం 9-9-2022



SIMULTANEOUSLY PRINTED AT SRIKAKULAM | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL


'ప్రజల రుణం తీర్చుకునేందుకు ఎంతటి కృషికైనా సిద్ధంగా ఉండాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+6 వెల: ₹ 5.50

సంపుటి: 15
సంచిక: 169

శుక్రవారం 9-9-2022

SIMULTANEOUSLY PRINTED AT SRIKAKULAM | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

నీట్ 2021 కటాఫ్ ప్రకారం, ఒకే ఒక్క సెంటర్ విజయవాడలో వేరెవ్వరూ సాధించలేని విధంగా, నీట్ 2022లో శ్రీ గోసలైట్స్ విద్యార్థులు సాధించబోయే మెడికల్ సీట్లు 1000+

550+ మార్కులు సాధించిన విద్యార్థులు

అందరి మాదిరిగా మేము కూడా ప్రకటిస్తే, 1000 లోపు ఆలిండియా ర్యాంకులు 26

Rank	Name	H.T. No.
91	K GOVARDHAN REDDY	1205120075
129	GAJULA HARISH	1209010562
132	M SONU SAMPREETH	1205130084
137	PULI PAVANI	1205010253
273	A VIKRAMSIMHA REDDY	1205220108
326	T HARSHITHA	1205210287
384	VADITHE JESSY ANJALI BAI	4207020013
399	M RISHI JNANA SREE	1205130500
413	P DIVYA SAI MANIKANTA	1205040073
420	B VENKATA KARTHIKEYA	1205140135
445	YENUGULA SAI SUDHA	1205130304
475	NARRA GREESHMANTH	1205160148
475	BANOTHU DHEERAJ	4223010124
515	B INDRA KUMAR	1205140193
521	URLANA VAHINI	1205180358
572	GUNTUPALLI DEEPTHI	1205100460
580	MANAM JAYA SRI	1205140268
723	C LAKSHMI THANUJA	1205200127
738	GANTA SRAVAN REDDY	1205230182
748	DASH SANDEEPAN	3603010363
802	GALI UDAY KIRAN REDDY	1205140154
802	M PAUL SARAH DIANA	1205160268
830	AARZOO ALI KAIF	1205010086
870	J C AMITHA RAJ	1205040001
948	P MAHESH REDDY	1205260446
966	S KAMALNATHA SAI	1201070252

కానీ నిజాయితీగా చెపితే ఇవి కేటగిరి ర్యాంకులు మాత్రమే

రేపటి డాక్టర్లను తీర్చిదిద్దే నేటి గురువులు శ్రీ గోసలైట్స్ డైరెక్టర్లు.

- BOTANY — ARUN KUMAR PANDEY, The Philosopher
- BOTANY — AJAY SRIVATSAV, Biobaba
- P HARIBABU
- ZOOLOGY — DR.ANURAG VARMA, The Catalyst
- SUNITHA BADREE, Miss Natural
- ARUN KUMAR MISHRA
- PHYSICS — MOHIT PANDEY, Mr. Cool
- PHYSICS — AKHILESH DUBEY, The Energy Booster
- ANSHUL KHANNA, AK47
- MANISH PANDEY, Mr Buffer
- DEEPAK SHARMA
- JAYANT OJHA
- CHEMISTRY — SAURABH PANT, The Mentor
- CHEMISTRY — MD. TAUFEEQ AHMED, Mr. Perfect
- LALIT CHAUHAN, Speed Star
- BIRMANI KUMAR SINGH, Mr Decent
- DIVYA PAUL, Lady Boss
- VIJAY SINGH PARIHAR, The Precipitator
- SHIVANGI BATRA, Queen of Tricks
- CHEMISTRY — N SRINIVASA RAO, Dean Daddy

NEET - 2023 లాంగ్‌టర్మ్ ఇంటెన్సివ్ కోచింగ్‌కై ప్రత్యేక ఫీజు రాయితీ

(200 మంది విద్యార్థులకు మాత్రమే)

NEET 2022 MARKS	480 & Above	470 to 479	460 to 469	450 to 459	440 to 449	430 to 439	420 to 429	400 to 419
Concession	90%	80%	70%	60%	50%	40%	30%	20%

నీట్-2022లో శ్రీ గోసలైట్స్ విద్యార్థుల మార్కుల విశ్లేషణ

మార్కులు	650 పైన	600 పైన	550 పైన	500 పైన	450 పైన	400 పైన
విద్యార్థుల సంఖ్య	21	118	305	747	1119	1274

*మరికొంత మంది విద్యార్థుల వివరాలు అందవలసి ఉంది

అద్భుత విజయాలు సాధించిన మా విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు మరియు శ్రీ గోసలైట్స్ టీమ్ అందరికీ అభినందనలు

Sri Gosalites Educational Institution's Vijayawada

Garuda Castle, Salipeta Road, Poranki (V), Penamaluru (M), VIJAYAWADA - 521 137, Andhra Pradesh
E: official@gosalites.com, E: gosalitesvja@gmail.com www.gosalites.com /srigosalites

VIJAYAWADA 98 582 18888, 98 583 18888, 98 584 18888



సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+6 వెల: ₹ 5.50

సంపుటి: 15 సంచిక: 169

శుక్రవారం 9-9-2022

SIMULTANEOUSLY PRINTED AT SRIKAKULAM | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



కోహ్లి కమాల్

దాదాపు మూడేళ్ల తర్వాత కోహ్లి సెంచరీ.. అఫ్గాన్‌పై భారత్ విజయం -VIలో



ఐడియాలో ప్రభుత్వానికి వాటా

33% ఇచ్చేందుకు బోర్డు ఓకే.. రూ.10 ముఖ విలువలో షేర్లు జారీ! -VIలో



'నీట్' బాధిత కుటుంబంతో రాహుల్

భారత్ జోడో యాత్ర చేస్తున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ.. అనిత అనే 'నీట్' బాధిత విద్యార్థిని కుటుంబాన్ని పరామర్శించారు.

వివరాలు 6లో



బీజేపీని గద్దె దించడం ఖాయం

సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు విపక్ష పార్టీలన్నీ ఏకమవుతాయని పశ్చిమ బెంగాల్ సీఎం మమతాబెనర్జీ తెలిపారు.

వివరాలు 6లో



మానవాభివృద్ధి ఐదేళ్లు వెనక్కి..

ప్రపంచంపై కరోనా విసిరిన పంజాతో మానవాభివృద్ధి అయిదేళ్లు వెనక్కి వెళ్లిందని ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక వెల్లడించింది.

వివరాలు 6లో



2024 ఎన్నికల్లో పోటీ చేస్తా..

అమెరికాలో 2024లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో తాను పోటీ చేస్తానన్న సంకేతాలను ఆ దేశ మాజీ అధ్యక్షుడు ట్రంప్ ఇచ్చారు.

వివరాలు 6లో

న్యూస్‌రీల్

'అమరావతి'లో పేదలు ఉండకూడదా?



'రాజధానిలో పేదలు ఉండకూడదా? వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వొద్దా? కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారమే జరగాలా? అమరావతి మీ ఒక్కరి సొత్తా?' అని మాజీ మంత్రి పేర్ని నాని.. చంద్రబాబును, ఎల్లో మీడియాను నిలదీశారు.

వివరాలు 9లో ▸

ఆ చిన్నారులకు ప్రభుత్వం బాసట



లోన్ యాప్ నిర్వాహకుల వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న దుర్గారావు, రమ్యలక్ష్మిల ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. బాధ్యులపై కఠిన చర్యలకు ఆదేశించింది. చిన్నారులు నాగసాయి, లిఖిత శ్రీ అనాథలు కావడంతో చలించిన సీఎం జగన్ రూ.10 లక్షల సాయం ప్రకటించారు.

వివరాలు 3లో ▸

కర్నూలులో వైభవంగా గణేశ్ నిమజ్జనాలు



వినాయక నిమజ్జనోత్సవాలు కర్నూలులో వైభవంగా జరిగాయి. 9 రోజుల పాటు పూజలందుకున్న బొజ్జ గణపయ్యలకు వినాయక్ ఘాట్‌లోని కేసీ కాల్వలో భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు.

వివరాలు 9లో ▸

మావోయిస్టుల భారీ డంప్ స్వాధీనం



పోలీసు బలగాలు, సీఆర్‌పీఎఫ్ జవాన్లు అల్లూరి సీతారామరాజు జిల్లా జక్కం అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేస్తుండగా.. మావోయిస్టుల భారీ డంప్ బయటపడింది. ఇందులో చైనాకు చెందిన సాంకేతిక సామగ్రి, రూ.39 లక్షల నగదు, పేలుడు పదార్థాలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

వివరాలు 9లో ▸

ఇదండీ సంగతి



భారత్, పాక్ మధ్య శాంతి నెలకొల్పడానికి మీ వంతు కృషి చేస్తున్నారా సార్!!

రైతుకు యంత్రాల దన్ను

వైఎస్సార్ యంత్ర సేవ కింద అన్ని ఆర్బీకేల్లోనూ పరికరాలు, యంత్రాలు

వ్యవసాయ అనుబంధ రంగాలపై సమీక్షలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్

- ఇప్పటికే 6,525 ఆర్బీకేల్లో ఏర్పాటు.. మిగిలిన 4,225 కేంద్రాల్లో త్వరలో..
- ఈ కేంద్రాల ద్వారా అందిస్తోన్న సేవల వివరాలు ప్రదర్శించాలి
- 2022–23లో కార్యాచరణ కోసం రూ.1,325 కోట్లు
- 7.13 లక్షల మందికి వ్యక్తిగత యంత్ర పరికరాలు
- 80 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రైతులకు.. మిగిలిన వారికి 20 శాతం
- అవసరమైన చోట భూ విస్తీర్ణాన్ని బట్టి పంపిణీ
- గిరిజన ప్రాంతాల్లో ఎస్టీ రైతులకు అధిక ప్రాధాన్యం
- కలెక్షన్ సెంటర్లు, కోల్డ్ రూమ్‌లు, గోదాముల నిర్మాణం సత్వరమే పూర్తి
- చిత్తూరు డెయిరీని త్వరితగతిన పునరుద్ధరించాలి



సాక్షి, అమరావతి: 'రాష్ట్రంలోని ప్రతి రైతు భరోసా కేంద్రంలోనూ వైఎస్సార్ యంత్ర సేవా కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఈ కేంద్రాల్లోని పరికరాలు, యంత్రాలన్నీ రైతులకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలి. ఎలాంటి పరికరాలు, వాటి అద్దె, ఏయే సేవలు అందుబాటులో ఉన్నాయో తెలిపే సమగ్రమైన పోస్టర్లను ఆర్బీకేల్లో ప్రదర్శించాలి. రైతు గ్రూపులే కాదు.. ఆయా గ్రామాల్లోని రైతులందరూ సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలి' అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వ్యవసాయ అనుబంధ రంగాలపై గురువారం

> ఈ ఏడాది 7,13,150 మంది రైతులకు టార్పాలిన్‌లు, వ్యక్తిగత యంత్రాలు, పరికరాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలి. ఇందులో 80 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రైతులకు.. 20 శాతం మిగిలిన వర్గాల వారికి ఇవ్వాలి. అవసరమైన చోట భూ విస్తీర్ణాన్ని బట్టి పరికరాలు పంపిణీ చేయాలి. షెడ్యూల్డ్ ఏరియాల్లో ఎస్టీ రైతులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ఆర్బీకే యూనిట్‌గా వీటి పంపిణీ జరగాలి.
>
> – ముఖ్యమంత్రి వైఎస్ జగన్

ఆయన తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో 10,750 ఆర్బీకేలు ఉండగా, ఇప్పటికే 6,525 ఆర్బీకేల్లో యంత్ర సేవ పథకం కింద వ్యవసాయ ఉపకరణాల పంపిణీ పూర్తి చేశామని ఈ సందర్భంగా అధికారులు సీఎంకు వివరించారు. వరి ఎక్కువగా సాగయ్యే ప్రాంతాల్లో 1,615 క్లస్టర్ స్థాయి సీహెచ్‌సీలు ఏర్పాటు చేయాలని సంకల్పించగా, ఇప్పటికే 391 చోట్ల హార్వెస్టర్లతో పాటు పలు రకాల యంత్రాల పంపిణీ పూర్తి చేశామని చెప్పారు. ఇప్పటి వరకు రూ.690.87 కోట్ల విలువైన

మిగతా 3వ పేజీలో ▶



రాణి ఎలిజబెత్ ఇకలేరు

బ్రిటన్‌ను సుదీర్ఘకాలం పాలించిన రాణిగా చరిత్ర

బల్మోరల్‌కు చేరుకున్న కుటుంబసభ్యులు

బ్రిటన్‌ను 70 ఏళ్లు పాలించి ఎన్నో చారిత్రక ఘట్టాలకు సాక్షిగా నిలిచిన రాణి ఎలిజబెత్–2(96) ఇకలేరు. వేసవి విరామం కోసం స్కాట్లాండ్‌లోని బల్మోరల్ కోటలో ఉన్న రాణి వయో సంబంధిత సమస్యలతో గురువారం తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని బకింగ్ హామ్ ప్యాలెస్ ప్రకటించింది. ఆమె కుమారుడు ప్రిన్స్ చార్లెస్, ప్రిన్స్ హ్యారీ, ఇతర కుటుంబసభ్యులు బల్మోరల్‌కు వెళ్లారు.


6లో

మరోవైపు రాణి మరణవార్త తెలిసిన లండన్ వాసులు, పర్యాటకులు బకింగ్ హామ్ ప్యాలెస్ వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకుంటున్నారు. భారత ప్రధాని మోదీ సహా పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. 1926లో జన్మించిన ఎలిజబెత్–2.. చిన్న వయసులోనే రాణి కిరీటం ధరించి బ్రిటన్‌ను సుదీర్ఘకాలం పాలించారు.

ఇక బ్రిటన్ రాజు చార్లెస్

ఢిల్లీ కర్తవ్యపథ్‌లో సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ఆవిష్కరించి, నివాళులర్పిస్తున్న ప్రధాని మోదీ







నేతాజీ మార్గంలో నూతన శిఖరాలకు..

కానీ ఆ సదావకాశం భారత్ కోల్పోయింది

నేతాజీ విగ్రహావిష్కరణలో ప్రధాని మోదీ

- నేతాజీ సుభాష్ చంద్రబోస్ చూపిన బాటలో దేశం పయనించి ఉంటే ఈ రోజు భారత్ సర్వోన్నత శిఖరాలను అధిరోహించి ఉండేదని ప్రధాని మోదీ శ్లాఘించారు. ఆధునీకరించిన ఇండియా గేట్ ప్రాంతంలో 28 అడుగుల ఎత్తయిన, 65 టన్నుల బరువైన నేతాజీ ఏకశిలా గ్రానైట్ విగ్రహాన్ని ప్రధాని మోదీ గురువారం ఆవిష్కరించారు. అలాగే ఢిల్లీలో రాష్ట్రపతి భవన్ నుంచి ఇండియా గేట్ వరకు విస్తరించిన, కొత్త సొబగులు అద్దుకున్న 'కర్తవ్య పథ్'ను ప్రధాని ప్రారంభించారు.

6లో

ఆంధ్రప్రదేశ్‌కు 'ఇన్‌ఫ్రా ఫోకస్' అవార్డు

- పోర్టు ఆధారిత మౌలిక వసతుల అభివృద్ధిలో అద్భుత పనితీరు
- దేశంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఎంపిక.. 27న ఢిల్లీలో అవార్డు బహూకరణ



సాక్షి, అమరావతి: తీరప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. దేశీయ ఇన్‌ఫ్రా రంగంపై ప్రముఖ వాణిజ్య దినపత్రిక ఎకనామిక్ టైమ్స్ ఏటా ప్రకటించే అవార్డు ఏపీ పోర్టులకు దక్కింది. పోర్టు ఆధారిత మౌలిక వసతుల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి, అత్యుత్తమ ప్రగతికి గుర్తింపుగా ఇన్‌ఫ్రా ఫోకస్ అవార్డుకు

మిగతా 3వ పేజీలో ▶

నీట్ ఏ ర్యాంక్.. ఎక్కడ సీట్..?

నీట్ యూజీ ర్యాంకుల ప్రకటనతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో ఉత్కంఠ

- జాతీయ ర్యాంక్ ఆధారంగా రాష్ట్ర స్థాయిలో ఎంత ర్యాంక్ వస్తుందోనన్న అంచనాల్లో విద్యార్థులు
- రాష్ట్రంలో నీట్ క్వాలిఫై అయినవారు 61.77% మంది
- గతేడాదితో పోలిస్తే 16.11 శాతం పెరిగిన అర్హులు
- దేశంలో నీట్ అర్హులు 59.27 శాతం మాత్రమే

సాక్షి, అమరావతి: వైద్య విద్య కోర్సుల ఔత్సాహికులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూసిన నేషనల్ ఎంట్రన్స్ కమ్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నీట్)–యూజీ 2022 ఫలితాలు బుధవారం అర్ధరాత్రి విడుదలైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జాతీయ స్థాయిలో వచ్చిన ర్యాంక్ ఆధారంగా రాష్ట్ర స్థాయిలో ఏ ర్యాంక్ వస్తుంది? ఆ ర్యాంక్‌కు ఏ కాలేజీలో సీట్ వచ్చే అవకాశం ఉంటుంది? అని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అంచనాలు వేసుకుంటున్నారు.



గతేడాదితో పోలిస్తే ఈసారి నీట్‌లో అర్హత పొందిన వారి సంఖ్య పెరిగింది. 2021లో రాష్ట్రం నుంచి 57,721 మంది పరీక్ష రాయగా 33,841 మంది అర్హత సాధించారు. ఇక ఈ ఏడాది (2022)లో 65,305 మంది నీట్‌కు హాజరు కాగా 40,344 మంది అర్హులుగా నిలిచారు. అంటే 61.77% మంది

మిగతా 8వ పేజీలో ▶

నీట్‌లో సత్తా చాటిన ఎస్సీ గురుకులాలు


అర్హత సాధించిన 85 మంది విద్యార్థులు

8లో

రికార్డు స్థాయిలో యూఎస్ వీసాలు

- భారతీయ విద్యార్థులకు అమెరికా ఈ ఏడాది రికార్డుస్థాయిలో వీసాలు జారీచేసింది. ఉన్నత విద్య కోసం 82 వేల మందికి వీసాలు జారీ చేసింది. 2022లో విదేశీ విద్యార్థులకు జారీ చేసిన వీసాల్లో భారతీయులదే అగ్రస్థానమని అమెరికా కాన్సులేట్ తెలిపింది. మొత్తం విద్యార్థి వీసాల్లో 20% భారతీయులవే ఉన్నాయి.

8లో



మళ్లీ మహోగ్రం

- శ్రీశైలంలో 4.26 లక్షల క్యూసెక్కులతో పోటెత్తిన కృష్ణమ్మ
- పది గేట్లు ఎత్తివేత.. రెండు కేంద్రాల్లో కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి
- సాగర్‌లోకి 4.23 లక్షల క్యూసెక్కులు, పులిచింతలలోకి 3.67 లక్షల క్యూసెక్కులు
- ప్రకాశం బ్యారేజీ గేట్లెత్తి 2.57 లక్షల క్యూసెక్కులు కడలిలోకి

9లో

42 Years of excellence in Quality Education

నీ జ్ఞాపకాల స్ఫూర్తితో...

కనిపించే దేవుడు వైద్యుడు... ఆ దేవుణ్ణి సృష్టించే దేవాలయం..

శశి విద్యాలయం

NEET-2022లో సంచలన ఫలితాలతో దేశవ్యాప్తంగా
'శశి' వేలివెన్ను మరోసారి తన సత్తా చాటింది.

SASI EDUCATIONAL INSTITUTES VELIVENNU

08819-350007 | www.sasi.co.in

ALL INDIA RANK 12th

OPEN CATEGORY

STATE RANK 1st

710/720 ALL INDIA TOP 3rd MARK

MATTA DURGA SAI KEERTHI TEJA
A NO : 220410601430 (Regular)

శ్రీ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ, వ్యవస్థాపక ఛైర్మన్

"విద్యాస్వామ్యం మా నినాదం... ఉజ్వల భవిష్యత్తు సాధించే భావి తరాలను నిర్మించి... దేశాన్ని అఖండ విద్యాలయంలా మార్చాలన్నదే శశి విద్యాసంస్థ సంకల్పం. గ్రామీణ విద్యార్థులను సైతం జాతీయ స్థాయిలో ముందు వరుసలో నిలుపడమే శశి విద్యాసంస్థల సదాశయం."

శ్రీమతి బూరుగుపల్లి రాధారాణి, వ్యవస్థాపక డైరెక్టర్

"విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలంటే చక్కని ఇంటి వాతావరణం అత్యవసరం. శశి విద్యా సంస్థ ఈ విషయంలో ముందుంటుంది. పల్లె నుండి ఢిల్లీ దాక దూరప్రాంతాల నుండి గెలవాలని పట్టుదలతో ఇక్కడికి వచ్చే విద్యార్థులను సంస్థ అమ్మలా ఆదరిస్తుంది."

బూరుగుపల్లి రవికుమార్, ఛైర్మన్

"ఉత్తమ విద్య చదువుకోవాలని ఆశించే విద్యార్థుల కోరికలకు తగ్గట్టుగా శశి నిరంతరం కొత్త మార్గాలను అన్వేషిస్తుంది...కొత్త సాధనాలను అందిస్తుంది. దేశంలోనే అత్యున్నత ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌లు సృష్టిస్తున్నాం. బంగారు భవితను కోరే విద్యార్థుల కలలు ఇక్కడ సాకారమవుతాయి. ఆ దిశగా మేం ప్రయత్నిస్తున్నాం...ప్రయాణిస్తున్నాం."

శ్రీమతి బూరుగుపల్లి లక్ష్మీ సుప్రియ, వైస్ ఛైర్మన్

"అమ్మఒడికి మరో రూపం మా శశి ప్రాంగణం. భద్రతకు మరో పేరు. తల్లిదండ్రులు తమ పిల్లల బాగోగులు గురించి ఏమాత్రం ఆందోళన చెందకుండా నిశ్చింతంగా ఉండేలా నిరంతరం శ్రమిస్తున్నాం. విద్యార్థుల ఆరోగ్యం మరియు భద్రత...మా బాధ్యత."



"మాది శశి కుటుంబం. ఈ మాట సగర్వంతో చెబుతున్నాం, గత సంవత్సరం మా పెద్దబ్బాయి శశిలో మంచి నీట్ ర్యాంకుతో ఎయిమ్స్‌లో సీటు సాధించాడు. ఇప్పుడు మా చిన్నబ్బాయి ఒపెన్ కేటగిరిలో ఆలిండియా 12వ ర్యాంకు మరియు ఆంధ్ర రాష్ట్రంలో 1వ ర్యాంకు సాధించాడు. దీనితో పాటు EAPCET స్టేట్ 2వ ర్యాంకు, NTSE, POLYCET లలో మొదటి ర్యాంకు సాధించాడు. మా ఇద్దరు పిల్లలు స్కూలు నుంచి కాలేజ దాకా శశి ప్రత్యేకంగా రూపొందించిన ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌లో సాధన చేయడం వలనే రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించారు. ఇది ముమ్మాటికి శశి విద్యాసంస్థల విజయమే."

నీట్ టాపర్ కీర్తి తేజ తల్లిదండ్రులు
ప్రొఫెసర్ మట్టా పరాత్పర రావు, శ్రీమతి నాగ అంబిక

ఆలిండియా వివిధ కేటగిరీలలో టాప్ ర్యాంకర్లు

RANK	NAME	A NO
89	MULEM ANJALI PRIYA	220410623118
192	S BHANU TEJA REDDY	220410524182
258	K KUNDAN	220410880242
282	S ANAND VARDHAN	220410600655
319	S NAVEEN KRISHNAN	220410817517
485	M MONISRI	220410723922
501	K NISSI JOY	220411025771
572	N L S CH KARTHIK	220410790916
725	J HARSHITHA	220410855710
743	B TEJASWINI	220410594837
842	K HARSHA VARDHAN	220410620625
848	K HARSHA	220410799356

AND MANY MORE BEST RANKS..

100 BELOW	2
500 BELOW	7
1000 BELOW	13
2000 BELOW	24
5000 BELOW	50
10000 BELOW	99
20000 BELOW	169
30000 BELOW	240

NEET - 2022 EXPECTING 250+ MBBS SEATS

NEET 2020-21 (MBBS)	227
NEET 2019-20 (MBBS)	202
NEET 2018-19 (MBBS)	180
NEET 2017-18 (MBS)	145
NEET 2016-17 (MBBS)	133
NEET 2015-16 (MBBS)	161
NEET 2014-15 (MBBS)	134

2021 AIIMS JIPMER/AFMC seats 20

2020 AIIMS JIPMER seats 18

2019 AIIMS JIPMER seats 15

NEET & IIT MAIN LONG TERM BATCH

STARTS FROM 18TH SEP 2022

NEET లో 480 పైన మార్కులు మరియు MAIN లో 90 Percentile పైన సాధించిన విద్యార్థులు లాంగ్‌టర్మ్ కోచింగ్‌కు 100% ఫీజు రాయితీకై సంప్రదించండి.

PROGRAM HIGHLIGHTS:

- Both Residential and Day scholar facilities.
- Merit Scholarship Test
- Study Material prepared by our Experts
- Best Faculty
- NEET/ IIT Coaching with Personalized syllabus and materials.
- Extensive care and personal attention to all students.
- Exclusive mentor for each student
- Daily tests, weekly Grand Tests



NEET-2022

కౌన్సిలింగ్‌పై అవగాహన సదస్సు సెప్టెంబర్ 18 వేలివెన్ను క్యాంపస్ నందు ఉదయం 10 గంటలకు

SASI VELIVENNU: 08819-350007, 9553200007
SASI RAJAMAHENDRAVARAM: 70365 00007, 95535 00007
SASI TIRUPATI: 0877-2230007, 8096300007
SASI BENGALURU: 70363 00007, 70369 00007

క్లుప్తంగా

బీసీల అభివృద్ధికి అనేక చర్యలు

- వాటిని ఆ వర్గాలకు చేరువ చేయండి
- ఆర్.కృష్ణయ్య, ఇతర బీసీ నేతలకు ముఖ్యమంత్రి జగన్ సూచన



సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య గురువారం సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ బలహీనవర్గాల అభ్యున్నతికి, వారి ఆర్థిక, సామాజిక పురోభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని, వాటిని ఆ వర్గాలకు చేరువ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య బీసీల సమస్యలను ముఖ్యమంత్రి జగన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆ సమస్యలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. కృష్ణయ్యతోపాటు ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు లాకా వెంగళరావు యాదవ్, ప్రధాన కార్యదర్శి శేషపాణి కూడా ముఖ్యమంత్రి జగన్‌ను కలిశారు.

భీమవరం ఎఫ్‌సీఐ డిపో మేనేజర్ అరెస్ట్

రూ.15 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న సీబీఐ

దొండపర్తి (విశాఖ దక్షిణ): కూలీల జీతాల చెల్లింపు విషయంలో తప్పులను గుర్తించకుండా ఉండేందుకు రూ.15 వేలు లంచం తీసుకుంటూ భీమవరం ఎఫ్‌సీఐ డిపో మేనేజర్ పెద బాబూరావు దొరికిపోయారు. ఆయనను విశాఖ సీబీఐ అధికారులు గురువారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వివరాల ప్రకారం.. 35 మంది కూలీల జీతాల ఎంట్రీల్లో లోటుపాట్లు గుర్తించకుండా ఉండేందుకు ప్రతి నెలా రూ.25 వేలు ఇవ్వాలని పెద బాబూరావు కోరారు. దీనిపై కూలీల నాయకుడు సీబీఐకి ఫిర్యాదు చేశారు. దీంతో సీబీఐ అధికారులు చెప్పిన విధంగా డిపో మేనేజర్‌కు తొలి విడతగా రూ.15 వేలు ఇస్తున్న సమయంలో అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పెద బాబూరావు కార్యాలయం, నివాసంలో సోదాలు నిర్వహించి పలు డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. ఆయనను విశాఖ సీబీఐ కోర్టులో ప్రవేశపెట్టారు.

ఆ చిన్నారులకు ప్రభుత్వం బాసట

- దంపతుల ఆత్మహత్య ఘటనపై సీరియస్
- తక్షణమే స్పందించిన సీఎం వైఎస్ జగన్
- రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందజేత
- లోన్ యాప్ బాధ్యులపై కఠిన చర్యలకు ఆదేశం



చిన్నారులకు రూ.10 లక్షల చెక్కులను అందజేస్తున్న వాసిరెడ్డి పద్మ, ఎంపీ భరత్, కలెక్టర్ కె.మాధవీలత

రాజమహేంద్రవరం సిటీ/కంబాలచెరువు : తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో లోన్ యాప్ నిర్వాహకుల వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న కొల్లి దుర్గారావు, రమ్యలక్ష్మి దంపతుల ఘటనను రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. వేధింపులు, ఒత్తిళ్లకు గురిచేసి.. దంపతుల ప్రాణాలను బలిగొన్న లోన్ యాప్ బాధ్యులపై కఠిన చర్యలకు ఆదేశించింది. తల్లిదండ్రుల మృతితో ఏకాకులైన చిన్నారులు తేజస్వి నాగసాయి (4), లిఖిత శ్రీ (2) భవిష్యత్ దృష్ట్యా తీవ్రంగా చలించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. చెరో రూ.5 లక్షల చొప్పున రూ.10 లక్షల సాయం ప్రకటించారు. అమ్మమ్మ గార్డియన్‌గా చిన్నారుల పేరుతో ఈ మొత్తాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి, దానిపై వచ్చే వడ్డీతో వారి జీవనం సాగేలా చర్యలు తీసుకున్నారు. ఈ పిల్లల చదువు కోసం అమ్మ ఒడి పథకం వర్తింప చేయనున్నారు. ఇందులో భాగంగా సీఎం ఆదేశాల మేరకు గురువారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ, ఎంపీ మార్గాని భరత్ రామ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, తదితరులు.. చిన్నారుల తాత, అమ్మమ్మ దూలం యేసు, పద్మలు ఉంటున్న ఆనంద్ నగర్‌లోని ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. ప్రభుత్వ సాయానికి సంబంధించిన చెక్కులు అందజేశారు. ప్రభుత్వం చిన్నారులకు అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

కఠిన చర్యలు తప్పవు

ఈ సందర్భంగా వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ లోన్ యాప్ నిర్వాహకులు వేధింపులకు పాల్పడితే బాధితులు ఆత్మహత్యలకు పాల్పడకుండా ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని పిలుపు నిచ్చారు. ఇందుకు మహిళా కమిషన్ మద్దతుగా నిలుస్తుందని చెప్పారు. ఎంపీ మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ.. లోన్ యాప్‌లను బ్యాన్ చేసే విధంగా పార్లమెంట్‌లో ప్రస్తావించామని, త్వరలో కఠిన చర్యలు తప్పవన్నారు. చిన్నారులు ఉన్నత చదువులు చదివేలా తాను అండగా నిలుస్తానని ప్రకటించారు. ఐసీడీఎస్ సహకారంతో చిన్నారుల చదువుకు పూర్తి అండగా ఉంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ మాధవీలత తెలిపారు. ఈ కార్యక్రమంలో రుడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి, వైఎస్సార్‌సీపీ రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ పాల్గొన్నారు.

నిందితుల కోసం మూడు బృందాలు

దంపతుల ఆత్మహత్యకు కారణమైన లోన్ యాప్ బాధ్యులను పట్టుకునేందుకు మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని ఏఎస్పీలు ఎం.రజనీ, జి.వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం వారు మీడియాతో మాట్లాడుతూ.. ఈ యాప్ నిర్వాహకులపై కేసు నమోదు చేశామన్నారు. దుర్గారావు పలు రుణ యాప్‌ల ద్వారా రూ.50 వేల వరకు రుణం తీసుకున్నారని తెలిపారు. లోన్ యాప్‌ల వారు ఫొటోలను మార్ఫింగ్ చేసి.. అశ్లీల ఫొటోలు, వీడియోలుగా మార్చి.. లోన్ తీసుకున్న వారి కాంటాక్ట్ నంబర్లకు పంపిస్తామని బెదిరిస్తూ వేధిస్తున్నారన్నారు. బాధితులు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని చెప్పారు.

ఏపీకి 'ఇన్‌ఫ్రా ఫోకస్' అవార్డు

▶ మొదటి పేజీ తరువాయి

ఎంపిక చేసినట్లు మంత్రి అమర్‌నాథ్‌కు రాసిన లేఖలో ఎకనామిక్ టైమ్స్ పేర్కొంది. సెప్టెంబర్ 27న ఢిల్లీలోని హయత్ రెసిడెన్సీలో జరిగే 7వ ఇన్‌ఫ్రా ఫోకస్ అవార్డుల కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. దీనికి హాజరు కావాలని మంత్రి అమర్‌నాథ్‌ను టైమ్స్ గ్రూప్ ఆహ్వానించింది. నీతి ఆయోగ్ సలహాదారుడు సుధేందు జే సిన్హా అధ్యక్షతన ఏర్పాటైన జ్యూరీ అన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్న వివిధ ఇన్‌ఫ్రా ప్రాజెక్టులను పరిశీలించి అవార్డుకు ఎంపిక చేసింది.

సముద్ర వాణిజ్యంపై దృష్టి

దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా రూ.25,000 కోట్ల వ్యయంతో రామాయపట్నం, మచిలీపట్నం, భావనపాడు పోర్టులతో పాటు తొమ్మిది ఫిషింగ్ హార్బర్లను నిర్మిస్తోంది. దీనికి తోడు పోర్టులను అనుసంధానిస్తూ జాతీయ రహదారులు, రైల్వే లైన్ల నిర్మాణ పనులు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. విశాఖ, అనంతపురం వద్ద రెండు భారీ మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులను అభివృద్ధి చేసే విధంగా కేంద్రంతో ఒప్పందం చేసుకోవడమే కాకుండా కొప్పర్తి, ఓర్వకల్లు వద్ద మరో రెండు మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కుల నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. వీటితో పాటు విశాఖ–చెన్నై, చెన్నై–బెంగళూరు పారిశ్రామిక కారిడార్లలో భాగంగా కృష్ణపట్నం వద్ద క్రిస్ సిటీ పేరుతో భారీ పారిశ్రామిక వాడ నిర్మాణానికి రూ.1,054.6 కోట్ల విలువైన పనులకు టెండర్లను పిలిచింది. కాకినాడ వద్ద బల్క్ డ్రగ్ పార్కు, విశాఖ అచ్యుతాపురం, నక్కపల్లి, రాంబిల్లి వద్ద పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పోర్టు ఆధారిత అభివృద్ధి పనులను వివరిస్తూ ఎకనామిక్ టైమ్స్ జాతీయ స్థాయిలో కథనాన్ని ప్రచురించనున్నట్లు లేఖలో పేర్కొంది.

ప్రతి 50 కి.మీ.కు పోర్టు లేదా హార్బర్: మంత్రి అమర్‌నాథ్

974 కి.మీ పొడవైన సుదీర్ఘ తీర ప్రాంతాన్ని వినియోగించుకోవడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించాలని సీఎం వైఎస్ జగన్ లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఇందులో భాగంగా ప్రతి 50 కి.మీకి పోర్టు లేదా ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పనులకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం ఆనందదాయకం. సీఎం జగన్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు కేంద్రానికి, పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి.

పోలవరంలో పీపీఏ బృందం



పీపీఏ బృందానికి ప్రాజెక్టు వివరాలను తెలియజేస్తున్న సీఈ సుధాకర్‌బాబు



పోలవరం పనులను పరిశీలిస్తున్న పీపీఏ బృంద సభ్యులు



స్పిల్‌వే గ్యాలరీని పరిశీలిస్తున్న సీఎస్ఎంఆర్ఎస్ బృందం సభ్యులు

పోలవరం రూరల్: పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) బృందం గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. పీపీఏ కార్యదర్శి ఎం.రఘురామ్, సీఈ రాజేష్‌కుమార్, డైరెక్టర్ పి.దేవేంద్రరావు కాఫర్ డ్యామ్, స్పిల్‌వే బ్రిడ్జి పనులను పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును సీఈ సుధాకర్‌బాబు వివరించారు. క్యాంపు కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో ప్రాజెక్టు పనులపై బృందం సభ్యులు సమీక్షించారు. శుక్రవారం కూడా పనులు పరిశీలించనున్నారు. వారివెంట ఈఈలు మల్లికార్జునరావు, పి.ఆదిరెడ్డి, డీఈ కె.శ్రీనివాసరావు ఉన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను సెంట్రల్ సాయిల్ అండ్ మెటీరియల్ రీసెర్చ్ సెంటర్ (సీఎస్ఎంఆర్ఎస్) నాణ్యత విభాగానికి చెందిన శాస్త్రవేత్తలు పి.కె.ముంజిని, సోలంకి గురువారం పరిశీలించారు. పనులు, నాణ్యత ప్రమాణాలపై ఇంజనీరింగ్ అధికారులు వారికి వివరించారు. గ్యాప్–3 కాంక్రీట్ పనులు, స్పిల్‌వే గ్యాలరీ పనులను చూసిన వారు తూర్పుగోదావరి జిల్లాలో జరుగుతున్న టన్నెల్ పనులను కూడా పరిశీలించి ప్రాజెక్టు ప్రాంతంలోని ల్యాబ్‌లో కొన్ని పరీక్షలు నిర్వహించారు. వారి వెంట డీఈ శ్రీకాంత్ ఉన్నారు.

26 నుంచి శ్రీశైలంలో దసరా ఉత్సవాలు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైలంలో ఈ నెల 26 నుంచి అక్టోబర్ 5వ తేదీ వరకు దసరా మహోత్సవాలు నిర్వహించనున్నట్టు ఈవో లవన్న తెలిపారు. స్థానిక దేవస్థాన పరిపాలన భవనంలో ఉత్సవాలపై గురువారం సన్నాహక సమావేశం నిర్వహించారు. వేడుకల్లో స్వామి, అమ్మవార్లకు జరిపించాల్సిన కైంకర్యాలు, భక్తులకు కావాల్సిన ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణపై చర్చించారు. ఉత్సవాల్లో అమ్మవారి ఉత్సవమూర్తికి నవదుర్గల అలంకరణ చేయనున్నట్టు ఈవో తెలిపారు. అక్టోబర్ 4న రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పిస్తారని పేర్కొన్నారు.

సివిల్ సర్వీస్ ఉద్యోగులకు క్రీడాపోటీలు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో సివిల్ సర్వీసెస్ ఉద్యోగులకు 17 క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు శాప్ ఎండీ డాక్టర్ నక్కల ప్రభాకర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21, 22 తేదీల్లో జిల్లాస్థాయిలో చీఫ్ కోచ్‌ల ఆధ్వర్యంలో పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ పోటీల్లో రాణించిన వారిలో ఒక్కో విభాగం నుంచి ముగ్గురు క్రీడాకారులను ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. వీరు ఈ నెల 27 నుంచి 29 వరకు విజయవాడ, గుంటూరుల్లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయిలో రాణించినవారు భారత్ సివిల్ సర్వీసెస్ క్రీడాపోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి గల సివిల్ సర్వీసెస్ ఉద్యోగులు తమ గుర్తింపుపత్రాలతో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థల్లో పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

ఎస్వీయూకి రూ.10 కోట్ల భారీ ప్రాజెక్టు



ప్రాజెక్టు పత్రాన్ని విడుదల చేస్తున్న ఎస్వీయూ వీసీ, తదితరులు

తిరుపతి ఎడ్యుకేషన్: ఎస్వీ యూనివర్సిటీలోని హోమ్ సైన్స్ అండ్ ఫుడ్ టెక్నాలజీ విభాగానికి రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ రూ.10 కోట్ల భారీ ప్రాజెక్టును మంజూరు చేసినట్టు వర్సిటీ వీసీ ప్రొఫెసర్ రాజారెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన పత్రాన్ని ఆయన గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాజెక్టు కింద వర్సిటీ ఫుడ్ టెక్నాలజీ విభాగాన్ని ఆహార ఉత్పత్తి పరిశ్రమలకు అనుసంధానం చేస్తున్నట్టు తెలిపారు. హోమ్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఆహార ఉత్పత్తుల పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. రైతులు పండించిన ఆహార ఉత్పత్తులు, పరిశ్రమల్లో ప్రాసెసింగ్ చేసిన ఆహార సంబంధ పదార్థాలను ఈ కేంద్రంలో పరీక్షించి, నాణ్యత నిర్ణయించి ధ్రువీకరిస్తామని చెప్పారు. తద్వారా సులభంగా ఆహార ఉత్పత్తుల ఎగుమతికి అవకాశం ఉంటుందన్నారు.

రియల్టర్ రఘునాథ్ హత్యకేసు సీబీఐకి

అప్పగించిన కర్ణాటక హైకోర్టు.. డి.కె.శ్రీనివాస్‌కు చుక్కెదురు

బనశంకరి: బెంగళూరులో రియల్ ఎస్టేట్ వ్యాపారి కె.రఘునాథ్ హత్యకేసును గురువారం కర్ణాటక హైకోర్టు సీబీఐకి అప్పగించింది. దీంతో ఈ కేసులో నిందితుడైన మాజీ ఎంపీ డి.కె.ఆదికేశవులునాయుడు తనయుడు డి.కె.శ్రీనివాస్‌కు ఎదురుదెబ్బ తగిలినట్లయింది. 2019 మే నెలలో రియల్టర్ రఘునాథ్ హత్యకు గురయ్యారు. ఈ కేసును దర్యాప్తు చేసిన రాష్ట్ర పోలీసుల ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్).. ఈ హత్యలో డి.కె.శ్రీనివాస్ పాత్రలేదని కింది కోర్టుకు నివేదిక ఇచ్చింది. ఈ నివేదికను రఘునాథ్ భార్య ఎం.మంజుల, కుమారుడు రోహిత్ హైకోర్టులో సవాలు చేశారు. శ్రీనివాస్, మరికొందరిపై నమోదైన హత్య, ఫోర్జరీ, చీటింగ్ కేసుల్లో దర్యాప్తు సక్రమంగా విచారణ జరగలేదని హైకోర్టులో వేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఫోన్ వివరాలతోపాటు ఎలక్ట్రానిక్ సాక్ష్యాల సేకరణలో సిట్ విఫలమైందని, శ్రీనివాస్‌ను, అతడి అనుచరులను కాపాడటానికి సిట్ యత్నించిందని ఆరోపించారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాగప్రసన్న ఏకసభ్య పీఠం విచారించింది. సిట్ దర్యాప్తు లోపభూయిష్టంగా ఉన్నందున సీబీఐతో విచారణ జరిపించాలని భావించిన న్యాయమూర్తి ఈ హత్యకేసు విచారణను సీబీఐకి బదిలీ చేశారు.

రైతుకు యంత్రాల దన్ను

▶ మొదటి పేజీ తరువాయి

పరికరాలు పంపిణీ చేయగా, ఇందులో సబ్సిడీ రూపంలో రూ.240.67 కోట్లను ప్రభుత్వం అందించిందని వివరించారు. కాగా, మిగిలిన 4,225 ఆర్బీకేల్లో కూడా యంత్ర సేవా కేంద్రాల ఏర్పాటుతో పాటు క్లస్టర్ స్థాయి సీహెచ్‌సీ ఏర్పాటుకు 2022–23కు సంబంధించి కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1,325 కోట్లు ఖర్చు చేయనుందని, ఇందులో వ్యక్తిగత పరికరాల పంపిణీ కోసం రూ.910 కోట్లు వెచ్చిస్తుందన్నారు. ఇందులో ప్రభుత్వం రూ.1,014 కోట్లు సబ్సిడీ భరిస్తుందని తెలిపారు. రైతులకు టార్పాలిన్లు, స్ప్రేయర్లు, డ్రోన్లు, ఇతర యంత్రాలు, వ్యక్తిగత ఉపకరణాలను దశల వారీగా అందించాలని చెప్పారు. ఈ సమీక్షలో సీఎం జగన్ ఇంకా ఏమన్నారంటే..



వ్యవసాయ అనుబంధ రంగాలపై ఉన్నతస్థాయి సమీక్షలో మాట్లాడుతున్న సీఎం వైఎస్ జగన్

మరింతగా పాల సేకరణ

- అగ్రి ఇన్‌ఫ్రా కింద చేపట్టిన పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలి. ఆర్బీకేల పరిధిలో కలెక్షన్ సెంటర్లు, కోల్డ్ రూమ్‌లతో పాటు గోదాముల నిర్మాణం వేగవంతం చేయాలి.
- ప్రస్తుతం రాష్ట్రంలో 2,34,548 మహిళా రైతుల నుంచి అమూల్ సంస్థ ఇప్పటి వరకు 419.51 లక్షల లీటర్ల పాలు సేకరించింది. అమూల్ ప్రాజెక్టు ద్వారా ప్రతి రోజూ 1.03 లక్షల లీటర్ల పాల సేకరణ జరుగుతోంది. ఇప్పటి వరకు రూ.179.65 కోట్ల చెల్లింపులు జరిగాయి. ప్రైవేటు డెయిరీలతో పోలిస్తే అదనంగా రూ.20.66 కోట్ల మేర పాడి రైతులు లబ్ధి పొందారు.
- అమూల్ ప్రాజెక్టు వల్ల ఇతర డెయిరీలు పాల సేకరణ ధరలు పెంచాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ విధంగా ఆయా డెయిరీలు ధరలు పెంచడం వల్ల రాష్ట్రంలో రైతులు అదనంగా రూ.2,020.46 కోట్ల లబ్ధి పొందగలిగారు. ఈ నేపథ్యంలో అమూల్ ద్వారా పాల సేకరణను మరింత పెంచే దిశగా చర్యలు తీసుకోవాలి. సాధ్యమైనంత త్వరగా చిత్తూరు డెయిరీని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలి.

> “ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా మహిళలను తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలి. ఇందుకోసం వైఎస్సార్ చేయూత ద్వారా వారి సుస్థిర ఆర్థిక ప్రగతికి స్వయం ఉపాధి పథకాలు కొనసాగించాలి. చేయూత పథకం కింద లబ్ధి పొందే వారికి పాడి పశువులు పంపిణీ చేయడం ద్వారా పాల ఉత్పత్తి, విక్రయం తదితర వ్యాపారాల్లో వారిని భాగస్వాములను చేయాలి. అమూల్, అలానా తదితర కంపెనీలతో భాగస్వామ్యం ద్వారా చేయూత లబ్ధిదారులైన మహిళలు ఆర్థికంగా ప్రయోజనం పొందేలా చూడాలి. ఇందులో భాగంగా పశువుల పెంపకానికి మరింత ప్రోత్సాహం అందించాలి. మేకలు, గొర్రెల పెంపకానికి అవసరమైన సహకారం అందించాలి. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగేలా చర్యలు తీసుకోవాలి.”


- అమూల్ పాల సేకరణ వచ్చే రెండు నెలల్లో మరో 1,359 గ్రామాలకు విస్తరిస్తుందని అధికారులు తెలిపారు. ఫిషింగ్ హార్బర్ల నిర్మాణంలో భాగంగా ఫేజ్–1లో చేపట్టిన జువ్వలదిన్నె, మచిలీపట్నం, నిజాంపట్నం పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు.
- ఈ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, పశు సంవర్ధక, మత్స్య శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ, వ్యవసాయ శాఖ స్పెషల్ సీఎస్ పూనం మాలకొండయ్య, వ్యవసాయ, ఉద్యాన, మత్స్య శాఖ కమిషనర్లు చేవూరు హరికిరణ్, ఎస్ఎస్ శ్రీధర్, కే కన్నబాబు, పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ అమరేంద్ర కుమార్, పౌర సరఫరాల సంస్థ ఎండీ వీర పాండ్యన్, ఏపీ డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ అహ్మద్ బాబు, మార్క్‌ఫెడ్ ఎండీ ప్రద్యుమ్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణలో వలంటీర్లకు భాగస్వామ్యం

మిల్లర్ల పాత్ర లేకుండా పారదర్శకంగా ధాన్యం సేకరణకు చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు. ఏ దశలోనూ మిల్లర్లు జోక్యం చేసుకోకుండా చూడాలన్నారు. ఆర్బీకేల ద్వారా ధాన్యం సేకరణతో రైతులకు గరిష్ట ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ధాన్యం సేకరణలో మరిన్ని విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. ఇందులో భాగంగా వలంటీర్ల సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. ఇందుకోసం వారికి ఇన్సెంటివ్‌లు ఇచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు అధికారులు వివరించగా, ఎస్‌ఓపీ (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) పకడ్బందీగా తయారు చేయాలని సీఎం ఆదేశించారు.

బంగాళాఖాతంలో అల్పపీడనం

- నేడు, రేపు విస్తారంగా వానలు



సాక్షి, అమరావతి/సాక్షి, విశాఖపట్నం: పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో గురువారం అల్పపీడనం ఏర్పడింది. ఇది శనివారంనాటికి ఉత్తర కోస్తాంధ్ర, ఒడిశాలకు చేరువలో పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనంగా బలపడనుంది. దీని ప్రభావంతో రానున్న మూడు రోజులు రాష్ట్రంలో అనేక చోట్ల విస్తారంగా, కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ, అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) గురువారం రాత్రి వెల్లడించింది. శుక్రవారం ఉమ్మడి గుంటూరు, కృష్ణా, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు, ప్రకాశం, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో అతి భారీ వర్షాలు, నెల్లూరు, కర్నూలు, అనంతపురం, వైఎస్సార్, చిత్తూరు జిల్లాల్లో ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు కురవవచ్చని తెలిపింది. శనివారం విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ, కృష్ణా, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కర్నూలు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలకు అవకాశం ఉందని వివరించింది. ఆదివారం విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఒకట్రెండు ప్రాంతాల్లో భారీ వర్షాలు, కోస్తాంధ్ర, రాయలసీమల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. రానున్న నాలుగు రోజులు కోస్తాంధ్రలో తీరం వెంబడి గంటకు 45 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని ఐఎండీ తెలిపింది. పిడుగులతో కూడిన అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సూచించారు.

సాక్షి

శుక్రవారం, సెప్టెంబర్, 9

పాలకుల కర్తవ్యం ఇదేనా?

కాలానికీ, అవసరాలకూ తగ్గట్టుగా అన్నీ మారతాయి... మారాల్సిందే. అయితే, ఆ మార్పుల వెనుక ఉద్దేశాల పట్ల అనుమానాలు తలెత్తినప్పుడే అభ్యంతరాలు వస్తాయి. కేంద్రంలోని బీజేపీ సర్కారు దేశ రాజధానిలో చేపట్టిన 'సెంట్రల్ విస్టా' ఆధునికీకరణ ప్రాజెక్ట్ తొలి దశ గురువారం సాయంత్రం అట్టహాసంగా ప్రారంభమైన తీరు, 'రాజ్‌పథ్'కు 'కర్తవ్యపథ్'గా పేరు మార్చడం చర్చకు తావిచ్చింది అందుకే! కేవలం 19 నెలల్లో ఇండియా గేట్ పరిసరాలు కళ్ళు చెదిరేలా మారిపోయాయి. కనువిందు చేస్తూ, గర్వకారణమనిపించే ఈ ఆధునిక మార్పులను ఆహ్వానించాల్సిందే. ఇండియాగేట్ సమీపాన బ్రిటీష్ కాలంలో కింగ్ అయిదో జార్జ్ విగ్రహమున్నచోట నేతాజీ ప్రతిమ పెట్టడమూ స్ఫూర్తిదాయకమే. కానీ, భారీ విగ్రహాలు పెట్టి, రోడ్లకు పేర్లు మార్చి, దేశం సుభిక్షమని నమ్మింపజూస్తేనే చిక్కు. బానిసత్వాన్ని వదిలించుకోవాలని నోటితో చెబుతూ, తాము ప్రభువులమన్నట్టు ప్రవర్తిస్తేనే కష్టం.

కాశీ విశ్వనాథ ఆలయ కారిడార్, కొత్త పార్లమెంట్‌పై 4 సింహాల చిహ్నం, ఐఎన్ఎస్ విక్రాంత్, సెంట్రల్ విస్టా... ఇలా ప్రతి కొత్త ప్రారంభోత్సవం ఇవాళ ఒక జాతీయవాద ప్రచార ఆర్భాటం. ప్రజల్లోకి చొచ్చుకుపోయేందుకు ఓ సరికొత్త రాజకీయ నేరేటివ్. గత నెలరోజుల్లోనే దేశవ్యాప్తంగా 30 ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపనో, ప్రారంభమో చేశారు. అలా దీన్ని 2024 ఎన్నికలకు ముందస్తు సన్నాహంగా మార్చడం పాలకుల గడుసుతనం. ఈ క్రమంలో వలసవాద అవశేషాలను తొలగిస్తున్నామంటూ... సామాన్యులు సైతం స్వేచ్ఛగా తిరిగిన ఇండియాగేట్ ప్రాంతాన్ని 'కర్తవ్య పథ్'గా వారికి దూరం చేయడమే విరోధాభాస. ఈ ఏడాది స్వాతంత్ర్య దిన ప్రసంగంలోనే ప్రధాని ఈ 'కర్తవ్యపథ' నిర్దేశం చేసేశారు. ప్రభుత్వం చేసిన వాగ్దానాల్ని నిలబెట్టుకోవాలన్న డిమాండ్లను పక్కన బెట్టి, పౌరుల కర్తవ్యాన్ని నొక్కిచెప్పారు. ప్రజలే ప్రభువులని గుర్తు చేస్తున్న రాజ్‌పథ్‌ను, ప్రజలకు వారి కర్తవ్యాన్ని గుర్తుచేసే కర్తవ్యపథ్‌గా మార్చారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం లాంటి సమస్యల పరిష్కారం పాలకుల కర్తవ్యం. అది వదిలేసి 'నామ్‌కే వాస్తే' మార్పులపై దృష్టిపెడితే ఎలా?

కాన్వాయ్‌ల మొదలు అనేక అంశాల్లో నేటికీ వలస పాలన అవశేషాలనే అనుసరిస్తున్న మన పాలకులు ముందుగా వారు వదులుకోవాల్సినవి చాలా ఉన్నాయి. నిజానికి, రాష్ట్రపతి భవన్ నుంచి విజయ్ చౌక్, ఇండియా గేట్ మీదుగా పురానా ఖిల్లా దాకా సాగే మార్గం రాజ్‌పథ్. రైజీనా హిల్‌పై నుంచి పురానా ఖిల్లా దాకా ఆ మార్గాన్ని పరికిస్తున్నట్టుగా కట్టిన అప్పటి వైస్రాయ్ భవనమే నేటి రాష్ట్రపతి భవన్. ఆ మాటకొస్తే న్యూఢిల్లీ, అక్కడి భవనాలు, ఇండియా గేట్ లాంటి చారిత్రక కట్టడాలు బ్రిటీష్ హయాంలో నిర్మాణమైనవే. వాటన్నిటినీ బానిస చిహ్నాలుగా తృణీకరిస్తామా? చక్రవర్తి అయిదో జార్జ్ 1911లో భారత సందర్శనకు వచ్చినప్పుడు 'ఢిల్లీ దర్బార్' జరిగింది. కలకత్తా నుంచి ఢిల్లీకి దేశ రాజధానిని మార్చారు. ఆ జ్ఞాపకంగా బ్రిటీషర్లు ఈ మార్గానికి 'కింగ్స్ వే' అని పేరు పెట్టారు. దాని మీదుగా వెళ్ళే మరో రోడ్‌ను 'క్వీన్స్ వే' అన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక 'కింగ్స్ వే'ను 'రాజ్‌పథ్' అనీ, 'క్వీన్స్ వే'ను 'జన్‌పథ్' అనీ నాటి కాంగ్రెస్ ప్రభుత్వం మార్చింది.

నిజానికి, ఆ కొత్త పేర్లేమీ పాతవాటికి అనువాదాలు కావు. 'రాజ్ పథ్' అంటే రాజుల మార్గమని కాదు... 'రాజ్య (ప్రభుత్వ) పథ'మనే అర్థం. ఆ రకంగా అప్పుడే ఆ వలస పాలకుల నామకరణాలను ప్రజాస్వామ్య చిహ్నాలుగా మార్చారు. ఆ పేర్లలో జన్‌సంఘ్ సహా ఎవరికీ కనిపించని వలసవాదం, బానిసత్వం తీరా ఇప్పుడు దర్శనమివ్వడమే విడ్డూరం. పేరులో ఏముంది పెన్నిధి అంటారు కానీ, ప్రతి పేరూ భావోద్వేగాలు రేకెత్తించగలదని ఎనిమిదిన్నరేళ్ళుగా దేశాన్ని ఏలుతున్న బీజేపీకి తెలుసు. అధికారంలోకి వచ్చిన ఏడాదికే 2015లోనే వీధులు, నగరాలు, అవార్డుల పేర్లు మార్చే పనిలో పడింది. ఢిల్లీలోని ఔరంగజేబ్ రోడ్‌ను అబ్దుల్ కలామ్ రోడ్‌గా మార్చడంతో మొదలుపెట్టి, ప్రధాని నివాసం ఉండే రేస్‌కోర్స్ రోడ్‌ను లోక్‌కల్యాణ్ మార్గ్‌గా, నెహ్రూ స్మారక మ్యూజియమ్ – లైబ్రరీ ఉన్న ఒకప్పటి నెహ్రూ నివాసం తీన్‌మూర్తి భవన్‌ను 'ప్రధానమంత్రి సంగ్రహాలయ'గా మార్చేసింది. అక్బర్ రోడ్, హుమాయూన్ రోడ్ పేర్లు తదుపరి అజెండాలో ఉన్నాయట.

ఈ దేశపు సమ్మిశ్రిత సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచిన పేర్లను తొలగించి, హిందూ పునరుద్ధరణవాద నామకరణాల వల్ల సమాజంలో సామరస్యం కొరవడితే అది పూడ్చలేని నష్టం. ఒక వర్గం కన్నా అధికులమనే భావన మరో వర్గంలో కలిగితే, అది సమాజాన్ని నిలువునా చీలుస్తుంది. 2019 ఎన్నికలకు ముందు ఒక్క యూపీలోనే అలహాబాద్‌ను ప్రయాగరాజ్‌గా, ఫైజాబాద్ జిల్లాను అయోధ్య జిల్లాగా, మొఘల్ సరాయ్ రైల్వే జంక్షన్‌ను జన్‌సంఘ్ సిద్ధాంతవేత్త పేరిట దీన్ దయాళ్ ఉపాధ్యాయ జంక్షన్‌గా ఏ వలసవాద పాలన అవశేషాలున్నాయని మార్చారు? ఇది దేశ బహుళత్వ గుర్తింపును నిరాకరించడమే. చరిత్రలో మొఘల్ చక్రవర్తుల భాగాన్ని కనుమరుగు చేసే ప్రయత్నమే. రాజీవ్ ఖేల్‌రత్న అవార్డ్ పేరు ధ్యాన్‌చంద్ అవార్డుగా మారడం వెనుకా హాకీ దిగ్గజంపై గౌరవం కన్నా రాజకీయంగా తేల్చుకోదలచిన లెక్కలే ఎక్కువ. హైదరాబాద్ పేరును 'భాగ్య నగర్'గా మారుస్తామని ఇటీవల బీజేపీ నేతలు ప్రకటించారు. ఏ చారిత్రక ఆధారాలతో ఆ మాట అన్నారో చెప్పలేం. ఇక, ఢిల్లీని 'ఇంద్రప్రస్థం'గా మారుస్తారనీ ఓ ప్రచారం. వెరసి, ఈ పేర్ల మార్పు ధోరణితో ఎక్కడికెళతాం? వలస పాలకులు పోయారు కానీ, గద్దెపై పెద్దలు ప్రాధాన్యాలు మర్చిపోతేనే ఇబ్బంది. పాలకులు కర్తవ్యం విడిచి, దోవ తప్పితే ప్రజాస్వామ్యంలో ప్రజలకు కిం కర్తవ్యం?

గ్రహం అనుగ్రహం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు భాద్రపద మాసం, **తిథి:** శు.చతుర్దశి సా.5.52 వరకు, తదుపరి పౌర్ణమి **నక్షత్రం:** ధనిష్ఠ ప.12.08 వరకు, తదుపరి శతభిషం, **వర్జ్యం:** సా.6.56 నుండి 8.27 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.8.16 నుండి 9.06 వరకు తదుపరి ప.12.22 నుండి 1.12 వరకు, **అమృతఘడియలు:** తె.4.04 నుండి 5.32 వరకు (తెల్లవారితే శనివారం).

సూర్యోదయం : 5.50
సూర్యాస్తమయం: 6.06
రాహుకాలం : ఉ.10.30 నుండి 12.00 వరకు
యమగండం : ప.3.00 నుండి 4.30 వరకు

ఉన్నవాళ్లకే మరిన్ని రాయితీలా?

విశ్లేషణ



దేవీందర్ శర్మ

పేదలకు అత్యవసరమైన ఉచితాలను 'పప్పు బెల్లాలు' అంటూ చాలామంది గగ్గోలు పెడుతుంటారు. కానీ కార్పొరేట్ కంపెనీలకు అందుతున్న రాయితీల గురించి ఎవరూ మాట్లాడరు. వ్యవసాయ రుణాలను మాఫీ చేసినప్పుడు రుణ సంస్కృతిని అవి విచ్ఛిన్నపరుస్తున్నాయని చాలామంది ఆక్షేపించారు. కానీ భారీ ఎత్తున కార్పొరేట్ పన్నులు తగ్గించడం అనేది ఆర్థిక పురోగతికి దారి తీస్తుందని వీరే తప్పుడు సూత్రాలు వల్లిస్తున్నారు. గత అయిదేళ్లలో రూ.10 లక్షల కోట్ల కార్పొరేట్ నిరర్థక రుణాలను మాఫీ చేసినట్లు కేంద్రప్రభుత్వం ఇటీవలే పార్లమెంటుకు తెలిపింది. అత్యంత సంపన్నుల జేబుల్లో డబ్బును తేరగా పోయడం ద్వారా ఇప్పటికే ఉన్న సంపద అసమానత్వం మరింతగా పెరిగింది.

సంపన్నులకు యాభై సంవత్సరాలుగా లభిస్తున్న పన్ను రాయితీలు ఏమాత్రం తగ్గడం లేదని ఒక అధ్యయనాన్ని ఉల్లేఖిస్తూ 'బ్లూమ్‌బెర్గ్'లో ఒక కథనం ప్రచురితమైంది. లండన్‌లోని కింగ్స్ కాలేజీకి చెందిన ఇద్దరు పరిశోధకులు అధునాతనమైన గణాంక విధానాన్ని ఉపయోగించడమే కాకుండా, 18 పురోగామి ఆర్థిక వ్యవస్థలు అనుసరించిన విధానాలను పరిశీలించారు. సాక్ష్యాధారాలు లేకుండా అనుభవపూర్వకంగా చాలామంది ఇంతకాలంగా చెబుతున్నదాన్ని వీళ్లు ససాక్ష్యంగా నిరూపించారు.

అనేకమంది భారతీయ ఆర్థికవేత్తలు కార్పొరేట్ పన్నులను తగ్గించాల్సిన అవసరాన్ని సమర్థించడానికి అనేక ప్రయత్నాలు చేశారు. కానీ ఈ ఇద్దరు పరిశోధకుల అధ్యయనం (కొద్దిమంది ఇతరులు కూడా) స్పష్టంగా ఒక విషయాన్ని బయటపెట్టింది. పన్ను రాయితీ అనేది ఆర్థిక పురోగతికి సహాయం చేయలేదు. అది మరిన్ని ఉద్యోగావకాశాలను కూడా కల్పించలేదు. డబ్బును తేరగా అత్యంత సంపన్నుల జేబుల్లో పోయడం ద్వారా ఇప్పటికే ఉన్న సంపద అసమానత్వాన్ని మరింతగా పెంచడంలో పన్ను రాయితీ సాయపడింది.

భారతదేశంలో రైతులతో సహా పేదలకు అందిస్తున్న ఉచితాలను 'పప్పు బెల్లాల' సంస్కృతి అంటూ ఎన్నో వార్తాపత్రికల కథనాలు ధ్వజమెత్తుతున్నాయి. అదే సమయంలో కార్పొరేట్ సంస్థలకు అందిస్తున్న భారీ స్థాయి ఉచితాల గురించి ఇవి ఏమాత్రం ప్రస్తావించడం లేదు. కొద్దిమంది వ్యాఖ్యాతలను మినహాయిస్తే- మాఫీలు, ట్యాక్స్ హాలిడేలు, ఉద్దీపన ప్యాకేజీలు, పన్ను తగ్గింపులు వంటి కార్పొరేట్ సబ్సిడీల విస్తృతి, స్వభావాన్ని చాలామంది దాచిపెడుతున్నారు.

భారతీయ రిజర్వ్ బ్యాంకు 'ఫలితం ఇవ్వని ఉచితాలు' అంటూనే, ఆ మాటకు అర్థమేమిటో స్పష్టంగా నిర్వచించలేక పోయినప్పటికీ, భారత్‌లో కార్పొరేట్ పన్నుల తగ్గింపు కూడా ఈ విభాగంలోనే చేరతుందని అంతర్జాతీయ అధ్యయనాలు తెలుపుతున్నాయి. కొలంబియా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రముఖ ఆర్థికవేత్త జెఫ్రీ సాచెస్‌ను గతంలో ఒక ప్రశ్న అడిగారు. పారిశ్రామిక ఉత్పత్తిని ఏమాత్రం పెంచనప్పుడు లేదా అదనపు ఉద్యోగాలను సృష్టించలేకపోయినప్పుడు కార్పొరేట్లకు భారీస్థాయి పన్ను తగ్గింపు ద్వారా ఏం ఫలితం దక్కింది అని ప్రశ్నించారు. పన్ను రాయితీల ద్వారా ఆదా అయిన డబ్బు కంపెనీ టాప్ ఎగ్జిక్యూటివ్‌ల జేబుల్లో పడిందని ఆయన క్లుప్త సమాధానం ఇచ్చారు.

కొన్ని ప్రముఖ ఆర్థిక వ్యవస్థల్లో కేంద్ర బ్యాంకులు వాస్తవంగా అత్యంత ధనవంతుల జేబుల్లోకి చేరేలా అదనపు డబ్బును ముద్రించాయి. 2008–09 కాలంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుప్పగూలిన రోజుల్లో పరిమాణాత్మక సడలింపు అనే పదబంధాన్ని వ్యాప్తిలోకి తీసుకొచ్చారు. ఈ పేరుతో ధనిక దేశాలు 25 లక్షల కోట్ల



డాలర్ల అదనపు డబ్బును ముద్రించాయి. తక్కువ వడ్డీరేటుతో, అంటే సుమారు రెండు శాతంతో ఫెడరల్ బాండ్ల రూపంలో ఆ సొమ్మును సంపన్నులకు జారీ చేశాయి. ఈ మొత్తం డబ్బును వాళ్లు అభివృద్ధి చెందుతున్న దేశాల స్టాక్ మార్కెట్లలో మదుపు చేశారు. అందుకే ఆ కాలంలో బుల్ మార్కెట్లు ఎలా పరుగులు తీశాయో చూశాం.

మోర్గాన్ స్టాన్లీకి చెందిన రుచిర్ శర్మ ఒక వ్యాసంలో కరోనా మహమ్మారి కాలంలో జరిగిన తతంగంపై రాశారు. మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో 9 లక్షల కోట్ల డాలర్ల నగదును అదనంగా ముద్రించారనీ, కునారిల్లిపోయిన ఆర్థిక వ్యవస్థలకు ఉద్దీపన ప్యాకేజీలను అందించడమే దీని లక్ష్యమనీ చెప్పారు. కానీ ఉద్దీపన ప్యాకేజీల కోసమని కేటాయించిన ఈ మొత్తం నగదు స్టాక్ మార్కెట్ ద్వారా అత్యంత సంపన్నుల జేబుల్లోకి వెళ్లిపోయిందని వెల్లడించారు. ఈ భారీమొత్తం ఏ రకంగా చూసినా ఉచితాల కిందకే వస్తుంది.

అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ కల్లోల పరిస్థితుల్లో ఉన్న 2008–09 కాలంలో భారతదేశంలో 1.8 లక్షల కోట్ల రూపాయలను ఆర్థిక ఉద్దీపన పేరుతో పరిశ్రమ వర్గాలకు అందుబాటులో ఉంచారు. ఈ భారీ ప్యాకేజీని ఒక సంవత్సరం తర్వాత ఉపసంహరించుకోవాలి. కానీ ఒక వార్తా నివేదిక ప్రకారం, ప్రభుత్వంలో ఎవరో 'నల్లాను ఆపేయడం' మర్చిపోయారు. దీని ఫలితంగా ఉద్దీపన కొనసాగుతూ వచ్చింది. మరో మాటల్లో చెప్పాలంటే, ఆ తర్వాత పదేళ్ల కాలంలో భారత పరిశ్రమ దాదాపుగా రూ. 18 లక్షల కోట్ల డబ్బును ఆర్థిక ఉద్దీపన ప్యాకేజీలో భాగంగా అందుకుంది. దీనికి బదులుగా ఈ మొత్తాన్ని వ్యవసాయ రంగానికి అందుబాటులోకి తెచ్చి ఉంటే, ప్రధానమంత్రి కిసాన్ పథకంలో భాగంగా మన రైతులకు యేటా ఒక్కొక్కరికి 18 వేల రూపాయల మేరకు అదనంగా ప్రత్యక్ష నగదు మద్దతు కింద అంది ఉండేది.

సెప్టెంబర్ 2019లో భారత పరిశ్రమకు మరోసారి రూ. 1.45 లక్షల కోట్ల పన్నులను ప్రభుత్వం తగ్గించింది. చాలామంది ఆర్థికవేత్తలు గ్రామీణ డిమాండును ప్రోత్సహించడం కోసం ఆర్థిక ఉద్దీపనను అందించాలని కోరుతున్న సమయంలో మళ్లీ కార్పొరేట్ రంగాన్ని కేంద్ర ప్రభుత్వం కరుణించింది. దాదాపు రూ.2.53 లక్షల కోట్ల మేరకు వ్యవసాయ రుణాలను మాఫీ చేసినప్పుడు రుణ సంస్కృతిని అవి విచ్ఛిన్నపరుస్తున్నాయని ఆర్థికవేత్తలు ఆరోపించారు. కానీ భారీ ఎత్తున కార్పొరేట్ రుణాలను మాఫీ చేయడం వల్ల ఆర్థిక పురోగతికి దారి తీస్తుందని తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారు. గత అయిదేళ్లలో రూ. 10 లక్షల కోట్ల కార్పొరేట్ నిరర్థక రుణాలను కొట్టేసినట్లు ప్రభుత్వం ఇటీవలే పార్లమెంటుకు తెలిపింది. కార్పొరేట్ పన్నులు తగ్గించడం ద్వారా వచ్చే ప్రయోజనాలు సగటు మనిషిని చేరుకోలేదు. సంపన్నులు మాత్రమే వాటినుంచి లబ్ధిపొందారు. ఇది సంపన్నులకు, పేదలకు మధ్య అంతరాన్ని మరింతగా పెంచింది. వ్యవసాయ రుణాలను మాఫీచేసినప్పుడు బ్యాంకులు తమకు రావలసిన అసలు మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వాల నుంచి డిమాండ్ చేసి మరీ తీసుకుంటాయి. కానీ కార్పొరేట్ రుణాలను మాఫీ చేసినప్పుడు బ్యాంకులు పైసా డబ్బును కూడా వసూలు చేయలేక దెబ్బతింటాయి. దేశంలో రుణాలు చెల్లించే సామర్థ్యం ఉండి కూడా ఎగవేస్తున్న సంస్థలు 10 వేల వరకు ఉంటాయి. రెండు వేలమంది రైతులు తీసుకున్న రుణాలను చెల్లించలేదని జారీ చేసిన అరెస్టు వారెంట్లను కొన్ని నెలలక్రితం పంజాబ్ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. కానీ ఉద్దేశ పూర్వకంగా రుణాలు ఎగ్గొడుతున్న వారిని మాత్రం స్వేచ్ఛగా వదిలేస్తున్నారు.

మునుపటి ప్రణాళికా సంఘం సబ్సిడీపై కార్యాచరణ పత్రాన్ని రూపొందించింది. న్యూఢిల్లీలో ఎకరాకు రూపాయి చొప్పున 15 ఎకరాల భూమిని ఒక కార్పొరేట్ ఆసుపత్రికి సబ్సిడీల పేరిట అప్పనంగా ధారపోశారని ఇది బయటపెట్టింది. ఐటీ రంగంతో సహా ప్రైవేట్ ఆసుపత్రులు, పరిశ్రమలకు తరచుగానే చదరపు మీటరుకు ఒక రూపాయి చొప్పున భూమిని ధారపోస్తున్నారు. అదే సమయంలోనే మౌలిక వసతుల కల్పనకు, వడ్డీ, మూలధనం, ఎగుమతులతో పాటు విద్యుత్, నీరు, ముఖ్యమైన సహజ వనరులకు కూడా సబ్సిడీలు అందిస్తున్నారు. ఇవి చాలవన్నట్లుగా పలు రాష్ట్రాలు నూరు శాతం పన్ను మినహాయింపు, 'ఎస్జీఎస్టీ' మినహాయింపు వంటి ప్రోత్సాహకాలను అందజేస్తున్నాయి. ఈరకంగా కార్పొరేట్ ఇండియా కూడా భారీ సబ్సిడీలు, ఉచితాల మీదే ఎలా బతుకీడుస్తోంది అనేది అధ్యయనం చేయడం ఆసక్తికరంగా ఉంటుంది. దీంతో అమూల్యమైన వనరులు హరించుకుపోతున్నాయి. పేదలకు కొద్ది మొత్తం ఉచితాలు మిగులుతున్నాయి.

వ్యాసకర్త ఆహార, వ్యవసాయ రంగ నిపుణులు
ఈ–మెయిల్: hunger55@gmail.com
('ద ట్రిబ్యూన్' సౌజన్యంతో)

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!



సోషల్ మీడియా

చలి కాచుకోవద్దా?



ఇది పిచ్చితనం. చమురు కొరత ఉన్న కాలంలో తమ ఇళ్లను 19 డిగ్రీల సెంటీ గ్రేడ్ కంటే ఎక్కువ వేడి చేసుకునేవారికి మూడేళ్ల జైలు శిక్షను విధించేలా స్విట్జర్లాండ్ యోచిస్తోంది.

– పీటర్ ఇమాన్యుయల్‌సేన్, స్వీడన్ జర్నలిస్ట్

పరిస్థితి బాలేదు



చాలామందికి అర్థమవుతున్నదానికన్నా యూరప్ పరిస్థితి ఘోరంగా ఉంది. మేము మరో బ్యాంకింగ్ సంక్షోభానికి దగ్గర్లో ఉన్నాం. పారిశ్రామిక పునాదులు కదులుతున్నాయి. మొత్తంగా ఆర్థిక వ్యవస్థ పతనానికి దగ్గరలో ఉన్నాం.

– తౌమస్ మాలినెన్, అసోసియేట్ ప్రొఫెసర్

తిండిలేదుగానీ...



పాక్ వద్ద తమ ఎఫ్ 16 యుద్ధ విమానాలను పునరుద్ధరించుకోవడానికి 45 కోట్ల డాలర్లున్నాయి. కానీ వరద బాధితులకు కనీస సౌకర్యాలు సమకూర్చుకోవడానికి మాత్రం ప్రపంచం దగ్గరికి భిక్షాపాత్రతో వెళ్తుంది.

– సుశాంత్ సరీన్, సీనియర్ ఫెలో

లెక్కలేదా?



మేము ఇంతవరకూ ఏమీ కోల్పోలేదని చెబుతున్నారు రష్యా అధ్యక్షుడు పుతిన్. నువ్వు వేలాది రష్యన్ జీవితాలను కోల్పోయావు. నీ ఆత్మ అసలు ఇంత ఖాళీగా ఉందా? ఈ పుతిన్ మరో హిట్లర్ లాంటివాడు.

– అలెగ్జాండర్ పేర్సా, ఉక్రెయిన్ దౌత్యవేత్త

వసూలు చేస్తాం



బిలియన్ డాలర్ల కంపెనీలు సున్నా డాలర్ల పన్నులు కట్టే రోజులు పోయాయి.

– జో బైడెన్, అమెరికా అధ్యక్షుడు

ఓడటం అవమానమా?



క్రికెట్‌లో ఒక మ్యాచ్ ఓడిపోవడం అనేది అవమానంతో సమానం కాదు. క్రికెట్ మ్యాచ్ లాంటి చిన్న విషయాల్లోకి దేవుడిని తేవడం మంచి సంగతి కాదు. కచ్చితంగా ఆ దేవుడికో, దేవతకో ఇంతకంటే పట్టించుకోవాల్సిన మంచి విషయాలు ఉంటాయి.

– ఆకాశ్ చోప్రా, క్రికెట్ విశ్లేషకుడు

నీళ్లొస్తాయి మరి...



బెంగళూరు వరదల్లో తమ ఇళ్లు మునిగాయని అత్యంత ధనవంతులు కూడా ఏడుస్తున్నారు. చెరువులు, కుంటల పక్కన అక్రమంగా నిర్మించిన విల్లాలను కొనమని వీళ్లను ఎవరు అడిగారు? కొన్నప్పుడు ఎందుకు వీళ్లు డాక్యుమెంట్లు సరిచూసు కోలేదు? వీళ్లేమీ నిరక్షరాస్యులు, అమాయకులు కాదుగా! తమ వాటా భూభాగాన్ని నీళ్లు తిరిగి పొందుతూనే ఉంటాయి. ఇప్పుడు ఏడవడం వల్ల ఉపయోగం ఏమిటి?

– డీపీ సతీశ్, జర్నలిస్ట్


ఆకలి రాజ్యం



75 ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత, ప్రపంచంలోని ఏడో అతి పెద్ద సైనిక దేశమైన పాకిస్తాన్ సాధించింది ఇదీ! (ఒక చిన్న గోధుమల సంచీ కోసం ఇద్దరు పోట్లాడుతున్న వీడియో పోస్ట్ చేశారు.) ఇద్దరు మగవాళ్లు గుప్పెడు గోధుమల కోసం పోట్లాడుకుంటున్నారు. దురదృష్ట వశాత్తూ, ఇందులో ఒక్కరే విజేత ఉంటారు. ఇవ్వాళ మళ్లీ తన పిల్లలు ఆకలితో పడుకోవాలన్న నిరాశలో ఓడిపోతున్న మనిషి ఏడుస్తున్నాడు.

– హారిస్ సుల్తాన్, నాస్తికుడు

సమాఖ్య కాదు... యూనియన్!



డా॥ త్రిపురనేని హనుమాన్ చౌదరి

మనకు స్వాతంత్ర్యం వచ్చేనాటికి ఇప్పుడున్న రాష్ట్రాలు లేవు. అప్పట్లో మద్రాస్, బెంగాల్, బాంబే ప్రెసిడెన్సీలు; బిహార్, ఒరిస్సా, పంజాబ్ వంటి ప్రావిన్స్‌లు; వందలాది సంస్థానాలు ఉండేవి. 1949 నవంబర్‌లో రాజ్యాంగం ఆమోదం పొందిన తర్వాత వీటి స్థానంలో పరిపాలక విభాగాలుగా 'రాష్ట్రాలు' ఉనికిలోకి వచ్చాయి. రాజ్యాంగంలోని మొత్తం 395 ఆర్టికల్స్‌లో ఎక్కడా 'సమాఖ్య లేదా సమాఖ్య తత్వం'(ఫెడరల్ లేదా ఫెడరలిజం) ప్రస్తావనే లేదు. స్వాతంత్ర్యం రాకముందు ఫెడరల్ సర్వీస్ కమిషన్, ఫెడరల్ కోర్టులు ఉండేవి. ఆ తర్వాత వాటి స్థానే యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, సుప్రీంకోర్టులు వచ్చాయి. 1935 చట్టం ఒక విధమైన సమాఖ్య విధానాన్ని ప్రవేశపెట్టింది. దాన్ని పూర్తిగా సమాఖ్య అనలేం.

రాజ్యాంగంలోని 3వ ఆర్టికల్ ప్రకారం... పార్లమెంట్ చట్టం చేయడం ద్వారా రాష్ట్రాలను విభజించడం కానీ, కలపడం కానీ, వాటి సరిహద్దులను మార్చడం కానీ చేయవచ్చు. సమాఖ్య రాజ్యంలో రాష్ట్రాలకు ప్రత్యేక అధికారాలు ఉంటాయి. ఉదా॥కు అమెరికాలో ప్రతి రాష్ట్రానికీ ప్రత్యేక రాజ్యాంగం ఉంది. అలాగే గవర్నర్లను ప్రజలే ఎన్నుకుంటారు. కానీ భారత్‌లో అలా కాదు. దీన్నిబట్టి మనది సమాఖ్య కాదు. బలమైన కేంద్రం ఉన్న యూనియన్ అని చెప్పవచ్చు. ఇటువంటి యూనియన్ ఉండాలనే అంబేడ్కర్, పటేల్ లాంటివారు వాంఛించారు. బలమైన కేంద్రం లేకపోతే రాష్ట్రాలు విడిపోయి దేశం ముక్కలవుతుందని వారు భావించారు. అందుకే రాజ్యాంగంలోని 356, 360, 362 ఆర్టికల్స్ రాష్ట్రాలపై కేంద్రానికి ఆధిపత్యాన్ని కట్ట బెట్టాయి. రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలన విధించగలగడం ఈ ఆధిపత్యాన్నే సూచిస్తుంది. 6 దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో వంద పర్యాయాలకు పైగా రాష్ట్రపతి పాలన విధించడం తెలిసిందే. రాజ్యాంగం... కేంద్ర అధికారాలు, రాష్ట్ర అధికారాలు, ఉమ్మడి అధికారాలు అని పేర్కొంటున్నది. ఉమ్మడి జాబితాలో ఉన్న అధికారాలను ఉపయోగించి కేంద్రం, రాష్ట్రాలు... రెండూ విడివిడిగా చట్టం చేస్తే అంతిమంగా కేంద్ర చట్టానిదే పైచేయి అవుతుందని రాజ్యాంగం పేర్కొంటున్నది. పైన పేర్కొన్న అనేక నిబంధనలు మనది సమాఖ్య రాజ్యం కాదనీ, యూనియన్ అనీ స్పష్టం చేస్తున్నాయి.

వ్యాసకర్త ప్రజ్ఞాభారతి చైర్మన్

శాస్త్ర జ్ఞానాభివృద్ధే దేశానికి ఊపిరి

అభిప్రాయం



డా॥ కత్తి పద్మారావు

భారతదేశంలో శాస్త్రీయ భావజాలాలపై హిందూ పౌరాణిక వ్యవస్థ దాడి చేస్తోంది. మొత్తం సూర్య కేంద్ర సిద్ధాంతాన్ని ధ్వంసం చేసి భూ కేంద్ర సిద్ధాంతాలతో కూడిన జ్యోతిష్యం, మూఢవిశ్వాసాలతో కూడిన భావజాలాన్ని వ్యాప్తి చేస్తున్నారు. దానివల్ల భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, జీవ శాస్త్రం, ఇలా అన్నీ సంక్షోభంలో పడు తున్నాయి. మానవుని పుట్టుక, నిర్మాణం మీదే ఇంకా సందిగ్ధ భావనలు ప్రచారం చేస్తున్నారు. నిజానికి భారతదేశంలో చార్వాకం, బౌద్ధం, జైనం, సాంఖ్యం విస్తరిల్లి భారతీయ భౌతిక శాస్త్రం అత్యున్నతంగా ప్రజ్వలించింది. ఇతర దేశాల వారు సాంఖ్య దర్శనంలోని అనేక అంశాలను తీసుకుని వారి భౌతిక శాస్త్రాన్ని అభివృద్ధి చేసుకున్నారు.

సాంఖ్యం బుద్ధుణ్ణి తర్క బద్ధమైన ఆలోచనలకు పురిగొల్పింది. జ్ఞానం ధ్యానం నుండి వచ్చేది కాదనీ, అది తర్క బద్ధమైనదనీ ఆయన గ్రహించాడు. సాంఖ్య దర్శనం భారతీయ తత్వ శాస్త్రాలలో హేతు బద్ధమైనది, భౌతిక వాదంతో కూడినది. ఈ దర్శనాన్ని రచించిన 'కపిలుడు' నిరీశ్వర వాదాన్ని ప్రతిపాదించాడు. దీనిపై పరిశోధన చేసిన 'కీత్' 'ప్రపంచం మొత్తంలో భౌతిక వాదానికి సాంఖ్య దర్శనం ప్రేరణ శక్తి' అన్నాడు. శాస్త్ర జ్ఞానానికి జ్ఞాన సంపద, హేతు దృష్టి, కార్యాచరణ శీలత, గ్రహణశక్తి, విశ్లేషణా శక్తి, అవసరం. అయితే ఇప్పుడు శాస్త్రాన్ని బోధించే ఆచార్యులు కూడా మూఢ నమ్మకాలు కలిగి ఉండటం ఆశ్చర్యం. భౌతిక వాదాన్ని, భౌతికశాస్త్రాన్ని, రసాయన శాస్త్రాన్ని, జీవశాస్త్రాన్ని బోధించే ఆచార్యులు కూడా వర్ణధర్మాన్ని యజ్ఞ, యాగ, కర్మకాండలపై నమ్మకాన్ని, కులాచరణను కలిగి ఉండటంవల్ల శాస్త్ర జ్ఞాన బోధ పెదవుల నుండే జరుగుతోంది కానీ అది మేధస్సుకు పదును పెట్టలేక పోతోంది. అందుకే ఇప్పుడు దేవాల యాల యాత్రలకు శాస్త్రవేత్తలు క్యూ కడుతున్నారు. ఇది ఆశ్చర్యకరమైన విషయం.



ఎందుకంటే పదార్థవాదం చెప్పే ఒక ఉపాధ్యాయుడు తన భావజాలం నుండి బయటపడలేక పదార్థం వెనుక కూడా ఏదో అదృశ్య శక్తి ఉన్నదని బోధించే దశలో ఉండటం వల్ల విశ్వవిద్యాలయాల్లో ద్వైదీ భావజాలం పరిఢవిల్లుతోంది. అందువల్లే అక్కడ రూపొందే విద్యార్థులు శాస్త్రీయ ఆవిష్కరణల్లో వెనుక బడిపోతున్నారు. ఫలితంగా మన విశ్వ విద్యాలయాల కోసం చేస్తున్న కొన్ని కోట్ల రూపాయల ఖర్చు వ్యర్థమైపోతోంది. శాస్త్ర జ్ఞాన లోపం వల్ల ఉత్పత్తి క్రమం కూడా భారతదేశంలో తగ్గిపోతోంది. శాస్త్ర సాంకేతిక జ్ఞానం వల్ల చైనా, జపాన్, జర్మనీల్లో ఉత్పత్తి పెరిగింది. మనదగ్గర అది కనిపించకపోవడానికి శాస్త్ర జ్ఞాన లోపమే కారణం.

నైతిక శక్తిని బోధించే బౌద్ధాన్ని విశ్వవిద్యాలయాల్లో, కళాశాలల్లో, రాజకీయ పాఠశా లల్లో విస్తృతంగా బోధించకపోవడం వల్ల నైతిక శక్తి సైతం తగ్గిపోతూ వస్తోంది. అవినీతిపరులు పెరగడం, దేశాన్ని దోచుకుని ఇతర దేశాల్లో దాచుకునేవారు పెరగడం, దేశీయ ఉత్పత్తులకు పునాదైన సాంకేతిక జ్ఞాన శూన్యత వల్ల మూఢాచారాలు పెరగడం సహజమైపోయింది. రాళ్ళూ, రప్పలకు బుర్రలు తాకట్టు పెట్టడం వల్ల పేరుకు 140 కోట్లు మంది ఉన్నా కూడా ఆలోచించే వాళ్ళు 20 కోట్ల మంది కంటే తక్కువే ఉన్నారని అర్థమవుతుంది. శ్రామికుడిని హీనంగా చూస్తూ విగ్రహాలను ఆధారం చేసుకుని బతికే వారిని పండితులుగా, భూదేవతలుగా కొనియాడటం జరుగుతోంది.

రాగ ద్వేషాలను, కుల మత వైరుధ్యాలను పెంచే సంఘర్షణోన్మాద, యుద్ధోన్మాదాన్ని పెంచే కల్పిత యుద్ధ గాథల ప్రవచనాల వల్ల, దృశ్యాల వల్ల భారతదేశం నిరంతరం ఘర్షణలతో అట్టుడుకుతోంది. బౌద్ధ భారత నిర్మాణం వల్ల నైతిక శక్తి పెరుగుతుంది. పగతో పగ చల్లారదు. ప్రేమ వల్లే పగ చల్లారుతుంది అనే ధమ్మ పథం సూత్రాలు నేడు అవసరం. స్థిరత్వంతో, సంయమనంతో, కోప రహితుడిగా ఉండి... నిబ్బరంగా, నిజాయితీగా ఉండే విజ్ఞాన వంతుడు వరదల ధాటికి మునగని దీవి లాంటివాడని, అటువంటి స్థిరత్వాన్ని శాస్త్రజ్ఞులు సాధించాలని బౌద్ధ బోధనలు చెబుతున్నాయి. శాస్త్ర జ్ఞానం ప్రకారం పుట్టుకలో గానీ, మరణంలోగానీ మానవులందరూ ఒకే రకంగా ఉన్నారు. ఒకే కులంలోని వ్యక్తులు కూడా అనేక వృత్తులు చేపడుతున్నారు. కానీ మనసుల్లో వర్ణభేదాలు, కుల భేదాలు, మూఢనమ్మకాలు ఉండడం వల్ల తమను తాము మనుషులుగా గుర్తించుకోలేక పోతున్నారు.

గొప్ప జీవశాస్త్ర జ్ఞానమున్న వాళ్ళు కూడా మంత్రగాళ్లకు, జ్యోతిష్యులకు లొంగిపోతున్నారు. వ్యవసాయదారులు, వర్తకులు, విద్యావంతులు కూడా వీరికి బానిసలవుతున్నారు. అందువల్ల శాస్త్ర జ్ఞానం జీవితంలో ఫలించడం లేదు. అవినీతి ద్వారా సంపాదించిన డబ్బు తీసుకెళ్ళి దేవుని హుండీల్లో వేస్తున్నారు. మనిషి పవిత్రత, అపవిత్రత అనేది ప్రవర్తన వల్ల రుజువు కావాలి కానీ దేవుడికి ఇచ్చే కానుకల వల్ల కాదు. దొంగలు, అవినీతి పరులు, అప్పు చేసి ఇతర దేశాలకు పారిపోయే వారంతా గొప్ప భక్తులుగా చలామణి అవుతున్నారు. నిజమైన శాస్త్రజ్ఞులకు సరైన గుర్తింపు, ఆదరణ లేదు.

కనీసం ఇప్పటికైనా మన శాస్త్రీయ విజ్ఞానాభివృద్ధి తెచ్చిన ఫలితాలతో ముందుకు వెళ్ళవలసిన చారిత్రక సందర్భం ఇది. శాస్త్ర విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవడం ద్వారానే ప్రజా జీవన సమృద్ధికి ప్రేరణ కలుగుతుంది. ఉత్పత్తి, జ్ఞానం, విద్య, సాంకేతికతల సమన్వయంతో భారతదేశం ముందుకు వెళ్ళవలసిన అవసరం ఉంది. అప్పుడే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగం జీవితాల్లో ప్రతిఫలిస్తుంది.

వ్యాసకర్త కవి, దళితోద్యమ నాయకుడు

ఏ దేశానికి లేనంత యువశక్తి మనకు ఉంది

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

రాజానగరం: ఏ దేశానికి లేనంత యువశక్తి భారతదేశానికి ఉందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. దానిని సక్రమంగా వినియోగిస్తే ఎన్నో అద్భుతాలను సృష్టించవచ్చన్నారు. విదేశాల్లో ఉన్న మేధావుల్లో అత్యధికులు భారతీయులేనని తెలిపారు. మనదేశం త్వరలోనే విశ్వగురువుగా రూపొందుతుందని చెప్పారు. మాతృభాష కన్నతల్లి వంటిదని.. ఆంగ్ల భాష కళ్లద్దం వంటిదన్నారు. అవసరం కోసం ఇతర భాషలను నేర్చుకున్నా.. ఎప్పుడూ, ఎన్నడూ మాతృభాషను మరువొద్దని కోరారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరంలోని జీఎస్‌ఎల్ వైద్య కళాశాలలో గురువారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి వెంకయ్య నాయుడు హాజరయ్యారు. రోబోటిక్ బయోస్కిల్స్ ల్యాబొరేటరీని ప్రారంభించారు. ఉపరాష్ట్రపతిగా అత్యున్నత పదవిని చేపట్టి, దేశానికి సేవ చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. అయితే ఈ పదవిని చేపట్టే సమయంలో కన్నతల్లిలాంటి బీజేపీని వదలాల్సి వచ్చినందుకు బాధ కలిగిందన్నారు. ఉపరాష్ట్రపతిగా ఉన్నప్పుడు ప్రొటోకాల్ కారణంగా మిత్రులను, ఆప్తులను కలుసుకోలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరం గురించి ప్రస్తావిస్తూ సంస్కృతి, సాహిత్యాలకు నిలయమైన ఈ ప్రాంతం నుంచి ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు, సంఘసేవకులు ఉద్భవించారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు, మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్, మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి దర్శనానికి 10 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. 25 కంపార్ట్‌మెంట్లు నిండాయి. బుధవారం అర్ధరాత్రి వరకు 69,115 మంది స్వామిని దర్శించుకోగా, 31,762 మంది తలనీలాలు సమర్పించారు. శ్రీవారి హుండీలో కానుకల రూపంలో భక్తులు రూ.4.93 కోట్లు వేశారు. దర్శనానికి 10 గంటల సమయం పడుతోంది.

10న పౌర్ణమి గరుడసేవ

తిరుమలలో 10న పౌర్ణమి గరుడ సేవ జరుగనుంది. రాత్రి 7 నుంచి 9 గంటల మధ్య సర్వాలంకార భూషితుడైన శ్రీ మలయప్పస్వామి సువర్ణకాంతులీనుతున్న గరుడునిపై తిరుమాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిస్తారు. కాగా, డయల్ యువర్ ఈవో కార్యక్రమం 10వ తేదీ శనివారం ఉదయం 9 నుంచి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరగనుంది. భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ ఈవోకు ఫోన్(0877–2263261) ద్వారా తెలుపవచ్చు.

జాతీయ పర్యాటక ఉత్సవ పోర్టల్లో తిరుమలకు స్థానం

కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ గురుమూర్తి కృతజ్ఞతలు

తిరుపతి అర్బన్: జాతీయ పర్యాటక ఉత్సవ పోర్టల్లో తిరుమల బ్రహ్మోత్సవాలకు కేంద్ర పర్యాటక శాఖ స్థానం కల్పించింది. ఈ మేరకు వెబ్‌సైట్‌లో శ్రీవారి బ్రహ్మోత్సవాలను పొందుపరిచారు. జాతీయ స్థాయిలో జరిగే ఉత్సవాల వివరాలను మాత్రమే జాతీయ పర్యాటక ఉత్సవ పోర్టల్(జాతీయ పర్యాటక క్యాలెండర్)లో పొందుపరుస్తారు. అయితే తిరుపతి జిల్లాలో తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల విశిష్టతతో పాటు, దేశ విదేశాల నుంచి భక్తులు లక్షల సంఖ్యలో పాల్గొనడం, హిందువులకు ఆరాధ్య దైవం కావడంతో తిరుమల వేంకటేశ్వరుడి బ్రహ్మోత్సవాలకు ప్రాముఖ్యత ఉంది. అంతేకాకుండా శ్రీకాళహస్తి దేవస్థానంలో ఏటా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు, అక్కడి రాహుకేతు పూజల విశిష్టతను స్థానిక ఎంపీ మద్దెల గురుమూర్తి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లారు. ఈ రెండు ఆలయాలను జాతీయ పర్యాటక ఉత్సవ పోర్టల్లో నమోదు చేయాలని కోరారు. ఆ మేరకు గురువారం తిరుమల బ్రహ్మోత్సవాలను జాతీయ పర్యాటక ఉత్సవ పోర్టల్లో నమోదు చేశారు. దీంతో ఎంపీ గురుమూర్తి కేంద్ర మంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

- 'అల్లూరి' జిల్లాలో అరుదైన వృక్షాలు
- ఔషధ గుణాల మేళవింపు రంగులు మార్చే ఆకులు
- పర్యాటకంగా తీర్చిదిద్దాలని కోరుతున్న గిరిజనులు



బంగారు మేషవా





హుకుంపేట (అల్లూరి సీతారామరాజు జిల్లా): రాష్ట్రంలో తూర్పు కనుమల్లో పలు చోట్ల ఔషధ గుణాలున్న అరుదైన మేషవా ఫెరే చెట్లు విస్తరించి ఉన్నాయి. ఈ చెట్లను గిరిజనులు ఉప్ప, బంగారం చెట్లుగా పిలుస్తారు. అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం బంగారం గరువు అనే చిన్న గ్రామంలో సుమారు 25 ఎకరాల్లో 1,500 చెట్లున్నాయి. ఈ చెట్ల వల్లే అక్కడ ఉన్న గ్రామానికి బంగారం గరువు అని పేరొచ్చింది. ఈ ప్రాంతం సముద్ర మట్టానికి 1,050 మీటర్ల ఎత్తులో ఉంది. ఈ వృక్ష జాతి వైద్య, వాణిజ్య పరంగా చాలా విలువైంది. ఏటా జనవరి, ఫిబ్రవరి నెలల మధ్య ఇవి చిగురిస్తాయి. ఆసక్తికర విషయమేంటంటే ఈ చెట్లు చిగురించేప్పుడు వాటి ఆకులు వివిధ రంగుల్లో ఆకర్షణీయంగా కనిపిస్తాయి. ఈ ఆకులు మొదట లేత ఎరుపు రంగు, తర్వాత గోధుమ రంగు, ఆ తర్వాత లేత ఆకుపచ్చ రంగు, చివరిగా పూర్తి ఆకుపచ్చ రంగులోకి మారతాయి. వీటి పువ్వులు తెలుపు రంగులో పెద్దవిగా ఉంటాయి. వీటిని గిరిజన స్త్రీలు అలంకరణ కోసం వినియోగిస్తారు. మంచి సువాసన ఉండటంతో వాణిజ్య పరంగా సుగంధ ద్రవ్యాల తయారీలో వినియోగిస్తున్నారు.

ఈ చెట్లను గిరిజనులు నరకరు

ఈ పువ్వులు ఫలదీకరణం చెంది పూర్తి ఫలాలుగా మారేందుకు నాలుగు నుంచి ఐదు నెలల సమయం పడుతుంది. ఒక్కో ఫలంలో ఒకటి నుంచి నాలుగు గింజలుంటాయి. ఇవి నూనె స్వభావం కలిగి ఉండటం వల్ల కాల్చినప్పుడు కొద్ది సమయం పాటు వెలుగుతాయి. గతంలో ఈ గింజలను అక్కడి గిరిజనులు వెలుగు కోసం వినియోగించేవారు. వీటి నుంచి తీసిన నూనెను తలకు రాసుకోవడానికి, దీపాలు వెలిగించేందుకు, చర్మ వ్యాధుల నివారణకు వినియోగిస్తారు. ఈ చెట్లు ఉన్న స్థలంలో పూర్వం నుంచి ఓ ఆలయం ఉంది. ఆలయంలో ఉన్న దేవతను గంగమ్మగా కొలుస్తారు. ఆ ప్రాంతంలో జాతర నిర్వహిస్తారు. ఈ స్థలాన్ని అటవీశాఖ రిజర్వ్ ఫారెస్ట్‌గా ప్రకటించింది. ఈ వృక్షాలను నరికేందుకు గిరిజనులు ఇష్టపడరు. అయితే ఏటా గిరిజనులు ఆ చెట్ల పువ్వులను, గింజలను వివిధ అవసరాలకు సేకరించడం వల్ల కొత్త మొక్కలు పుట్టడం లేదు. ఇది ఆ వృక్ష జాతి మనుగడపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఈ చెట్లను రక్షించుకోవాల్సిన అవసరం ఉంది..



అత్యంత ఔషధ గుణాలున్న ఉప్ప చెట్లను పరిరక్షించాల్సిన అవసరముంది. ఏటా గిరిజనులు ఆ చెట్ల పువ్వులను, గింజలను వివిధ అవసరాలకు సేకరించడం వల్ల కొత్త మొక్కలు పుట్టడం లేదు. ఇది ఆ వృక్ష జాతి మనుగడపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. వాటి సంరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలి

– డాక్టర్ సమరెడ్డి శ్రావణ్‌కుమార్
అసిస్టెంట్ ప్రొఫెసర్,ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్, బాబా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, విశాఖపట్నం

పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి కృషి



దేశంలోనే అరుదైన ఉప్ప చెట్లు ఉన్న ఈ ప్రదేశాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాం. ఈ ప్రాంతం అభివృద్ధికి ఇప్పటికే పలుమార్లు ఉన్నతాధికారులతో చర్చించాం. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి పర్యాటక ప్రాంతంబబగా అభివృద్ధి చేస్తాం.

– చెట్టి పాల్గుణ, అరకు ఎమ్మెల్యే



గురువారం హైకోర్టులో నిర్వహించిన గణేష్ పూజలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా పాల్గొన్నారు . వినాయకునికి ప్రత్యేక పూజ నిర్వహించారు . సీజే తోపాటు జస్టిస్ చాగరి ప్రవీణ్ కుమార్, హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జానకీరామిరెడ్డి కూడా పూజలో పాల్గొన్నారు

మానసిక వ్యాధులకు ఆరోగ్యశ్రీ

- కడప రిమ్స్‌లో రూ.50 కోట్లతో మానసిక వ్యాధుల ఆస్పత్రి
- డిప్యూటీ సీఎం అంజద్‌బాషా



ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషాకు తాను రచించిన పుస్తకాన్ని అందచేస్తున్న ఇండ్ల రామసుబ్బారెడ్డి

సాక్షి, అమరావతి/లబ్బీపేట (విజయవాడ తూర్పు): గతంలో ఎన్నడూలేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవలే మానసిక వ్యాధులకు కూడా ఆరోగ్యశ్రీ వర్తించేలా చర్యలు తీసుకున్నట్లు ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి నిర్వహిస్తున్న ఇండ్లాస్ విమ్‌హాన్స్ మానసిక వైద్యశాలను ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు ఆరోగ్యశ్రీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులకు ఎంత ఖర్చయినా ఆరోగ్యశ్రీ అందిస్తున్నట్లు చెప్పారు. రాయలసీమ ప్రాంత వాసులు మానసిక వ్యాధులకు చికిత్స పొందేందుకు ఇప్పటి వరకు ఆస్పత్రి అందుబాటులో లేదన్నారు. దీంతో కడప రిమ్స్‌లో రూ.50 కోట్లతో 100 పడకల మానసిక వ్యాధుల ఆస్పత్రి నిర్మాణానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారని తెలిపారు. వచ్చే మార్చి నాటికి ప్రారంభించే ఈ ఆస్పత్రితో రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం తదితర జిల్లాల ప్రజలకు మానసిక వైద్యసేవలు సమీపంలో అందుబాటులోకి వస్తాయన్నారు. తమ జిల్లాకు చెందిన డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి, డాక్టర్ విశాల్‌రెడ్డి నాలుగు దశాబ్దాల కిందటే విజయవాడలో మొదటి మానసిక వ్యాధుల ఆస్పత్రి స్థాపించి, ఈ ప్రాంతం వారికి సమర్థమైన సేవలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి తాను రచించిన ఎమోషనల్ ఇంటెలిజెన్స్ పుస్తకాన్ని ఉప ముఖ్యమంత్రికి అందచేశారు.

విద్యార్థులకు మరిన్ని ఉపాధి అవకాశాలు

నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఇంటర్న్‌షిప్ ల్యాబ్ ప్రారంభం

నూజివీడు: ట్రిపుల్ ఐటీ విద్యార్థుల కోసం పలు సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకొని మరిన్ని ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకొస్తున్నామని ఆర్జీయూకేటీ చాన్సలర్ ఆచార్య కేసీ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన వాల్యూ క్రీడ్ లిమిటెడ్ కంపెనీతో ఒప్పందంలో భాగంగా నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఏర్పాటు చేసిన ఇంటర్న్‌షిప్ ల్యాబ్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఒప్పందంలో భాగంగా లెర్న్ స్మార్ట్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌ను నూజివీడు ట్రిపుల్ ఐటీలో వాల్యూ క్రీడ్ సంస్థ ప్రారంభిస్తోందన్నారు. చివరి సంవత్సరం ఫస్ట్ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థుల నుంచి 20 మందిని ఎంపిక చేసి వారికి పరిశ్రమల స్థాయి ప్రాజెక్టుపై 6 నెలలు శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. నెలకు రూ.10 వేలు చొప్పున స్టైఫండ్‌ను కూడా వాల్యూ క్రీడ్ సంస్థ చెల్లిస్తుందన్నారు. ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన వారిని రూ.6 లక్షల ప్యాకేజీతో.. కంపెనీలో చేర్చుకుంటారని చెప్పారు.

9 మంది ఎర్రచందనం స్మగ్లర్ల అరెస్ట్

49 దుంగలు, రెండు కార్లు, 4 గొడ్డళ్లు స్వాధీనం



ఎర్రచందనం దుంగలను పరిశీలిస్తున్న ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్, ఏఎస్పీ తుషార్ డూడి

కడప అర్బన్ (వైఎస్సార్ జిల్లా): ఒంటిమిట్ట మండలం నర్వకాటపల్లి గ్రామ సమీపంలోని యల్లాపుల్లల బావి కొండ వద్ద తొమ్మిది మంది ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. వారి నుంచి 49 ఎర్రచందనం దుంగలను (టన్ను బరువు), రెండు కార్లు, రెండు మోటార్‌సైకిళ్లు, ఏడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. కడపలోని జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అరెస్టు అయినవారిలో మహమ్మద్ బాషా (నెల్లూరు జిల్లా ఆత్మకూరు మండలం ఏఎస్ పేట), మేడితరాజు మల్లేశ్వరరాజు(అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు మండలం, మాధవరంపోడు), గెనే నాగభూషణం(తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం, అరిగిల వారిపల్లి), ఎలప్పు బాలచంద్రయ్య(నెల్లూరు జిల్లా చింతరెడ్డిపాలెం), గుండం మునికుమార్, నాగూర్ మునివేలు, పరుకూరు లోకేష్ (తిరుపతి జిల్లా కేవీబీ పురం మండలం, బంగారమ్మ కండ్రిగ), వీసం రాజారెడ్డి (అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు మండలం, ఎస్.ఉప్పరపల్లె), ఆవులూరి సుబ్రహ్మణ్యం(రైల్వేకోడూరు మండలం శెట్టిగుంట) ఉన్నారని వివరించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ తుషార్ డూడి పాల్గొన్నారు.

లోన్ యాప్‌ల మోసాలకు అడ్డుకట్ట వేయాలి

అనంత, శ్రీసత్యసాయి, తిరుపతి, చిత్తూరు జిల్లాల ఎస్పీలతో డీఐజీ సమీక్ష

అనంతపురం శ్రీకంఠం సర్కిల్/తిరుపతి క్రైం: లోన్‌యాప్‌ల మోసాల కట్టడికి మూడు రోజుల్లో కార్యాచరణ సిద్ధం చేయాలని నాలుగు జిల్లాల ఎస్పీలను అనంతపురం రేంజ్ డీఐజీ ఎం.రవిప్రకాష్ ఆదేశించారు. గురువారం ఆయన అనంతపురంలోని తన కార్యాలయం నుంచి అనంతపురం, చిత్తూరు, శ్రీసత్యసాయి, తిరుపతి జిల్లాల ఎస్పీలతో ఫోన్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజ్ పరిధిలో సైబర్ క్రైం కేసుల నమోదు, దర్యాప్తు గురించి అడిగి తెలుసుకున్నారు. విశాఖ వ్యక్తి చైనా దేశస్తుడి సూచనతో బెంగళూరులో సుమారు పది లోన్ యాప్స్ తయారు చేయించి ప్రజల వద్ద రూ. కోట్లు దండుకున్న విషయాన్ని ఈ సందర్భంగా డీఐజీ గుర్తు చేశారు. యాప్ ద్వారా లోన్ కోసం అప్లయ్ చేసిన వారు ఫోన్‌లో అన్ని పర్మిషన్లు ఇస్తున్నారని, దీనివల్ల వారి ఫోన్లలోని సమాచారమంతా యాప్ నిర్వాహకుల చేతుల్లోకి వెళ్తోందన్నారు. ఆ వివరాల ద్వారా లోన్ తీసుకున్న వారిని వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. లోన్ యాప్స్ నిర్వాహకులను కట్టడి చేసేందుకు గాను.. జిల్లాల వారీగా ఎన్ని లోన్ యాప్స్ ఉపయోగంలో ఉన్నాయో గుర్తించి జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. సర్వీసు ప్రొవైడర్స్‌తో మాట్లాడి యాప్స్‌కు సమాచారం అందకుండా చూడాలన్నారు. అంతేగాకుండా.. అనంతపురం రేంజ్ పరిధిలోని నాలుగు జిల్లాల పరిధిలో యాక్టివ్‌గా ఉన్న రౌడీలను గుర్తించి పీడీ యాక్టు ప్రయోగించాలని ఆయా జిల్లాల ఎస్పీలను డీఐజీ ఆదేశించారు. కాన్ఫరెన్స్‌లో అనంతపురం, శ్రీసత్యసాయి, చిత్తూరు జిల్లాల ఎస్పీలు డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి, రాహుల్ దేవ్ సింగ్, రిషాంత్ రెడ్డితోపాటు తిరుపతి అదనపు ఎస్పీ సుప్రజ పాల్గొన్నారు.

ఎంపీడీఓకు దేహశుద్ధి

- సచివాలయ ఉద్యోగినితో అసభ్య ప్రవర్తన
- ఎంపీడీఓపై మూకుమ్మడిగా దాడి చేసిన బంధువులు



ఎంపీడీఓపై దాడి చేస్తున్న దృశ్యం

ఇందుకూరుపేట: సచివాలయ ఉద్యోగినిపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఓ ఎంపీడీఓకు దేహశుద్ధి చేసిన ఘటన శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ఇందుకూరుపేటలో గురువారం జరిగింది. వివరాలు.. గంగపట్నం సచివాలయం–2 కార్యదర్శిగా పనిచేస్తున్న యువతికి కొన్నిరోజులుగా ఇందుకూరుపేట ఎంపీడీఓ పఠాన్ రఫీఖాన్ ఫోన్ చేసి.. తన కోరిక తీర్చాలంటూ వేధించసాగాడు. ఆమె తమ్ముడు మరో గ్రామంలో పంప్ ఆపరేటర్‌గా పనిచేస్తుండడంతో.. అతన్ని కూడా విధుల పరంగా ఇబ్బంది పెడుతున్నాడు. దీంతో విసిగిపోయిన ఆమె.. ఎంపీడీఓ లైంగిక వేధింపులను కుటుంబ సభ్యుల దృష్టికి తీసుకెళ్లింది. దీంతో ఆగ్రహించిన కుటుంబసభ్యులు, బంధువులు ఇందుకూరుపేట మండల పరిషత్ కార్యాలయానికి చేరుకుని ఎంపీడీఓపై దాడి చేశారు. అనంతరం అతనిపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సీహెచ్ వాసు తెలిపారు.

సబ్బం హరి ఆస్తులు సీజ్!

- విశాఖ కోఆపరేటివ్ బ్యాంకుకు రూ.9 కోట్లకుపైగా బకాయి
- రుణం తీసుకొని కట్టని మాజీ ఎంపీ
- కోర్టు ఉత్తర్వులతో ఆస్తులు సీజ్

సీతమ్మధార (విశాఖ ఉత్తర): మాజీ ఎంపీ, దివంగత టీడీపీ నాయకుడు సబ్బం హరి తీసుకున్న రుణాన్ని చెల్లించకపోవడంతో విశాఖ కో–ఆపరేటివ్ బ్యాంకు అధికారులు ఆయన ఆస్తులను సీజ్ చేసినట్లు సమాచారం. ఆస్తులు తనఖా పెట్టి తీసుకున్న రుణం, వడ్డీ, ఇతర ఖర్చులతో కలిపి రూ.9 కోట్లకు పైగా బకాయి ఉన్నట్లు సమాచారం. విశాఖ నగరం మద్దిలపాలెం ప్రాంతంలో ఉన్న డెక్కన్ క్రానికల్ భవనాన్ని కోటక్ మహీంద్ర బ్యాంకు 2014లో రూ.17.80 కోట్లకు వేలం వేసింది. సబ్బం హరి వేలంలో పాల్గొని ఆ భవనాన్ని దక్కించుకున్నారు. ఆ సమయంలో తన ఆస్తులను తనఖా పెట్టి విశాఖ కో–ఆపరేటివ్ బ్యాంకు నుంచి రూ.8.50 కోట్లు రుణం తీసుకున్నారు. వేలం నిబంధనల మేరకు నిర్వహించలేదంటూ డెక్కన్ క్రానికల్ యాజమాన్యం డెట్ రికవరీ అప్పిలేట్ అథారిటీలో కేసు వేసింది. అప్పిలేట్ అథారిటీ ఆ వేలాన్ని రద్దు చేసి, సబ్బం హరి డిపాజిట్ చేసిన రూ.17.80 కోట్లను వడ్డీతో సహా చెల్లించాలని ఆదేశించింది. ఈ తీర్పుపై కోటక్ మహీంద్ర బ్యాంక్ అప్పీల్‌కు వెళ్లింది. ప్రస్తుతం ఈ కేసు నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌లో ఉంది. విశాఖ కోఆపరేటివ్ బ్యాంకు నుంచి తీసుకున్న రుణాన్ని చెల్లించకపోవడంతో అధికారులు సబ్బం హరికి 2018లోనే నోటీసులు జారీ చేశారు. 60 రోజుల్లో రుణం చెల్లించని పక్షంలో సీతమ్మధారలోని 1,622 చదరపు గజాల స్థలంలోని నివాసంతోపాటు మాధవధార వుడా లేఅవుట్లోని 444.44 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న విష్ణు వైభవం గ్రూప్ హౌస్‌లోని అపార్ట్‌మెంట్, రుషికొండ దగ్గరలో ఉన్న 800 చదరపు గజాల స్థలాన్ని స్వాధీనం చేసుంటామని నోటీసుల్లో స్పష్టం చేశారు. దీనిపై ఆయన కోర్టుకు వెళ్లారు. కోర్టు ఉత్తర్వుల మేరకు బ్యాంకు అధికారులు మాధవధార విష్ణు వైభవంలోని అపార్ట్‌మెంట్‌ను సీజ్ చేసినట్లు సమాచారం. ఈ నెల 12న సీతమ్మధారలో ఉన్న నివాసాన్ని కూడా స్వాధీనం చేసుకునేందుకు ఆయన కుటుంబ సభ్యులకు నోటీసులు అందించినట్లు తెలిసింది.

పేదలకు రాజధానిలో పట్టాల నిర్ణయం హర్షణీయం

711వ రోజు రిలే దీక్షల్లో బహుజన పరిరక్షణ సమితి నాయకులు

తాడికొండ : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అర్హులైన పేదలకు రాజధాని ప్రాంతంలో పట్టాలిచ్చేందుకు కేబినెట్ భేటీలో అంగీకారం తెలపడం హర్షణీయమని బహుజన పరిరక్షణ సమితి నాయకులు చెప్పారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా 711వ రోజు కొనసాగుతున్న రిలే దీక్షల్లో గురువారం పలువురు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో ఉన్న బహుజనులందరికీ న్యాయం చేసేందుకు సీఎం వైఎస్ జగన్ తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర ప్రజలు స్వాగతిస్తున్నారని, పతనం అంచుల్లో ఉన్న బాబు అండ్ కో ఆగడాలు ఇక సాగవని చెప్పారు. 54 వేల మంది పేదలకు పట్టాలిచ్చేందుకు సీఎం వైఎస్ జగన్ నిర్ణయం తీసుకుంటే.. కోర్టుల్లో తప్పుడు కేసులు వేయించి అడ్డుకున్న చంద్రబాబుకు ఇది చెంపపెట్టు అవుతుందని చెప్పారు. రాజధాని ప్రాంతంలో పేదలు నివసిస్తే సామాజిక అసమతుల్యత ఏర్పడుతుందని తప్పుడు కేసులు వేసిన వారిపై అట్రాసిటీ కేసులు నమోదు చేసి జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. అమరావతి అభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌తోనే సాధ్యమని, ఇప్పటికే ఈ ప్రాంతంలో పెండింగ్‌లో ఉన్న నిర్మాణాలను కొనసాగిస్తూ శరవేగంగా అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో బహుజన పరిరక్షణ సమితి నేతలు మాదిగాని గురునాథం, నూతక్కి జోషి, పల్లె బాబు, కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

Sl	Post	Sl	Post
01	Vice Principal - Sainik School (Preferred from Sainik School Background)	05	Special Educator
		06	Counselor
02	Pre-primary Teachers	07	Activity Instructors – Dance, Music, Sports, School Band
03	PRT & TGT: English, Social Science, Maths and Science		
04	Librarian	08	Admin Managers

క్లుప్తంగా...

మానవాభివృద్ధి ఐదేళ్లు వెనక్కి

ఐక్యరాజ్యసమితి: కరోనా మహమ్మారి విసిరిన పంజాతో విలవిలలాడిన ప్రపంచ దేశాలు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా కుదేలైపోయాయి. రెండేళ్ల పాటు విజృంభించిన ఈ వైరస్‌తో మానవాభివృద్ధి అయిదేళ్లు వెనక్కి వెళ్లినట్టు ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక వెల్లడించింది. ప్రజల సగటు ఆయుర్దాయం, విద్యా స్థాయి, జీవన ప్రమాణాల ఆధారంగా తయారు చేసే మానవాభివృద్ధి సూచిలో ప్రపంచదేశాలు వరసగా రెండేళ్లు 2020, 2021లో వెనక్కి పయనిస్తున్నట్టుగా ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం (యూఎన్‌డీపీ) వెల్లడించింది. ''అనిశ్చిత సమయాలు, అస్థిరమైన జీవితాలు'' పేరుతో రూపొందించిన ఈ నివేదిక ప్రకారం ''ప్రజలు ఆయుష్షు తగ్గిపోతుంది, ఉన్నత స్థాయి విద్యలు అభ్యసించలేరు, ఆదాయాలు పడిపోతాయి. గతంలో ఎన్నో సంక్షోభాలు చూసి ఇప్పుడున్న పరిస్థితులు గట్టి ఎదురుదెబ్బ'' అని యూఎన్‌డీపీ చీఫ్ అచిమ్ స్టైనియర్ తెలిపారు. 32 ఏళ్లలో ప్రపంచ దేశాల్లో మానవాభివృద్ధి క్షీణించడం ఇదే మొదటిసారి. కోవిడ్–19తో మొదలైన మానవాభివృద్ధి తిరోగమనం, వివిధ దేశాల్లో నెలకొన్న రాజకీయ, ఆర్థిక సంక్షోభాలతో పాటు వాతావరణ మార్పులు కూడా ప్రపంచ దేశాలను కోలుకోనివ్వకుండా చేశాయని ఆ నివేదిక వెల్లడించింది. కరోనాతో పాటు ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ప్రభావంతో చాలా దేశాలు కోలుకోవడం లేదని ఆ నివేదిక వివరించింది. తక్కువ కార్బన్ వినియోగం, అసమానతల కట్టడి , సుస్థిరత సాధించడం ద్వారా ప్రపంచ దేశాలు తిరిగి మానవాభివృద్ధిలో ముందుకు వెళ్లవచ్చునని నివేదిక రచయిత పెడ్రో కాన్సీకావో అభిప్రాయపడ్డారు. పునరుత్పాదక ఇంధనం, భవిష్యత్‌లో వచ్చే వ్యాధుల్ని ఎదుర్కొనే సన్నద్ధత, భవిష్యత్ సంక్షోభాల నుంచి బయటపడే సామర్థ్యం పెంపు వంటివి చేస్తే మానవాభివృద్ధి సూచి మెరుగుపడుతుందని తెలిపారు.

132వ స్థానంలో భారత్

2021 సంవత్సరానికి గాను మానవాభివృద్ధి సూచిలో మొత్తం 191 దేశాలకు గాను భారత్ 132వ స్థానంలో నిలిచింది. భారత మానవాభివృద్ధి విలువ 0.633గా నిలిచింది. అంటే మన దేశంలో మానవాభివృద్ధి మధ్యస్తంగా ఉందని చెప్పొచ్చు. 2020 సంవత్సరంలో 0.645గా ఉన్న విలువ ఏడాదిలో కాస్త తగ్గింది. అదే ఏడాది 189 దేశాలకు గాను ఇండియా ర్యాంక్ 131 ఉండేది. ఇక భారత్‌లో సగటు ఆయుర్దాయం 69.7 ఏళ్ల నుంచి 67.2 ఏళ్లకి తగ్గింది. 2019తో పోల్చి చూస్తే మన దేశ మానవాభివృద్ధిలో అసమానలు తగ్గుముఖం పట్టాయని అదొక శుభపరిణామమని భారత్‌లో యూఎన్‌డీపీ ప్రతినిధి షోకో నోడా చెప్పారు. ప్రపంచంలోని ఇతర దేశాలతో పోల్చి చూస్తే పురుషుల, మహిళల అభివృద్ధిలో ఉన్న తేడా చాలా వేగంగా తొలగిపోతోందని తెలిపారు.

రక్షణ రంగంలో సహకారం బలోపేతం

జపాన్ రక్షణ మంత్రితో రాజ్‌నాథ్ భేటీ

టోక్యో: రక్షణ రంగంలో సహకారాన్ని మరింత పెంచుకోవాలని భారత్, జపాన్‌లు నిర్ణయించుకున్నాయి. జపాన్ పర్యటనలో భాగంగా భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ ఆ దేశ రక్షణ మంత్రి యసుకజు హమదాతో చర్చలు జరిపారు. ఇరు దేశాల సైన్యాల సమన్వయం మరింతగా పెరిగేందుకు వీలుగా తొలిసారిగా రెండు దేశాల అధునాతన యుద్ధవిమానాలతో కూడిన సంయుక్త సైనిక విన్యాసాలకూ ఆమోదం తెలుపుతూ మంత్రులిద్దరూ నిర్ణయం తీసుకున్నారు. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో తమ స్వేచ్ఛాయుత, వ్యూహాత్మక ఒప్పందాలు చైనా దూకుడుకు అడ్డుకట్ట వేస్తాయని భారత్, జపాన్ భావిస్తున్న తరుణంలో ఇరు దేశాల రక్షణ మంత్రుల భేటీ జరగడం గమనార్హం. 'రెండు దేశాల మధ్య దౌత్యసంబంధాలు మొదలై 70 సంవత్సరాలు పూర్తవుతున్న ఈ సందర్భంగా ద్వైపాక్షిక చర్చలు జరిగాయి' అని రాజ్‌నాథ్ ట్వీట్‌చేశారు. భారత రక్షణ రంగంలో భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టాలని జపాన్ పరిశ్రమలను రాజ్‌నాథ్ కోరారు. మరోవైపు, భారత్–జపాన్ 2+2 మంత్రుల భేటీలో భాగంగా జపాన్ విదేశాంగ మంత్రి యొషిమస హయషితో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ చర్చించారు.' ప్రపంచ దేశాలు అంతర్జాతీయ చట్టాలకు లోబడే ఇతర దేశాలతో విభేదాలను పరిష్కరించుకోవాలని, బెదిరింపులకు, సైనిక చర్యలకు పాల్పడకూడదు. దేశాల మధ్య తగాదాలు, వాతావరణ మార్పులతో అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా ప్రభావితమౌతోంది. దీంతో ఇంధన, ఆహార భద్రత సంక్షోభంలో పడుతోంది' అని జైశంకర్ అన్నారు.

పార్వతి వేషధారి శివైక్యం

జమ్మూ: భక్తిపారవశ్యం నింపాల్సిన శివపార్వతుల నృత్య సంగీత ప్రదర్శన విషాదంతో ముగిసింది. పార్వతి వేషధారి ప్రదర్శనలోనే తుదిశ్వాస విడవడం ఆహూతులను తీవ్ర దుఃఖంలో ముంచింది. జమ్మూ నగర శివార్లలో చోటుచేసుకున్న ఈ ఘటన సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. బిష్నా తహశీల్‌లోని కొత్తాసోనియా గ్రామంలో మంగళవారం రాత్రి జాగారం సందర్భంగా శివపార్వతుల నృత్య సంగీత ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఇందులో యోగేశ్ గుప్తా(20) అనే కళాకారుడు పార్వతి పాత్ర పోషించాడు. ప్రదర్శనలో భాగంగా యోగేశ్ ఆహూతుల చప్పట్ల నడుమ నేలపై పొర్లుతూ వెళ్లాడు. తిరిగి లేచి నిలుచోవాల్సిన సమయంలో లేవలేదు. అలాగే, కదలకుండా పడుకుండి పోవడంతో ఏం జరిగిందో ఎవరికీ అర్థం కాలేదు. చివరికి, శివుడి పాత్రధారి మరికొందరు కలిసి హుటాహుటిన యోగేశ్‌ను ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. వేదికపైనే యోగేశ్ గుప్తా తుదిశ్వాస విడిచిన ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.

బ్రిటన్ రాణి ఎలిజబెత్ ఇకలేరు

బల్మోరల్‌కు చేరుకున్న సన్నిహిత కుటుంబసభ్యులు


మంగళవారం బల్మోరల్ కోటలో రాణి (ఫైల్)

లండన్: బ్రిటన్‌ను సుదీర్ఘకాలం, 70 ఏళ్లకు పైగా పాలించి ఎన్నో చారిత్రక ఘట్టాలకు సాక్షిగా నిలిచిన రాణి ఎలిజబెత్–2(96) ఇకలేరు. వేసవి విరామం కోసం స్కాట్లాండ్‌లోని బల్మోరల్ కోటలో ఉన్న రాణి గురువారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని బకింగ్‌హామ్ ప్యాలెస్ ధ్రువీకరించింది. రాణి ఆరోగ్యం విషమించిందనే వార్తల నేపథ్యంలో సన్నిహిత రాజకుటుంబీకులంతా ఉదయమే బల్మోరల్‌కు చేరుకున్నారు. పెద్ద సంఖ్యలో లండన్‌వాసులు, పర్యాటకులు బకింగ్‌హామ్ ప్యాలెస్ వద్దకు చేరుకుంటున్నారు. 1952లో 25 ఏళ్లకే బ్రిటన్ రాణి కిరీటం ధరించిన ఎలిజబెత్ అత్యధిక కాలం రాణిగా కొనసాగారు. ఆమె ఆరోగ్యం గత ఏడాది అక్టోబర్ నుంచి క్షీణిస్తూ వస్తోంది. వయో సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. దైనందిన కార్యకలాపాలను సరిగ్గా నిర్వహించలేకపోతున్నారు. ప్రయాణాలను బాగా తగ్గించుకున్నారు. బ్రిటన్ ప్రధానిగా లిజ్ ట్రస్ నియామకాన్ని కూడా ఆమె ఇటీవల బల్మోరల్ నుంచే చేపట్టారు. ప్రభుత్వ సీనియర్ సలహాదారులతో బుధవారం వర్చువల్‌గా రాణి పాల్గొనాల్సిన ప్రీవీ కౌన్సిల్ సమావేశం ఆఖరు నిమిషంలో వాయిదా పడటంతో ఆమె ఆరోగ్య పరిస్థితులపై అనుమానాలు మొదలయ్యాయి. రాణి ఆరోగ్యాన్ని వైద్యుల బృందం దగ్గరుండి పరిశీలిస్తోందని బకింగ్‌హామ్ ప్యాలెస్ ప్రకటించడం ఇందుకు ఊతమిచ్చింది. ఈ నేపథ్యంలో రాణి సన్నిహిత కుటుంబ సభ్యులు బల్మోరల్ కోటకు చేరుకున్నారు. కుమారుడు ప్రిన్స్ చార్లెస్, కెమిల్లా దంపతులు, కూతురు ప్రిన్సెస్ అన్నె, మనవడు ప్రిన్స్ విలియమ్, యూకేలోనే ఉన్న ప్రిన్స్ హ్యారీ దంపతులు కూడా బల్మోరల్ వెళ్లారు. బీబీసీ ఇతర కార్యక్రమాలను రద్దు చేసి, రాణి గురించిన అప్‌డేట్స్‌ను అందిస్తోంది. రాణి ఆరోగ్యం విషమంగా ఉందని తెలియగానే పార్లమెంట్‌లో ఇంధన బిల్లులపై జరుగుతున్న చర్చను హౌస్ ఆఫ్ కామన్స్ స్పీకర్ లిండ్సే హోలె నిలిపివేశారు. ఎలిజబెత్–2 మరణంతో ఆమె కుమారుడు ప్రిన్స్ చార్లెస్ బ్రిటన్ రాజుగా, 14 కామన్వెల్త్ దేశాల అధినేతగా సంతాప కార్యక్రమాలను నిర్వహిస్తారు.

తీవ్ర వేదన చెందుతున్నాం: చార్లెస్

రాజకుటుంబం తరఫున నూతన రాజు చార్లెస్ ఒక ప్రకటన విడుదల చేశారు. 'నా ప్రియమైన తల్లి, హర్ మెజెస్టీ ది క్వీన్ మరణం నాకు, నా కుటుంబ సభ్యులందరికీ తీవ్ర వేదన కలిగిస్తోంది. ఆమె మరణంపై మేము ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నాం' అని తెలిపారు.

దిగ్భ్రాంతికి గురయ్యాం: లిజ్ ట్రస్

రాణి ఎలిజబెత్ మృతితో యూకేతోపాటు యావత్ ప్రపంచం దిగ్భ్రాంతికి గురైందని నూతన ప్రధాని లిజ్ ట్రస్ పేర్కొన్నారు. డౌనింగ్ స్ట్రీట్ వద్ద ఆమె మీడియాతో మాట్లాడారు. 'ఆమె కృషి వల్లనే నేడు బ్రిటన్ గొప్పదేశంగా ఎదిగింది. ఆమె అంకితభావం మనందరికీ ఆదర్శం' అని పేర్కొన్నారు.

10వ రోజున అంత్యక్రియలు

- ఎలిజబెత్–2 రాణి మరణంతో 'ఆపరేషన్ లండన్ బ్రిడ్జి' పేరిట తదనంతర కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.
- నూతన రాజుగా ప్రిన్స్ చార్లెస్ బాధ్యతలు స్వీకరిస్తారు.
- యూకేలో జాతీయ పతాకాలను అవనతం చేశారు.
- పార్లమెంట్ వ్యవహారాలను 10 రోజులపాటు రద్దు చేశారు. జాతీయ సంతాప దినాలను ప్రకటిస్తారు.
- రాణి భౌతికకాయాన్ని బకింగ్‌హామ్ ప్యాలెస్‌లోని త్రోన్ రూమ్‌కు తరలిస్తారు. ఐదు రోజులపాటు అక్కడే ఉంచుతారు.
- ఆ తర్వాత వెస్ట్‌మినిస్టర్ హాల్‌కు చేరుస్తారు. అక్కడ 3 రోజులపాటు ఉంచుతారు.
- రాణికి నివాళులర్పించడానికి రోజుకు 23 గంటలపాటు సాధారణ ప్రజలను అనుమతిస్తారు.
- పదో రోజున లండన్‌లోని వెస్ట్‌మినిస్టర్ అబ్బే చర్చిలో క్వీన్ ఎలిజబెత్ అంత్యక్రియలు నిర్వహిస్తారు.

ఇక బ్రిటన్ రాజు చార్లెస్

బల్మోరల్ క్యాజిల్: బ్రిటన్ రాజకుటుంబ నిబంధనల ప్రకారం... రాజు లేదా రాణి మరణిస్తే వారి వారసుడు/వారసురాలిగా మొదటి వరుసలో ఉన్నవారు తక్షణమే బ్రిటన్ రాజు/రాణిగా మారిపోతారు. ఈ లెక్కన ఎలిజబెత్–2 రాణి వారసుడిగా మొదటి వరుసలో మొదటి స్థానంలో ఉన్న పెద్ద కుమారుడు ప్రిన్స్ చార్లెస్ బ్రిటన్ రాజుగా మారినట్లే. అయితే, అధికారికంగా పగ్గాలు చేపట్టడానికి, పట్టాభిషేకానికి నిర్దేశిత లాంఛనాలు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇందుకు కొన్ని నెలలు లేదా మరింత ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉంది. ఎలిజబెత్–2 విషయానికొస్తే తండ్రి మరణంతో 1952 ఫిబ్రవరి 6న రాణిగా మారారు. 16 నెలల తర్వాత.. 1953 జూన్ 2న పట్టాభిషక్తురాలయ్యారు.

- రాణి మరణించాక 24 గంటల్లోపు కొత్త రాజు పేరును యాక్సెషన్ కౌన్సిల్ లండన్‌లోని సెయింట్ జేమ్స్ ప్యాలెస్ నుంచి అధికారికంగా ప్రకటిస్తుంది.
- కొత్త రాజుకు విధేయత ప్రకటిస్తూ పార్లమెంట్ సభ్యులు ప్రమాణం చేస్తారు.
- ప్రైవీ కౌన్సిల్ ఎదుట నూతన రాజు ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంటుంది.
- కొత్త రాజు పాలన మొదలైనట్లు యూకేలో పలుచోట్ల బహిరంగంగా ప్రకటిస్తారు.
- పట్టాభిషేక ప్రమాణ చట్టం–1689 ప్రకారం ప్రిన్స్ చార్లెస్ తన పట్టాభిషేక కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేయాలి.

సుదీర్ఘ కాలం రాణిగా..

ఎలిజబెత్–2.. పూర్తిపేరు ఎలిజబెత్ అలెగ్జాండ్రా మేరీ. 1926 ఏప్రిల్ 21న ఇంగ్లాండ్ రాజధాని లండన్‌లో కింగ్ జార్జి–6, క్వీన్ ఎలిజబెత్ దంపతులకు తొలి సంతానంగా జన్మించారు. తల్లి ప్రోత్సాహంతో ఇంట్లోనే విద్యనభ్యసించారు. రెండో ప్రపంచ యుద్ధంలో బ్రిటిష్ సైన్యంలోమహిళల విభాగంలో పనిచేశారు. 1947 నవంబర్ 20న గ్రీస్ అండ్ డెన్మార్క్ రాజకుమారుడు, దూరపు బంధువు అయిన ఫిలిప్ మౌంట్‌బాటెన్‌ను వివాహం చేసుకున్నారు. వారికి నలుగురు సంతానం.. ప్రిన్స్ చార్లెస్, ప్రిన్సెస్ అన్నె, ప్రిన్స్ ఆండ్రూ, ప్రిన్స్ ఎడ్వర్డ్ జన్మించారు. ఎలిజబెత్–2 మహారాణి భర్త ఫిలిప్ 2021 ఏప్రిల్ 9న కన్నుమూశారు. ఆమె తండ్రి కింగ్‌జార్జి–6 1952లో మరణించారు. మగ వారసులు లేకపోవడంతో బ్రిటిష్ రాజకుటుంబ సంప్రదాయ ప్రకారం 1952 ఫిబ్రవరి 6న 25 ఏళ్ల వయసున్న ఎలిజబెత్–2 తదుపరి రాణిగా ఎంపికయ్యారు. అయితే, ఆ సమయంలో ఆమె కెన్యాలో అధికారిక పర్యటనలో ఉన్నారు. ఏడాది తర్వాత.. 1953 జూన్ 2న క్వీన్ ఆఫ్ యునైటెడ్ కింగ్‌డమ్ ఆఫ్ గ్రేట్ బ్రిటన్, ఉత్తర ఐర్లాండ్‌గా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఆమె పట్టాభిషేకానికి ప్రపంచ దేశాల అధినేతలు హాజరయ్యారు. ఎలిజబెత్ ఏడు స్వతంత్ర కామన్‌వెల్త్ దేశాలకు.. యూకే, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, పాకిస్తాన్, సీలోన్(శ్రీలంక)కు రాణిగా మారారు. 1977లో రజతోత్సవాలు, 2002లో స్వర్ణోత్సవాలు, 2012లో వజ్రోత్సవాలు, 2022లో ప్లాటినం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. 2022 సెప్టెంబర్ 8వ తేదీ దాకా నిరాటంకంగా పదవిలో కొనసాగారు. బ్రిటిష్ చరిత్రలో సుదీర్ఘ కాలం (63 సంవత్సరాల 7 నెలల 2 రోజులు) రాణిగా కొనసాగినట్లు క్వీన్ విక్టోరియా పేరిట ఉన్న రికార్డును 2015 సెప్టెంబర్ 9న క్వీన్ ఎలిజబెత్ అధిగమించారు. అత్యధిక కాలం జీవించిన, అత్యధిక కాలం పదవిలో కొనసాగిన బ్రిటిష్ మోనార్క్‌గా చరిత్ర సృష్టించారు. అంతే కాదు ప్రపంచంలోనే అత్యధిక కాలం పదవిలో కొనసాగిన రెండో రాజు/రాణిగా రికార్డు నెలకొల్పారు.

కీలక పరిణామాలకు మౌనసాక్షి

70 ఏళ్లకు పైగా పాలనా కాలంలో ఎలిజబెత్–2 రాణి ప్రపంచంలో యునైటెడ్ కింగ్‌డమ్ ప్రాభవం వేగంగా క్షీణించడం, ప్రపంచాన్ని ఒంటిచేత్తో పాలించిన బ్రిటన్ ఒక చిన్న ద్వీపదేశంగా మిగిలిపోవడం, ఆసియా, ఆఫ్రికా ఖండాల్లో బ్రిటిష్ పాలన అంతం కావడం వంటి ముఖ్యమైన పరిణామాలను మౌనంగా వీక్షించారు. బ్రిటిష్ ఛత్రఛాయ కింద ఉన్న దేశాల్లో స్వతంత్ర దేశాలుగా అవతరించాయి. గణతంత్ర రాజ్యాలుగా మారాయి. కొన్ని సందర్భాల్లో రాజకుటుంబంలో చోటుచేసుకున్న పరిణామాలు ఎలిజబెత్ రాణికి ఇబ్బందికరంగా పరిణమించాయి. విమర్శలకు తావిచ్చాయి. ఆమె నలుగురి సంతానంలో ముగ్గురి వివాహాలు విచ్ఛిన్నమయ్యాయి. కోడలు డయానా విషయంలో నిర్దయగా ప్రవర్తించి, ఆమె మరణానికి కారణమయ్యారంటూ ఎలిజబెత్‌పై ప్రసార మాధ్యమాలు సంస్థలు విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టాయి. అయినప్పటికీ ఆమె ప్రతిష్ఠ దెబ్బతినలేదు. ఆటుపోట్ల సమయంలో బ్రిటన్ ప్రజలు మద్దతుగా నిలిచారు. ఎలిజబెత్–2 హయాంలో బ్రిటన్‌కు 15 మంది ప్రధానమంత్రులు సేవలందించారు. ఎలిజబెత్ కుమారుడు చార్లెస్‌ను బ్రిటన్ రాజుగా ప్రకటించే అవకాశం ఉంది. అదే జరిగితే ఆయన కింగ్ చార్లెస్–3గా పదవిలో కొనసాగుతారు.



నిరాడంబర జీవితం

క్వీన్ ఎలిజబెత్ నిరాడంబరంగా ఉండేందుకే ఇష్టపడేవారు. అధికారిక విధులు, కార్యక్రమాల్లోనూ హంగు ఆర్భాటాలకు దూరంగా ఉండేవారు. ప్రభుత్వ పరిపాలనా, ప్రజల బాగోగులపై ఎక్కువగా దృష్టి పెట్టేవారు. గుర్రాల పరుగు పందేలంటే రాణికి ఆసక్తి ఎక్కువ. రేసు గుర్రాలను పోషించేవారు. తరచుగా రేసులకు హాజరయ్యేవారు. ఆమె స్వయంగా మంచి రౌతు కూడా కావడం గమనార్హం. క్వీన్‌కు ప్రపంచవ్యాప్తంగా ఆస్తులున్నాయి. ప్రపంచంలోని అత్యంత ధనిక మహిళల్లో ఆమె ఒకరిగా గుర్తింపు పొందారు.

– సాక్షి, నేషనల్ డెస్క్

క్వీన్ ఎలిజబెత్ ఆదరాభిమానాలు మర్చిపోలేను

ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం

న్యూఢిల్లీ: క్వీన్ మరణం పట్ల ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాణి మృతి బాధాకరమని, మన కాలంలో ఆమె ఒక దృఢమైన నేతగా గుర్తుండిపోతారని చెప్పారు. మాతృదేశం బ్రిటన్‌కు స్ఫూర్తిదాయక నాయకత్వాన్ని అందించారని కొనియాడారు. ప్రజా జీవితంలో గౌరవ, మర్యాదలతో మెలిగారని, తనపై ఆమె చూపిన ఆదరాభిమానాలను ఎప్పటికీ మర్చిపోలేనని పేర్కొన్నారు. 2015, 2018లో ఎలిజబెత్ రాణితో జరిగిన తన సమావేశాలను గుర్తుచేసుకున్నారు. మరణం పట్ల సంతాపం ప్రకటించారు.



ఐదో ఆర్థిక వ్యవస్థగా ఎదగడం ఆషామాషీ కాదు: మోదీ

అహ్మదాబాద్: మన దేశం ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, ఇది ఆషామాషీ విజయం విజయం కాదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇది ప్రతి భారతీయుడూ గర్వించదగ్గ విజయమని, ఈ ఒరవడిని కొనసాగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ విజయంతో మరింత కష్టపడి, మరిన్ని పెద్ద విజయాలను సాధించగలమనే ఆత్మవిశ్వాసం పెరిగిందన్నారు. గుజరాత్ రాష్ట్రం సూరత్‌లోని ఒల్పాడ్‌లో గురువారం జరిగిన మెడికల్ క్యాంప్‌లో వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను ఉద్దేశించి ఆయన వర్చువల్‌గా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన పలువురు లబ్ధిదారులతో ముచ్చటించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను పొందేందుకు అవకాశమున్న ప్రకృతి సేద్యం వైపు మరలాలని రైతులను కోరారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా దేశ వ్యాప్తంగా రైతుల ఖాతాల్లో ఇప్పటి వరకు రూ.2 లక్షల కోట్లను జమ చేశామన్నారు. ఇంటర్నెట్, సాంకేతిక పరిజ్ఞానం పుస్తకాల స్థానాన్ని భర్తీ చేయలేవని ప్రధాని మోదీ అన్నారు. పుస్తక పఠనాన్ని అలవాటుగా మార్చుకోవాలని కోరారు. నవభారత్ సాహిత్య మందిర్ అహ్మదాబాద్‌లో నిర్వహించిన పుస్తక ప్రదర్శన ప్రారంభం సందర్భంగా మోదీ సందేశం పంపించారు.

2024 ఎన్నికల్లో పోటీ చేేస్తా

న్యూజెర్సీ: అగ్రరాజ్యం అమెరికాలో 2024లో జరగబోయే అధ్యక్ష ఎన్నికల్లో తాను పోటీచేస్తానన్న సంకేతాలను మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇచ్చారు. తాను పోటీలో ఉండాలని ప్రజలంతా కోరుకుంటున్నారని, ఎన్నికల్లో కచ్చితంగా ముందంజలో నిలుస్తానని అన్నారు. ఆయన తాజాగా ఓ వార్తా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అద్భుతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. తన పాలనలో భారత్‌తో దృఢమైన సంబంధాలు ఏర్పాటు చేసుకున్నామని వివరించారు. భారత్‌కు తనకంటే అమెరికా అధ్యక్షుడిగా గొప్ప మిత్రుడు గతంలో ఎన్నడూ దొరకలేదని వ్యాఖ్యానించారు. ఈ విషయం ప్రధాని మోదీని అడిగితే బాగా తెలుస్తుందని అన్నారు. ఇండియాతో, నరేంద్ర మోదీతో తనకు చక్కటి సంబంధ బాంధవ్యాలు ఉన్నాయని చెప్పారు. మోదీతో తనకు చాలాకాలంగా పరిచయం ఉందని.. మోదీ, తాను మంచి స్నేహితులమని పేర్కొన్నారు. ఆయన గొప్ప వ్యక్తి, ప్రధానిగా అద్భుతమైన సేవలు అందిస్తున్నారని కొనియాడారు. నిజానికి ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించడం అంత సులభం కాదని పేర్కొన్నారు. అమెరికాలోని భారతీయ సమాజం తనకు అండగా నిలుస్తోందని డొనాల్డ్ ట్రంప్ ఆనందం వ్యక్తం చేశారు.

నేతాజీ మార్గంలో నూతన శిఖరాలకు..

కానీ, ఆ సదావకాశం భారత్ కోల్పోయింది

- నేతాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ప్రధాని మోదీ
- కనువిందైన కర్తవ్య పథాన్నీ ప్రారంభించిన మోదీ

న్యూఢిల్లీ: స్వాతంత్య్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ చూపిన బాటలో దేశం పయనించి ఉంటే ఈ రోజు భారత్ సర్వోన్నత శిఖరాలను అధిరోహించి ఉండేదని ప్రధాని మోదీ శ్లాఘించారు. ఆధునీకరించిన ఇండియా గేట్ ప్రాంతంలో 28 అడుగుల ఎత్తయిన, 65 టన్నుల బరువైన నేతాజీ ఏకశిలా గ్రానైట్ విగ్రహాన్ని ప్రధాని మోదీ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడారు. 'నేతాజీ చూపిన మార్గంలో భారత్ ముందుకు సాగి ఉంటే ఈరోజు దేశం మరింత అత్యున్నత స్థాయిలో ఉండేది. కానీ, భారత్ ఆ సువర్ణావకాశాన్ని కోల్పోయింది. దురదృష్టవశాత్తు ఆయనకు మన స్మృతిపథంలో సరైన స్థానం దక్కలేదు. ఆయన నిలువెత్తు విగ్రహం నేడు దేశానికి ఎంతో స్ఫూర్తిదాయకం. మార్గదర్శిగా మనకు సాక్షాత్కరిస్తోంది. నేతాజీ సిద్ధాంతాలు, కన్న కలలను ప్రతిబింబించేలా గత ఎనిమిదేళ్లలో ఎన్నో నిర్ణయాలను మనం తీసుకున్నాం' అని అన్నారు. ఢిల్లీకి 1,665 కి.మీ.ల దూరంలోని ఖమ్మం నుంచి 100 అడుగుల పొడవైన, 140 చక్రాల ట్రక్కు మీద ఏకశిలను తెచ్చారు. 280 మెట్రిక్ టన్నుల శిలను చెక్కి 26 వేల పని గంటలు శ్రమించి 65 టన్నుల శిల్పానికి తుదిరూపునిచ్చారు. అరుణ్ యోగిరాజ్ నేతృత్వంలోని శిల్పుల బృందం ఈ పనిపూర్తిచేసింది. ఇండియాగేట్ క్రిందిభాగంలో గతంలో బ్రిటిష్ రాజు కింగ్ జార్జ్–5 విగ్రహం ఉన్న చోటనే ఈ విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. బ్రిటిష్ రాజరిక గుర్తుల తొలగింపులో భాగంగా 1968లో జార్జ్ విగ్రహాన్ని తొలగించారు. రూ.13,450 కోట్లతో చేపట్టిన సెంట్రల్ విస్టా అవెన్యూ ప్రాజెక్టులో భాగంగానే నేతాజీ విగ్రహాన్ని ఇక్కడ నెలకొల్పారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు హర్దీప్ పురి సింగ్, జి.కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకునేలా కర్తవ్య పథ్

ఢిల్లీలో రాష్ట్రపతి భవన్ నుంచి ఇండియా గేట్ వరకు విస్తరించిన, కొత్త సొబగులు అద్దుకున్న 'కర్తవ్య పథ్'ను ప్రధాని మోదీ గురువారం ప్రారంభించారు. ప్రఖ్యాత పర్యాటక స్థలంగా పేరొందిన రాజ్‌పథ్‌ను సర్వాంగ సుందరంగా ఆధునీకరించి కర్తవ్య పథ్‌గా నామకరణం చేసిన విషయం తెల్సిందే. ఈ సందర్భంగా మోదీ మాట్లాడారు. ' బ్రిటిష్ వలసపాలన, బానిసత్వపు గుర్తులను చెరిపేస్తూ రాజ్‌పథ్ పేరును కర్తవ్యపథ్‌గా మార్చాం' అని అన్నారు. కర్తవ్యపథ్ సుందరీకరణ, నిర్మాణ పనుల్లో భాగస్వాములైన కార్మికులతో ముచ్చటించారు.

కర్తవ్య పథ్ విశేషాలు

- 15.5 కి.మీ.ల పొడవునా ఎర్ర గ్రానైట్ రాళ్ల పొదిగిన పాదచారి బాటలు, అండర్‌పాస్‌లు, ఎటుచూసినా పచ్చదనం కన్పించేలా చెట్లు, మెరుగైన పార్కింగ్, కొత్త దుకాణ సముదాయాలు, ఎగ్జిబిషన్ స్టాళ్లు, కనువిందు చేసే నైట్ లైటింగ్ ఏర్పాటుచేశారు.
- మరమ్మతు చేసిన కాల్వలు, ఘన వ్యర్థాల సమర్థ నిర్వహణ, వాడుక నీటి రీసైక్లింగ్, వాన నీటి సంరక్షణ, తక్కువ విద్యుత్‌తో వెలిగే లైట్లు
- ఒకేసారి 1,125 వాహనాలు పార్క్ చేయొచ్చు.

కింగ్స్‌వే నుంచి కర్తవ్య పథ్‌గా..

రాజ్‌పథ్ బ్రిటిష్ పాలకుల హయాంలో ఈ మార్గం కింగ్స్‌వేగా, దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తర్వాత రాజ్‌పథ్‌గా ప్రసిద్ధికెక్కింది. బ్రిటిష్ పాలకులు తమ రాజధానిని అప్పటి కలకత్తా(నేటి కోల్‌కతా) నుంచి ఢిల్లీకి మార్చాలని 1911లో నిర్ణయించారు. ఢిల్లీలో నూతన రాజధాని నిర్మాణానికి 1911 డిసెంబర్ 15న కింగ్ జార్జ్–5, క్వీన్ మేరీ దంపతులు పునాదిరాయి వేశారు. కొత్త నగరానికి బ్రిటిష్ చక్రవర్తి అభిమతం మేరకు ఆర్కిటెక్టులు సర్ ఎడ్విన్ లుటియెన్స్, సర్ హెర్బర్ట్ బేకర్ రూపకల్పన చేశారు. యూరప్, అమెరికాలోని నగరాలను స్ఫూర్తిగా తీసుకొని, న్యూఢిల్లీ నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశారు. మధ్యభాగంలో రైజినా హిల్ కాంప్లెక్స్, వైస్రాయ్ హౌజ్, నార్త్ బ్లాక్, సౌత్ బ్లాక్ నిర్మించారు. రెండు ప్రపంచ యుద్ధాల నడుమ 20 ఏళ్లలో న్యూఢిల్లీ నిర్మాణం పూర్తయ్యింది. కొత్త రాజధానిని 1931 ఫిబ్రవరి 13న అప్పటి వైస్రాస్ లార్డ్ ఇరివ్సన్ లాంఛనంగా ప్రారంభించారు. రైజినా హిల్ కాంప్లెక్స్ నుంచి ఇండియా గేట్ దాకా మార్గానికి కింగ్స్‌వేగా పేరుపెట్టారు. స్వాతంత్య్రం సిద్ధించాక రాజ్‌పథ్‌గా మార్చారు.

'నీట్' బాధిత కుటుంబంతో రాహుల్


రెండో రోజు కొనసాగిన భారత్ జోడో యాత్ర

సాక్షి, చెన్నై: కాంగ్రెస్ మాజీ చీఫ్ రాహుల్ గాంధీ నేతృత్వంలో బుధవారం మొదలైన భారత్ జోడో యాత్ర కన్యాకుమారి జిల్లాలో రెండో రోజు కొనసాగింది. యాత్రలో ముందుకు కదలిన రాహుల్‌తో కరచాలనం కోసం అభిమానులు పోటీ పడ్డారు. నీట్ యాత్రలో భాగంగా రాహుల్ ఎస్.అనిత అనే విద్యార్థిని కుటుంబాన్ని కలుసుకున్నారు. నీట్‌లో ర్యాంకు సాధించలేకపోయిన బాధతో ఐదేళ్ల క్రితం అనిత ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె కుటుంబం ఆవేదనను రాహుల్ ఓపిగ్గా విన్నారు. నీట్ కారణంగా తమ కుటుంబం తీవ్ర ఆవేదనకు గురైందని అనిత సోదరుడు మణిరత్నం తెలిపారు. రాహుల్ గురువారం మొత్తం 20 కిలోమీటర్లు పాదయాత్ర చేసినట్లు కాంగ్రెస్ తెలిపింది. ఈ బృందం గురువారం రాత్రి నాగర్ కోయిల్‌లోని స్కాట్ క్రిస్టియన్ కాలేజీ ఆవరణలో బస చేసింది. భారత్ జోడో యాత్రలో పాల్గొనే సుమారు 230 మంది 'పాదయాత్రీస్'రాత్రిళ్లు 60 కంటెయినర్లలో బస చేస్తారని ఆ పార్టీ నేత జైరాం రమేశ్ చెప్పారు. ఈ కంటెయినర్లను ఏ రోజుకారోజు బస చేసే ప్రాంతానికి తరలిస్తామన్నారు. వీటిలో కొన్ని రెండు బెడ్ల కంటెయినర్లు కాగా, కొన్నిటిలో నాలుగు, మరికొన్నిటిలో 6, ఇంకా 12 బెడ్లు కూడా ఉంటాయని చెప్పారు.

కాంగ్రెస్‌కు ఈ యాత్ర సంజీవని వంటిది: జైరాం రమేశ్

యాత్రతో కాంగ్రెస్ పార్టీ తన పునర్వైభవాన్ని సంతరించుకోనుందని పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ ధీమా వ్యక్తంచేశారు. 'కాంగ్రెస్‌కు ఈ యాత్ర సంజీవని వంటిది. కాంగ్రెస్‌ను నూతనోత్తేజం ఆవహించనుంది. క్షేత్ర స్థాయిలో అందరి బాధలు వింటూ సాగే యాత్ర తర్వాత కాంగ్రెస్ జవసత్వాలతో దూసుకెళ్తుంది. కొత్త అవతారంలో ప్రజా గొంతుకగా మారిన కాంగ్రెస్‌ను చూస్తారు' అని అన్నారు.

బీజేపీని గద్దె దించడం ఖాయం



కోల్‌కతా: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని అధికార పీఠం నుంచి కిందకు దించేందుకు విపక్ష పార్టీలన్నీ ఏకమవుతాయని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ మమతా బెనర్జీ పునరుద్ఘాటించారు. 'బీజేపీ దురహంకారం, దేశవ్యాప్తంగా ప్రజాగ్రహమే మోదీ సర్కార్ పతనానికి ముఖ్య హేతువులు' అని ఆమె అన్నారు. కోల్‌కతాలో గురువారం పార్టీ కార్యక్రమంలో మమత మాట్లాడారు. ' బీజేపీని వచ్చే ఎన్నికల్లో ఓడించేందుకు విపక్షాలన్నీ ఏకమవుతాయి. బెంగాల్‌కు పొరుగునఉన్న బిహార్, జార్ఖండ్‌లోని రాజకీయ పక్షాలతో మేం జట్టుకడతాం. ఈసారి పోరాటంలో అందరం ఒకవైపు, బీజేపీ ఒక్కతే ఏకాకిలా ఇంకొకవైపు. గతంలో 300 సీట్లు గెల్చామనే గర్వమే ఈసారి బీజేపీ పతనానికి తొలి శత్రువు. 2024లో అసలైన ఆట మొదలవుతుంది. గత ఏడాది పశ్చిమబెంగాల్‌లో శాసనసభ ఎన్నికల్లోనే ఒక రకంగా ఆట మొదలైందనే చెప్పాలి. ఉత్కంఠత రేపిన నాటి పోరులో బీజేపీ చిత్తుగా ఓడింది' అని మమత వ్యాఖ్యానించారు. 'సీబీఐ, ఈడీ దాడులతో మమ్మల్ని భయపెట్టగలమని బీజేపీ ప్రభుత్వం భావిస్తోంది. వారు ఎంతగా ఇలాంటి కుట్రలు పన్నుతారో.. అంతగా వారు వచ్చే ఏడాది పంచాయతీ ఎన్నికల్లో, 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓటమికి దగ్గరౌతారు' అని మమత అన్నారు.

క్లుప్తంగా

ఆర్‌టీఐ దరఖాస్తుకు స్పందించని అధికారికి రూ.10వేలు జరిమానా

అనకాపల్లి టౌన్: ఆర్టీఐ ప్రకారం దరఖాస్తుదారునికి గడువులోపు సమాచారం ఇవ్వని కశింకోట గ్రామీణ విద్యుత్ సహకారసంఘం (ఆర్‌ఈసీఎస్) జూనియర్ అకౌంట్స్ అధికారి బి.వెంకటేశ్వరరావుకు రాష్ట్ర సమాచారకమిషన్ రూ.10 వేలు జరిమానా విధించినట్లు దరఖాస్తుదారుడు, ఆర్టీఐ ఉద్యమ కార్యకర్త కె.వెంకటరమణ గురువారం తెలిపారు. నెలరోజుల్లో వెంకటేశ్వరరావు జీతం నుంచి ప్రభుత్వ ఖజానాకు రూ.10వేలు చెల్లించాలని సమాచార కమిషనర్ హరిప్రసాద్‌రెడ్డి ఉత్తర్వుల్లో పేర్కొన్నారని చెప్పారు. బాధ్యుని ఉద్యోగ సర్వీసు రిజిస్టర్‌లో కూడా 'రెడ్‌మార్కు' నమోదు చేయాలని కమిషన్ ఆదేశించినట్లు తెలిపారు.

రేపటి నుంచి తైక్వాండో చాంపియన్‌షిప్

సాక్షి, అమరావతి : విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో ఈ నెల 10, 11 తేదీల్లో 20వ సౌత్ ఇండియా తైక్వాండో చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించనున్నట్లు తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రటరీ మాస్టర్ డీవీవీ ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

మేతరేట్లు ఇష్టానుసారం పెంచొద్దు: మంత్రి అప్పలరాజు

సాక్షి, అమరావతి: ఇష్టానుసారంగా మేతరేట్లు పెంచితే చర్యలు తప్పవని రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి అప్పలరాజు హెచ్చరించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిసరుకు ధరల హెచ్చుతగ్గులను బట్టి మూడు నెలలకోసారి ప్రభుత్వ స్థాయిలో సమీక్షించుకున్న తర్వాత ధరలపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఫీడ్ ధరల పెంపుపై ఫీడ్ స్టేక్‌హోల్డర్స్‌తో సచివాలయంలో మంత్రి గురువారం సమీక్ష నిర్వహించారు. సోయాబీన్, గోధుమ పిండి, చేపనూనె, ఇంధనం, రవాణా నిర్వహణ ఖర్చులు పెరగడంవల్ల రొయ్యల మేతపై కిలోకు రూ.2.60ల నుంచి రూ.2.80ల మేర పెంచాల్సి వచ్చిందని చేపల దాణా తయారీ కంపెనీ ప్రతినిధులు చెప్పారు. రొయ్యల మేత తయారీలో ప్రధాన ముడిసరుకు ధర టన్నుకు రూ.90వేల నుంచి 55వేలకు తగ్గినందున మేతధర పెంచడం సబబు కాదని రైతులు కోరారు. దీంతో మంత్రి ఈ నెల 15న సమావేశమై ఫీడ్ ధరపై నిర్ణయం తీసుకుందామని చెప్పారు. స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ రఘురాం, కమిషనర్ కన్నబాబు, అదనపు డైరెక్టర్ అంజలి, ప్రాన్ ఫార్మర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు మోహనరాజు పాల్గొన్నారు.

డ్రోన్ పైలట్లుగా సర్వేయర్లు




సామర్లకోటలోని సర్వే శిక్షణ అకాడెమీలో డ్రోన్లతో శిక్షణ పొందుతున్న సిబ్బంది

- దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ సర్వేయర్ల వినియోగం
- రీ సర్వే కోసం సొంతంగా డ్రోన్లు కొన్న ప్రభుత్వం
- ప్రైవేటు డ్రోన్లతో పాటు వీటినీ వినియోగంలోకి
- ఇప్పటికే పైలట్లుగా 94 మంది సర్వేయర్లు
- తాజాగా మరో 20 మందికి శిక్షణ
- డ్రోన్‌ను సిద్ధం చేయడం నుంచి డేటా పంపే వరకు వారిదే బాధ్యత

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న భూముల రీ సర్వే కోసం ప్రభుత్వ సర్వేయర్లే డ్రోన్ పైలట్లుగా మారారు. ఇలా సర్వేయర్లే డ్రోన్లను ఆపరేట్ చేస్తూ భూములను సర్వే చేయడం దేశంలోనే మొదటిసారి. సామర్లకోటలోని సర్వే శిక్షణ అకాడెమీలో ఎంపిక చేసిన సర్వేయర్లకు శిక్షణ ఇస్తున్నారు. రీ సర్వే కోసం ప్రభుత్వం మొదట సర్వే ఆఫ్ ఇండియాతో ఒప్పందం చేసుకుని డ్రోన్లను ఉపయోగించడం ప్రారంభించింది. కొన్ని ప్రైవేటు డ్రోన్ ఏజెన్సీలతోనూ సర్వే చేయిస్తోంది. మొదట్లో ఆ డ్రోన్లను ఆపరేట్ చేసే సంస్థల పైలట్లకు సర్వేయర్లు కో-పైలట్లుగా పని చేశారు. రీ సర్వేను మరింత వేగంగా నిర్వహించేందుకు ప్రభుత్వమే ఇటీవల సొంతంగా 20 డ్రోన్లు కొనుగోలు చేసింది. ప్రైవేటు డ్రోన్లతోపాటు వీటిని ఉపయోగిస్తోంది. ఈ డ్రోన్లకు పైలట్లుగా ప్రభుత్వ సర్వేయర్లే ఉండాలని సర్వే శాఖ భావించింది. ఇందుకోసం ప్రతి జిల్లా నుంచి ముగ్గురు, నలుగురు సర్వేయర్లను ఎంపిక చేసి వారికి శిక్షణ ఇచ్చారు. డ్రోన్లు విక్రయించిన సంస్థ నిపుణులే సామర్లకోట వచ్చి తొలి విడతగా 94 మందికి వారం రోజులు శిక్షణ ఇచ్చి సరిఫికెట్లు కూడా ఇచ్చారు. డ్రోన్‌ను సర్వేకు సిద్ధం చేయడం (అసెంబ్లింగ్), ఆపరేషన్, సర్వే అయిన తర్వాత డేటాను స్వీకరించడం (క్యాప్చర్ చేయడం), ఆ డేటాను హైదరాబాద్‌లోని సర్వే ఆఫ్ ఇండియాకు పంపించేవరకు మొత్తం బాధ్యత పైలట్‌లదే. సర్వే శాఖ డ్రోన్లతోనే రోజుకు 2,470 ఎకరాలు సర్వే చేస్తున్నారు. తాజాగా మరో 10 డ్రోన్లను సర్వే శాఖ కొనుగోలు చేసింది. వాటిని ఆపరేట్ చేసేందుకు మరో 20 మంది సర్వేయర్లకు బుధవారం నుంచి సామర్లకోటలో శిక్షణ ప్రారంభమయ్యింది. విడాల్ ఏవియేషన్ సంస్థ నిపుణులు ఈ శిక్షణ ఇస్తున్నారు.

సర్వేయర్లు డ్రోన్ ఫ్లై చేయడం గర్వకారణం

ప్రభుత్వ సర్వేయర్లు డ్రోన్ల ద్వారా రీ సర్వేలో భూములు కొలవడం గర్వించదగ్గ విషయం. సర్వే శాఖలో 25 సంవత్సరాలుగా పని చేస్తున్నా. చైన్లు, క్రాస్‌లు పట్టుకుని లాగుతూ సర్వే చేసేవాళ్లం. ఇప్పుడు మా సర్వేయర్లు డ్రోన్ పైలట్లుగా మారి రీ సర్వే చేస్తున్నారు. వారికి అప్పగించిన పనిని సమర్థంగా చేస్తున్నారు.

– డీఎల్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్, సర్వే సెటిల్మెంట్, భూమి రికార్డుల శాఖ

ప్రత్యామ్నాయ భూమి మంచిదే

- వ్యవసాయ విశ్వవిద్యాలయం అడిగితేనే 2015లో ఆ భూమి ఇచ్చాం
- నంద్యాల్లో వైద్య కళాశాల కోసం తీసుకున్న భూమిపై వాదనలు
- హైకోర్టుకు ఏఏజీ పొన్నవోలు నివేదన
- తదుపరి విచారణ నేటికి వాయిదా

సాక్షి, అమరావతి: నంద్యాలలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం (ఆర్‌ఏఆర్‌ఎస్)కు చెందిన 50 ఎకరాల భూమిలో వైద్య కళాశాల ఏర్పాటుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం గురువారం కీలక విషయాలను హైకోర్టు దృష్టికి తీసుకొచ్చింది. వైద్య కళాశాల ఏర్పాటుకోసం తీసుకున్న 50 ఎకరాలకు ప్రత్యామ్నాయంగా మరో 50 ఎకరాలను తంగడంచ గ్రామ పరిధిలో ఉచితంగా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నా, ఆ భూమి విత్తన పరిశోధనకు ఎంత మాత్రం పనికిరాదంటూ పిటిషనర్లు చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదమని రాష్ట్ర ప్రభుత్వం తరపున అదనపు అడ్వొకేట్ జనరల్ (ఏఏజీ) పొన్నవోలు సుధాకర్‌రెడ్డి హైకోర్టుకు నివేదించారు. తంగడంచ గ్రామ పరిధిలో విత్తన పరిశోధన, సాంకేతిక సంస్థ ఏర్పాటుకోసం 500 ఎకరాలు కావాలని స్వయంగా వ్యవసాయ విశ్వవిద్యాలయమే కోరడంతో భూమి కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2015లోనే జీఓ-53 జారీచేసిందని వివరించారు. పిటిషనర్లు చెబుతున్నట్లుగా తంగడంచలోని భూమి విత్తన పరిశోధనకు పనికిరాకుంటే, 500 ఎకరాల భూమిని కేటాయించాలని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఎందుకు కోరుతుందని ఆయన ప్రశ్నించారు. ఆర్‌ఏఆర్‌ఎస్ నుంచి తీసుకున్న 50 ఎకరాల భూమి నంద్యాల నడిబొడ్డులో ఉన్నందున వైద్యకళాశాల నిర్మిస్తే ప్రజలందరికీ సౌకర్యవంతంగా ఉంటుందని ఆయన ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. కోర్టు సమయం ముగియడంతో ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, న్యాయమూర్తి జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజుల ధర్మాసనం తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది.

అనకాపల్లి ఆర్‌ఏఆర్‌ఎస్‌పై పిల్ మూసివేత

అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో వైద్యకళాశాల ఏర్పాటు ప్రతిపాదనను ప్రభుత్వం ఉపసంహరించుకుని, మరోచోట ఏర్పాటు చేస్తుండటంతో ఇక్కడ కళాశాల ఏర్పాటును సవాలు చేస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని హైకోర్టు మూసివేసింది.

ఇంటింటా ఆనందం



శ్రీసత్యసాయి జిల్లా గోరంట్లలో పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ



విజయనగరం జిల్లా మంతినలో కరపత్రాలను అందజేస్తున్న ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే కంబాల



బాపట్ల జిల్లా రేపల్లెలో సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న రాజ్యసభ సభ్యుడు మోపిదేవి

సాక్షి, నెట్‌వర్క్: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా సాగుతోంది. గ్రామాల్లో పర్యటిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులకు ప్రతి ఇంటివద్ద ప్రజలు ఆనందంతో స్వాగతం చెబుతున్నారు. అన్ని జిల్లాల్లోనూ గురువారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. తమ సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న సీఎం వైఎస్ జగన్ వెంటే తామంతా నడుస్తామని ప్రజాప్రతినిధులతో ప్రజలు చెప్పారు.

పేదల ఇళ్లను సకాలంలో పూర్తిచేయండి: మంత్రి రమేష్

సాక్షి, అమరావతి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదల ఇళ్లను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ చెప్పారు. మంత్రి విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్‌తో సమావేశమై ఇళ్ల నిర్మాణాల పురోగతి గురించి తెలుసుకున్నారు. మూడో ఆప్షన్ కింద చేపట్టిన ఇళ్ల నిర్మాణాల పురోగతి బాగుందని, ప్రత్యేకాధికారులు జిల్లాల్లో పర్యటించి అందరినీ సమన్వయపరిచి పనులు చేయిస్తున్నారని అజయ్ జైన్ తెలిపారు. ప్రతి లే అవుట్‌లో ఇటుకల తయారీ యూనిట్లు ఏర్పాటుచేస్తున్నారని, నిర్మాణ పనులకు అవసరమైన యంత్రాలు కూడా అందుబాటులో ఉండేలా చూస్తున్నారని చెప్పారు. విశాఖపట్నంలో కొత్తగా మంజూరైన ఇళ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల కోసం నిర్మిస్తున్న ఇళ్లను సకాలంలో పూర్తిచేయాలని ఆదేశించారు.

డీజీపీ ఉత్తర్వులను మా ముందుంచండి

- ప్రభుత్వ న్యాయవాదికి హైకోర్టు ఆదేశం
- విచారణ నేటికి వాయిదా

సాక్షి, అమరావతి : అమరావతి నుంచి శ్రీకాకుళం జిల్లా వరకు అమరావతి పరిరక్షణ సమితి సభ్యులు చేపట్టిన మహా పాదయాత్రకు అనుమతిపై డీజీపీ ఇచ్చే ఉత్తర్వులను తమ ముందుంచాలని ప్రభుత్వ న్యాయవాదిని ఆదేశించింది. మహా పాదయాత్రకు అనుమతిచ్చేలా పోలీసులను ఆదేశించాలని కోరుతూ అమరావతి పరిరక్షణ సమితి ప్రతినిధులు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్ ఉత్తర్వులు జారీ చేశారు. అమరావతి పరిరక్షణ సమితి కార్యదర్శి గద్దె తిరుపతిరావు, మరొకరు దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై జస్టిస్ రాయ్ గురువారం మరోసారి విచారణ జరిపారు. హోంశాఖ తరపు న్యాయవాది వేలూరి మహేశ్వరరెడ్డి స్పందిస్తూ.. గతంలో పిటిషనర్లు పాదయాత్రలో హైకోర్టు షరతులను ఉల్లంఘించారన్నారు. ఇందుకు వారిపై 60 కేసులు నమోదయ్యాయని తెలిపారు. ప్రస్తుత యాత్రకు అనుమతినిచ్చే విషయంలో డీజీపీ ఇప్పటికే ఆయా జిల్లాల ఎస్పీల నుంచి సమాచారం తెప్పించుకున్నారని, వాటి ఆధారంగా గురువారం నిర్ణయం వెలువరిస్తారని తెలిపారు. అందువల్ల విచారణను వాయిదా వేయాలని కోరారు. డీజీపీ ఉత్తర్వులను తమ ముందుంచాలని న్యాయమూర్తి మానవేంద్రనాథ్ రాయ్ ఆదేశించారు.

కారుణ్య నియామకానికి అతను అర్హుడే

- తండ్రి పెన్షనర్ అయినంతమాత్రాన అనర్హుడని చెప్పడానికి వీల్లేదు
- తల్లిపై ఆధారపడిన కుమారుడు కారుణ్య నియామకానికి అర్హుడే
- న్యాయమూర్తి జస్టిస్ రాజశేఖర్ తీర్పు

సాక్షి, అమరావతి: తండ్రి పింఛను పొందుతున్నారన్న కారణంతో తల్లిపై ఆధారపడి జీవిస్తున్న కుమారుడి కారుణ్య నియామక అభ్యర్థనను అధికారులు తిరస్కరించడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. తల్లి, తండ్రి చట్ట ప్రకారం విడాకులు తీసుకోనందున, కుమారుడు తల్లిపై ఆధారపడి జీవిస్తున్నారని చెప్పడానికి వీల్లేదన్న అధికారుల వాదనను తోసిపుచ్చింది. తల్లిదండ్రులు చట్ట ప్రకారం విడిపోకపోవడాన్ని కారుణ్య నియామక దరఖాస్తును తిరస్కరించడానికి కారణంగా చూపడానికి వీల్లేదంది. కుమారుడి కారుణ్య నియామక దరఖాస్తును తిరస్కరిస్తూ మచిలీపట్నం జిల్లా ప్రజా పరిషత్ (జెడ్పీపీ) సీఈవో ప్రొసీడింగ్స్‌ను రద్దు చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ తర్లాడ రాజశేఖర్ గురువారం తీర్పు వెలువరించారు. కారుణ్య నియామకానికి సునీల్ అర్హుడని తేల్చారు. రెండు నెలల్లో అతని నియామకాన్ని పరిగణనలోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం వడ్లమన్నాడు గ్రామం జెడ్పీహెచ్ స్కూల్ ఉపాధ్యాయురాలు జి.సరోజ కుమారుడు సునీల్ 2021లో దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన న్యాయమూర్తి ఈమేరకు తీర్పు ఇచ్చారు.

పకడ్బందీగా భూసర్వే

శ్రీకాకుళం పాతబస్టాండ్: భూముల రీసర్వే పకడ్బందీగా జరగాలని సీసీఎల్‌ఏ కమిషనర్ సాయిప్రసాద్ కలెక్టర్లను ఆదేశించారు. జగనన్న శాశ్వత భూ హక్కుకు సంబంధించిన భూ రీ సర్వే, మ్యుటేషన్లపై కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటెంప్ట్ కోర్టు కేసులకు సంబంధించి ఎప్పటికప్పుడు కౌంటర్లు అప్‌లోడ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్, జాయింట్ కలెక్టర్ ఎం.విజయ సునీత, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి, సర్వే శాఖ ఏడీ ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

ఎచ్చెర్ల క్యాంపస్: రాష్ట్రంలోని రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయలం పరిధిలో శ్రీకాకుళం, నూజివీడు, ఇడుపులపాయ, ప్రకాశం క్యాంపస్‌లలో మొదటి ఏడాది ప్రవేశాలు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది. ఈ నెల 19 వరకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులు స్వీకరించనున్నారు. బీసీ, ఓసీలు రూ.250, ఎస్సీ, ఎస్టీలు రూ.150 ఫీజు, రూ.25 సర్వీస్ రుసుం చెల్లించాల్సి ఉంటుంది. ఎంపికైన విద్యార్థుల జాబితా ఈ నెల 29న ప్రకటించనున్నారు.

నాణ్యతగా నాడు-నేడు పనులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లాల్లో జూనియర్ కళాశాలలు, పాఠశాలల్లో చేపడుతున్న రెండో విడత నాడు-నేడు పనులు మొదటి దశ కంటే మరింత మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్య ప్రత్యేక ముఖ్యకార్యదర్శి బి.రాజశేఖర్ కలెక్టర్లను ఆదేశించారు. నాడు-నేడు పనులపై జిల్లా కలెక్టర్లు, విద్యాశాఖాధికారులు, సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్తలు, జిల్లా వృత్తి విద్యాశాఖాధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రెండవ దశ నాడు-నేడు పనులు 90 శాతం వరకు ప్రారంభమయ్యాయని, మిగిలిన 10 శాతం పనులు కూడా ఈ వారంలోనే ప్రారంభించి, వచ్చే వారానికి ప్రగతి కనబరచాలన్నారు. కొన్నిచోట్ల కళాశాల ప్రిన్సిపాల్స్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కొనుగోలు చేయని వాటికి చేసినట్లుగా చూపి ప్రభుత్వ నిధులను మళ్లిస్తున్నట్లు సమాచారం అందిందని, అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ మాట్లాడుతూ జిల్లాలో 842 పాఠశాలలకు గాను 8 మినహా అన్నీ గ్రౌండింగ్ అయ్యాయని చెప్పారు. మిగిలినవి త్వరలోనే గ్రౌండింగ్ అవుతాయని తెలిపారు. జిల్లాలో సిమెంట్ కొరత ఉందని, అందుబాటులోకి వచ్చాక పనులు మరింత వేగంగా పూర్తి చేస్తామని చెప్పారు. సమావేశంలో సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త డాక్టర్ ఆర్.జయప్రకాష్, డీఈఓ జి.పగడాలమ్మ, జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

పొదుపు సంఘాలకు గ్రేడింగ్



స్వయం సహాయక సభ్యుల సమావేశం (ఫైల్)

- నిర్వహణ తీరు బట్టి రుణాలు మంజూరు
- జిల్లా వ్యాప్తంగా అమలు
- అంశాల వారీగా సంఘాలకు మార్కులు

గ్రేడ్ల ప్రమాణాలు ఇలా ..	
80 శాతం మార్కులు దాటితే	ఏ-గ్రేడ్
60 నుంచి 80 శాతం	బి-గ్రేడ్
35 నుంచి 60 శాతం	సి- గ్రేడ్
35 శాతం లోపు	డి-గ్రేడ్

జిల్లాలో గ్రేడింగ్ ఇలా	
మొత్తం సంఘాలు	50525
గ్రేడ్-ఏ	28479
మొత్తం గ్రామ సమాఖ్యలు	1081
గ్రేడ్-ఏ	621
మండల సమాఖ్య	30
గ్రేడ్-ఏ	03

నరసన్నపేట: మహిళల స్వయం సమృద్ధి, స్వావలంబనకు రాష్ట్ర ప్రభుత్వం పలు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తోంది. దీనిలో భాగంగా స్వయం సహాయక సంఘాల బలోపేతానికి, సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించింది. మహిళల జీవన ప్రమాణాల పెంపునకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు గ్రేడింగ్ ఇచ్చే కార్యక్రమం ప్రస్తుతం చురుగ్గా సాగుతోంది. ప్రధానంగా 12 అంశాలకు 100 మార్కులు కేటాయించి దాని ఆధారంగా గ్రేడింగ్ ప్రకటిస్తున్నారు. ప్రతి సంఘానికీ, గ్రామ సమాఖ్యకు, మండల సమాఖ్యలకు పనితీరు ఆధారంగా ఏ, బీ, సీ, డీ గ్రేడ్‌లను ఇస్తున్నారు. వీటి ఆధారంగా బ్యాంకు లింకేజీలు, స్త్రీనిధి రుణాలు మంజూరు చేయనున్నారు. మరో పక్క ఆడిటింగ్ ప్రక్రియ ఈ ఏడాది నుంచి పక్కాగా నిర్వహించి లావాదేవీలన్నీ పకడ్బందీగా ఉండేలా డీఆర్‌డీఏ యంత్రాంగం దృష్టి సారిస్తోంది.

మార్కులు కేటాయింపు ఇలా..	
అంశం	మార్కులు
క్రమం తప్పని సమావేశాల నిర్వహణకు	5
సభ్యుల హాజరు	10
క్రమం తప్పని పొదుపునకు	10
పొదుపు పుస్తకాల నిర్వహణకు	7
అప్పు వసూలుకు	8
సీఐఎఫ్ వసూలుకు	5
స్త్రీ నిధి వసూలుకు	10
ఇతర వసూళ్లకు	5
బ్యాంకు రుణాల వాయిదాల చెల్లింపునకు	10
గ్రామ సంఘం రుణ వసూలుకు	10
సంఘం నుంచి బ్యాంకు చెల్లింపులకు	10
మండల సమాఖ్య చెల్లింపునకు	10

గ్రేడింగ్ విధానం బాగుంది..



గ్రేడింగ్ విధానం బాగుంది. సంఘాలు అన్నీ బాగా పనిచేస్తున్నాయి. సభ్యుల్లో కూడా పూర్తి అవగాహన వచ్చింది. ప్రతివిషయాన్ని తెలుసుకుంటున్నారు. రుణం సద్వినియోగం చేసుకుంటున్నారు. గ్రేడింగ్ ఆధారంగా రుణాల పరిమితి ఉండటంతో ప్రతి సంఘం గ్రేడ్-ఏ కోసం పనిచేస్తున్నాయి.

– చింతు శ్రీదేవి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, నరసన్నపేట

సంఘాలు పటిష్టం..



గతంలో సంఘాల నిర్వహణ అధ్వానంగా ఉండేది. ఎవరేం చేస్తున్నారో తెలిసేది కాదు. ఇప్పుడు అన్ని సంఘాలు ఒకటితో మరొకటి పోటీ పడుతున్నాయి. సంఘాలు బలోపేతమవుతున్నాయి. రికవరీలు పెరిగాయి. రుణాలు వాడుకున్న వారి సంఖ్య బాగుంది. మొండి బకాయిలు తగ్గాయి. ప్రస్తుతం జిల్లాలో 56 శాతం సంఘాలు ఏ-గ్రేడ్‌లో ఉన్నాయి. అన్ని సంఘాలను ఏ-గ్రేడ్‌లోనికి తీసుకురావడంమే ధ్యేయం.

– కె.మోహనరావు, డీపీఎం, డీఆర్‌డీఏ

12 నుంచి సర్టిఫికెట్ల పరిశీలన

పార్వతీపురం: ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో గెస్ట్ టీచర్స్ ప్రాతిపదికన (2022-23 విద్యాసంవత్సరానికి) టీజీటీ, పీజీటీగా పనిచేసేందుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ధృవీకరణ పత్రాలను ఈనెల 12,13 తేదీల్లో పరిశీలించనున్నట్లు ఐటీడీఏ పీఓ ఒ.ఆనంద్ గురువారం తెలిపారు.

జోగింపేటలోని స్కూల్‌ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఆ రెండు రోజుల్లో ఉదయం తొమ్మిది గంటల నుంచి పరిశీలన జరగనుందని, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు గమనించాలని ఆయన కోరారు.

డిగ్రీ కళాశాలల నిర్వహణపై దృష్టి

- ప్రమాణాలు పాటించకపోతే అనుమతి నిరాకరణ
- నివేదిక అందజేసిన వర్సిటీ కమిటీ

ఎచ్చెర్ల క్యాంపస్: డిగ్రీ కళాశాలల నిర్వహణపై ఉన్నత విద్యా శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. నిబంధనలు పాటించని, విద్యా ప్రమాణాలు లేని కళాశాలల్లో ప్రవేశాలు నిలిపివేసే అంశాన్ని తీవ్రంగా పరిశీలిస్తోంది. జిల్లాలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం పరిధిలో 15 ప్రభుత్వ, 89 ప్రైవేటు కళాశాలలు ఉన్నాయి. చాలాచోట్ల ప్రమాణాలు లేకుండానే సీట్లు ఎక్కువగా అనుమతి పొంది కళాశాలలు నిర్వహిస్తున్నారు. ఇలాంటివి వర్సిటీ పరిధిలో 18 ఉన్నట్లు ఉన్నత విద్యా మండలి గుర్తించింది. అంబేడ్కర్ వర్సిటీ నిపుణులతో కూడిన నిజనిర్ధారణ కమిటీ రెండుసార్లు ఆయా కళాశాలల్లో తనిఖీలు చేపట్టి ఉన్నత విద్యా మండలికి నివేదిక అందజేసింది. మరోవైపు, ఈ నెల 10లోపు విద్యార్థులు కళాశాలలు ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. అర్హత లేని కళాశాలల ప్రవేశాలు నిలిపివేస్తే కౌన్సెలింగ్ జాబితా నుంచి తొలగిస్తారు. అనంతరం విద్యార్థులు కళాశాల ఎంపికకు అవకాశం ఇవ్వాల్సి ఉంటుంది.

నిబంధనలు తప్పనిసరి..

- నిబంధనల మేరకు డాక్టరేట్ అర్హత ఉన్న వారు ప్రిన్సిపాల్‌గా ఉండాలి.
- అధ్యాపకులకు నెట్, స్లెట్ వంటి అర్హతలు తప్పనిసరి.
- మౌలిక వసతులు, ల్యాబ్‌లు, గ్రంథాలయాలు, మరుగుదొడ్లు, మహిళల నిరీక్షణ గదులు వంటివి పక్కాగా ఉండాలి.
- వెయ్యి సీట్లు ఉన్న కళాశాలలను నాలుగు ఎకరాల్లో నిర్వహించాలి.

భవన నిర్మాణ పనులు వేగవంతం



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జేసీ

శ్రీకాకుళం పాతబస్టాండ్: ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు వేగవంతం చేస్తున్నామని కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ అన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాల కృష్ణ ద్వివేదీ గురువారం పరిశుభ్రత, ప్రాధాన్యత భవనాలు, తదితర అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవనాలు నిర్మించేందుకు సిమెంట్, ఇనుము, తదితర అవసరాల వివరాలు తెలియజేస్తే సరఫరాకు చర్యలు చేపడతామన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున పనులకు ఆటంకం కలుగుతోందని చెప్పారు. ఎస్‌డబ్ల్యూపీసీ, ఉపాధి హామీ పనులకు సంబంధించిన బిల్లులు అప్‌లోడ్ చేస్తామన్నారు. జగనన్న కాలనీలకు నీటి సరఫరా, అంతర్గత రహదారులు, డ్రైనేజీ పనులను ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపడతామని వివరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం.విజయ సునీత, జెడ్పీ సీఈవో వెంకటరామన్, డీపీఓ రవికుమార్, పంచాయతీరాజ్ ఎస్ఈ సత్యనారాయణమూర్తి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

సిక్కోలులో 'డై హార్డ్ ఫ్యాన్' సక్సెస్ మీట్



కేక్ కట్ చేస్తున్న యూనిట్ సభ్యులు

శ్రీకాకుళం అర్బన్: యువ దర్శకుడు, శ్రీకాకుళం నగరానికి చెందిన మాతా అభిరామ్ తన రెండవ చిత్రమైన 'డై హార్డ్ ఫ్యాన్'తో సినీ రంగంలో ఉన్నత స్థాయికి వెళ్తారని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. నగరంలోని కిన్నెర కాంప్లెక్స్ కీర్తన థియేటర్‌లో డై హార్డ్ ఫ్యాన్ చిత్రం గురువారం విడుదలైన సందర్భంగా సక్సెస్ మీట్‌ను నిర్వహించారు. కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ రీజనల్ చైర్మన్ నటుకుల మోహన్, సభ్యులు, సుమిత్ర కళా సమితి ప్రధాన కార్యదర్శి గుత్తు చిన్నారావు, కళింగాంధ్ర యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పైడి నవీన్, కిన్నెర కాంప్లెక్స్ థియేటర్స్ మేనేజర్ ప్రసాదరావు తదితరులు పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. సముద్రంలాంటి సినీ ప్రపంచంలో శ్రీకాకుళం కుర్రోడు మాతా అభిరామ్ యువ దర్శకుడిగా రాణిస్తుండడం గర్వంగా ఉందన్నారు. 'ఈ కథలో పాత్రలు కల్పితం' చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టిన అభిరామ్ తన రెండవ చిత్రం 'డై హార్డ్ ఫ్యాన్' తో అందర్నీ ఆకట్టుకున్నాడని కొనియాడారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు అభిరామ్ సోదరుడు మాతా అవినాష్, సాహో సెలబ్రేషన్స్ నిర్వాహకురాలు శాంతి, సీపాన రమేష్ కుమార్, జల్లు లోకేష్, టి శ్రీను పాల్గొన్నారు.

రేషన్ సరుకుల మాయంపై దర్యాప్తు

- వివరాలు వెల్లడించని పౌరసరఫరాల అధికారులు



కొత్తూరు ఎంఎల్ఎస్ పాయింట్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న ఏఎంలు

కొత్తూరు: కొత్తూరు ఎంఎల్ఎస్ (పౌరసరఫరాల గోదాం) పాయింట్‌లోనీ ఏడాది జూలైలో రూ.1.09 కోట్లు విలువైన బియ్యం, పంచదార, వంటనూనె, పంచదార మాయం కావడంపై సివిల్ సప్లయ్ అధికారులు కొత్తూరు పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. అప్పటి గోదాం ఇన్‌చార్జిని సస్పెండ్ చేయడంతో పాటు వాచ్‌మేన్, కంప్యూటర్ ఆపరేటర్లను విధుల తొలగించారు. తాజాగా గురువారం జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయం నుంచి ముగ్గురు అసిస్టెంట్ మేనేజర్లు (ఏఎం) దామోదర్, సృజన, జ్యోతికుమారి కొత్తూరు వచ్చి విచారణ చేపట్టారు. సరుకుల నిల్వ, రికార్డులను తనిఖీ చేశారు. అయితే వివరాలు చెప్పేందుకు మాత్రం నిరాకరించారు.

క్లుప్తంగా

నీట్‌లో తిరుమల ప్రభంజనం

రాజమహేంద్రవరం రూరల్: 'నీట్' యూజీ ఫలితాల్లో తిరుమల ఐఐటీ అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారని తిరుమల విద్యా సంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జాతీయస్థాయిలో తమ విద్యార్థి సీహెచ్ వినయ్‌చక్రవర్తి 9వ ర్యాంక్ సాధించాడని పేర్కొన్నారు. వివిధ కేటగిరీల్లో 98, 117, 130, 189, 286, 389, 453, 461, 462, 613, 657, 784, 796, 831, 946 ర్యాంకులను తమ విద్యార్థులు సొంతం చేసుకున్నారని తెలిపారు. వెయ్యిలోపు 16 మంది, 5వేలలోపు 72 మంది, 10వేలలోపు 137 మంది, 20వేల లోపు 214 మంది ర్యాంకులు సాధించారని వివరించారు.

ఆదిత్య విద్యార్థుల ప్రతిభ



15వ ర్యాంక్ సాధించిన సాయి వైష్ణవిని అభినందిస్తున్న కృష్ణదీపక్‌రెడ్డి

బాలాజీచెరువు(కాకినాడ సిటీ): 'నీట్'లో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి టాప్ ర్యాంకులు సొంతం చేసుకున్నారని ఆదిత్య విద్యాసంస్థల కార్యదర్శి ఎన్.కృష్ణదీపక్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. తమ విద్యార్థిని సాయి వైష్ణవి ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 15వ ర్యాంక్, బాలికల విభాగంలో ఏపీ, తెలంగాణలో మొదటి ర్యాంక్ సాధించారని తెలిపారు. జీఎస్ సాయితేజ 32వ ర్యాంక్, వి.మణికంఠ స్వామి 571, పి.హరీష్ 815, బి.రిషికుమార్‌రెడ్డి 1,127 ర్యాంకు సొంతం చేసుకున్నారని పేర్కొన్నారు. వెయ్యిలోపు ఐదుగురు, 5వేల లోపు 27మంది, 10వేలలోపు 44 మంది ర్యాంకులు సాధించారని తెలిపారు. కాకినాడతో పాటు విశాఖలో ఈ నెల 12 నుంచి నీట్ లాంగ్ టర్మ్ తరగతులు ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ శేషారెడ్డి, హాస్టల్ డైరెక్టర్ లక్ష్మీరాజ్యం, డైరెక్టర్లు శృతి, సుగుణ, ప్రిన్సిపాల్ మొయిన్ అభినందించారు.

సత్తా చాటిన 'శశి వేలివెన్ను'

ఉండ్రాజవరం: శశి వేలివెన్ను విద్యార్థులు 'నీట్'లో సత్తా చాటారని ఆ విద్యాసంస్థల ఫౌండర్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ, చైర్మన్ బూరుగుపల్లి రవికుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎండీఎస్ కార్తితేజ ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 12వ ర్యాంకు(710 మార్కులు), రాష్ట్రస్థాయిలో ఫస్ట్ ర్యాంకు, బాలుర విభాగంలో ఆలిండియా 8వ ర్యాంకు సాధించారని పేర్కొన్నారు. వివిధ కేటగిరీల్లో ఎం.అంజలిప్రియ ఆలిండియా 89వ ర్యాంకు, ఎస్.భానుతేజరెడ్డి 192, కె.కుందన్ 258, ఎస్.ఆనంద్‌వర్ధన్ 282, ఎస్.నవీన్ కృష్ణన్ 319, ఎం.మోనిశ్రీ 485, కె.నిసిజాయ్ 501వ ర్యాంకు సొంతం చేసుకున్నారని తెలిపారు. వెయ్యిలోపు 13 ర్యాంకులు, 2వేలలోపు 24, 3వేలలోపు 33, 4వేలలోపు 44, 5వేలలోపు 50 ర్యాంకులు సాధించారని వివరించారు. విద్యార్థులను, అధ్యాపకులను శశి వైస్ చైర్మన్ బూరుగుపల్లి లక్ష్మీసుప్రియ అభినందించారు.

శ్రీ భవిష్య విజయకేతనం



కోనా ధరణి



శ్రీధర్‌రెడ్డి

పెనమలూరు: 'నీట్'లో అత్యుత్తమ ర్యాంకులు సొంతం చేసుకొని శ్రీ భవిష్య విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. కృష్ణా జిల్లా కానూరులో శ్రీ భవిష్య డైరెక్టర్లు గురువారం మీడియాతో మాట్లాడారు. కోనా ధరణి 720కి 647 మార్కులు, వైఆర్ శ్రీధర్‌రెడ్డి 640 మార్కులు సాధించారని చెప్పారు. 18 మంది 600కు పైగా మార్కులు, 86 మంది 550కి పైగా, 185 మంది 500కు పైగా, 236 మంది 480కు పైగా, 317 మంది 450కు పైగా మార్కులు సాధించారని తెలిపారు. అనంతరం విద్యార్థులు, వారి తల్లిదండ్రులను శ్రీ భవిష్య డైరెక్టర్లు ఎం.నాగేశ్వరరావు, జి.వెంకట్రావు, డి.రామమూర్తి, ఎం.రామారావు, లక్ష్మీనారాయణ, టి.సతీశ్, కె.కిశోర్‌బాబు, జి.రాజేశ్వరరావు, మూర్తి, పి.సతీష్, ఎం.శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు.

భాష్యం విద్యార్థుల హవా



నీట్ ర్యాంకర్లతో భాష్యం రామకృష్ణ

గుంటూరు ఎడ్యుకేషన్: నీట్ ఫలితాల్లో భాష్యం మెడెక్స్ కాలేజీ విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులతో ప్రభంజనం సృష్టించారని భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ చెప్పారు. గురువారం గుంటూరులోని భాష్యం కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తమ విద్యార్థి కె.ఆదర్శ్ ఆలిండియా 7వ ర్యాంకు, ఎ.హిందు 33, వి.దినేష్ కార్తీక్‌రెడ్డి 46, జి.నేహశ్రీ 52, కె.ఆశిష్ 80, ఎస్‌కే సానియా 94వ ర్యాంకు సాధించారని చెప్పారు. 25 మంది విద్యార్థులు 600కు పైగా మార్కులు సాధించారని వివరించారు. 5వేల లోపు ర్యాంకులను 45 మంది సొంతం చేసుకున్నారని తెలిపారు. అద్భుతమైన ఫలితాలకు భాష్యం ఎయిమ్స్ ఫౌండేషన్ కరిక్యులమే కారణమన్నారు. అనంతరం విద్యార్థులను, అధ్యాపకులను ఆయన అభినందించారు.

గెస్ట్ ఫ్యాకల్టీకి తీపి కబురు

- వేతనాలూ విడుదల చేసిన ప్రభుత్వం
- 1,074 మంది లెక్చరర్లకు లబ్ధి
- టీడీపీ హయాంలో 3 నుంచి 5 నెలలే రెన్యువల్
- గంటల ప్రాతిపదికన పీరియడ్‌కు రూ.150 మాత్రమే
- ఎక్యుములేషన్ ఫండ్ లేక 87 కాలేజీల లెక్చరర్లకు మూడేళ్లుగా అందని వేతనాలు
- సీఎం జగన్ దృష్టికి వెళ్లడంతో సమస్యకు పరిష్కారం
- సీఎంకు కృతజ్ఞతలు చెబుతున్న గెస్ట్ ఫ్యాకల్టీలు

జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న వారికి 10 నెలలు రెన్యువల్



సాక్షి ప్రతినిధి, విజయవాడ: రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 8 ఏళ్లుగా పని చేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీకి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. మొత్తం 1,074 మంది గెస్ట్ ఫ్యాకల్టీలకు 2022–23 సంవత్సరానికి 10 నెలలు రెన్యువల్ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ జీవో నంబరు 147 విడుదల చేసింది. వీరికి గత టీడీపీ ప్రభుత్వం నుంచి ప్రతి విద్యా సంవత్సరంలో కేవలం 3 నుంచి 5 నెలలకు గంటల ప్రాతిపదికన పీరియడ్‌కు రూ.150 చొప్పున ఇచ్చేవారు. నెలకు గరిష్టంగా రూ.10,000 మాత్రమే ఇచ్చేవారు. అదీ.. కళాశాల ఎక్యుములేషన్ ఫండ్ ఆధారంగా వేతనం చెల్లించేలా ప్రొసీడింగ్స్ ఇచ్చేవారు. ఎక్యుములేషన్ ఫండ్ లేని కారణంతో 2017–18, 2018–19, 2019–2020 సంవత్సరాలకు మూడేళ్ల పాటు 87 కళాశాలల్లో లెక్చరర్లు వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వీరి కష్టాలకు చెక్ పెడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రెన్యువల్ కాలాన్ని పెంచడంతోపాటు ఎక్యుములేషన్ ఫండ్‌తో సంబంధం లేకుండా వేతనాలనూ విడుదల చేసింది.

సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన గెస్ట్ ఫ్యాకల్టీ

ప్రభుత్వ నిర్ణయం పట్ల రాష్ట్రంలోని గెస్ట్ ఫ్యాకల్టీలు హర్షం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తమ కష్టాలను సానుకూలంగా విని సహకరించిన విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు ధన్యవాదాలు తెలిపారు.

మాకు న్యాయం జరిగింది...



ప్రభుత్వం గెస్ట్ ఫ్యాకల్టీల సమస్యలను గుర్తించి 10 నెలల రెన్యువల్ విడుదల చేసినందుకు చాలా ఆనందంగా ఉంది. సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాలనలో మాకు న్యాయం జరిగింది. ముఖ్యమంత్రికి, విద్యా శాఖ మంత్రికి మా గెస్ట్ ఫ్యాకల్టీ సభ్యులందరి తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నాం.
– రాజేష్ పట్నా, గెస్ట్ ఫ్యాకల్టీ (ఫిజిక్స్), నందిగాం ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీకాకుళం జిల్లా

సంతోషంగా ఉంది



ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న మాకు ప్రభుత్వం రెన్యువల్ ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది. విద్యా శాఖ మంత్రి దృష్టికి మా సమస్యలు తీసుకువెళ్లినప్పుడు ఆయన సానుకూలంగా స్పందించారు. మా విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి రెన్యువల్ చేయించారు.
– పట్నాన శ్రీనివాసరావు, గెస్ట్ ఫ్యాకల్టీ, కామర్స్, ప్ర.జూ. కళాశాల, జి.సిగడాం

శ్రీచైతన్యకు ర్యాంకుల పంట

మాదాపూర్: నీట్ –2022 పరీక్ష ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యాసంస్థలకు ర్యాంకుల పంట పండింది. ఆలిండియా 2,3 ర్యాంకులతో పాటు ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 5,7,8 ర్యాంకులు ఒక్క శ్రీచైతన్యవే అని శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్, ఇన్ఫినిటీ లెర్న్‌ఫౌండర్ డైరెక్టర్ సుష్మ తెలిపారు. తెలుగు రాష్ట్రాలలో టాప్ 10లోపు ఆలిండియా ఓపెన్ కేటగిరీ ర్యాంకులు శ్రీ చైతన్యకు తప్ప మరి ఏ ఇతర విద్యా సంస్థలకు రాలేదన్నారు. ఆలిండియా 2వ ర్యాంకు జాదవ్ వరద్ వైభవ్, ఆలిండియా 3వ ర్యాంకు గుల్ల హర్షవర్ధన్ నాయుడికి, ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 5వ ర్యాంకు సాధించినట్టు తెలిపారు. 10లోపు 14 ర్యాంకులు, 100 లోపు 69 ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా గురువారం ర్యాంకులు సాధించిన వారికి పురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

'టాప్' లేపిన నారాయణ

సాక్షి, హైదరాబాద్: నీట్ –2022 ఓపెన్ కేటగిరీలో నారాయణ విద్యాసంస్థలు టాప్ ర్యాంకులను సాధించారు. అఖిలభారత ఓపెన్ కేటగిరీలో నారాయణ విద్యార్థిని తనిష్క్ ఓపెన్ కేటగిరీలో ఆలిండియా ఫస్ట్ ర్యాంకు సాధించింది. ఆలిండియా ఫస్ట్ ర్యాంకుతోపాటుగా ఆలిండియా అన్ని కేటగిరీల్లో 1, 1, 1, 2, 2, 9 వంటి 10లోపు ఆరు ర్యాంకులను, 100లోపు 1, 1, 1, 2, 2, 9, 16, 16,18, 22, 24, 27, 31, 32, 36, 37, 38, 44, 51, 53, 62, 62, 73, 75, 75, 89, 91, 98, 100 మొత్తం 29 ర్యాంకులను, 1,000లోపు 324 ర్యాంకులను సాధించి సరికొత్త రికార్డు నెలకొల్పి ఆలిండియా అగ్రగామిగా నిలిచింది. ఈ సందర్భంగా నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్ పి.శరణి నారాయణ, డాక్టర్ పి.సింధూర నారాయణ గురువారం ర్యాంకులు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి అభినందనలు తెలియజేశారు.

గోసలైట్స్ విజయదుందుభి

పెనమలూరు: నీట్ యూజీలో తమ విద్యార్థులు సంచలన ఫలితాలు సాధించారని శ్రీగోసలైట్స్ మెడికల్ అకాడమీ చైర్మన్ నరేంద్రబాబు తెలిపారు. కృష్ణా జిల్లా పోరంకిలో ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు. 26 మంది విద్యార్థులు వెయ్యిలోపు ఆలిండియా ర్యాంకులు సాధించారని చెప్పారు. 21 మంది విద్యార్థులు 650కి పైగా మార్కులు, 118 మంది 600కు పైగా మార్కులు సాధించారని పేర్కొన్నారు. దాదాపు వెయ్యి మంది విద్యార్థులకు మెడికల్ సీట్లు వస్తాయని తెలిపారు. గతేడాది తమ విద్యార్థులు 724 మెడికల్ సీట్లు సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపకులను అభినందించారు.

నీట్‌లో ఎస్‌ఆర్ జయభేరి

హన్మకొండ చౌరస్తా: నీట్–2022 ఫలితాల్లో ఎస్‌ఆర్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులతో ప్రభంజనం సృష్టించారు. ఎస్.అక్షిత్ 676/720, సాయిప్రియ 635/720, ఎన్.సిరి 633/720 మార్కులతో జాతీయ స్థాయిలో విజయకేతనం ఎగురవేశారని ఎస్‌ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి తెలిపారు. మహ్మద్ సానోబార్, రాయరాకుల సుమిత్, బి.సందీప్, పి.ఈశ్వర్‌రెడ్డిలతో పాటు రాష్ట్రంలోని తమ విద్యార్థులు 180 మందికి పైగా మెడిసిన్‌లో సీట్లు సాధించే ర్యాంకులు సంపాదించినట్లు చెప్పారు. భవిష్యత్‌లో మరింత అత్యుత్తమ ర్యాంకులు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దుతామని చైర్మన్ వరదారెడ్డితోపాటు డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

తొలి విడత కౌన్సెలింగ్‌కు 1.18 లక్షల సీట్లు

ఇంజనీరింగ్, ఫార్మసీ సీట్లను ఖరారు చేసిన ప్రభుత్వం

- యూనివర్సిటీ కాలేజీలు 20.. ప్రైవేటు కాలేజీలు 183
- వర్సిటీల అఫిలియేషన్, ప్రమాణాలు లేని కాలేజీలకు నో ఎంట్రీ
- ఎస్‌ఆర్‌ఎం, విట్, సెంచురియన్ వర్సిటీలలోనూ సీట్లు
- మోహన్‌బాబు వర్సిటీ, అపోలో వర్సిటీ సీట్లపై త్వరలో ఉత్తర్వులు
- త్వరలో వెబ్ ఆప్షన్లు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో 2022–23 విద్యా సంవత్సరానికి తొలి విడత ఈఏపీసెట్ కౌన్సెలింగ్‌కు 203 ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీల్లో 1,18,654 సీట్లను ప్రభుత్వం ఖరారు చేసింది. ఈమేరకు రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు జీవో 130 విడుదల చేశారు. రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల ఆధ్వర్యంలోని 20 ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీలు, 183 ప్రైవేటు అన్ ఎయిడెడ్ ఇంజనీరింగ్ కాలేజీలను ప్రభుత్వం తొలి విడత కౌన్సెలింగ్‌కి అనుమతించింది. యూనివర్సిటీల పరిధిలోని కాలేజీల్లో 5,875 సీట్లు ఉన్నాయి. వీటిలో 840 సెల్ఫ్ ఫైనాన్సు సీట్లు. ప్రైవేటు కాలేజీల్లో 1,12,779 సీట్లు ఉన్నాయి. తొలి విడత అనుమతించిన సీట్లలో అత్యధిక శాతం కంప్యూటర్ సైన్సు విభాగంలోనే ఉన్నాయి. తదుపరి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో ఉన్నాయి. కొన్ని కాలేజీల్లో నిర్ణీత ప్రమాణాలు ఉన్నాయో లేదో యూనివర్సిటీలు తనిఖీ చేసి అఫిలియేషన్ మంజూరు చేయాల్సి ఉంది. యూనివర్సిటీలకు ఫీజులు బకాయి ఉండడంతో 37 కాలేజీలకు ప్రస్తుత కౌన్సెలింగ్‌కు అనుమతి లభించలేదు. వీటికి కూడా అనుమతులు వస్తే సీట్ల సంఖ్య పెరుగుతుంది. కొన్ని ప్రైవేటు వర్సిటీల్లోని ఇంజనీరింగ్ సీట్లలో 35 శాతం కోటాను కన్వీనర్ ద్వారా భర్తీ చేయనున్నారు. తొలి విడతలో ఎస్‌ఆర్‌ఎం, విట్–అమరావతి, సెంచురియన్ వర్సిటీలలోని సీట్లు మెరిట్ విద్యార్థులకు దక్కనున్నాయి. అలాగే మోహన్‌బాబు వర్సిటీ, అపోలో వర్సిటీల సీట్లపై త్వరలో ఉత్తర్వులు వస్తాయని అధికారవర్గాలు పేర్కొన్నాయి.

వెబ్ ఆప్షన్ల ప్రక్రియకు త్వరలో శ్రీకారం

ఈ ఏడాది ఈఏపీసెట్‌కు 1,94,752 మంది హాజరు కాగా, 1,73,572 మంది అర్హత సాధించారు. ఇటీవల ఇంటర్మీడియెట్ అర్హత మార్కులకు సంబంధించి ప్రభుత్వం కొన్ని సడలింపులు ఇవ్వడంతో వీరి సంఖ్య మరికొంత పెరుగుతోంది. వాస్తవానికి తొలి విడత అడ్మిషన్ల ప్రక్రియ గత నెలలోనే ప్రారంభం కావాల్సి ఉంది. ఈ నెల 6న సీట్లు కేటాయించవలసి ఉంది. అయితే, ఇంటర్మీడియెట్ అడ్వాన్సు సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి అవకాశం కల్పించేందుకు వెబ్ ఆప్షన్లను వాయిదా వేసి, ఫీజు చెల్లింపు, రిజిస్ట్రేషన్లు, ధ్రువపత్రాల పరిశీలన షెడ్యూల్‌ను ఈ నెల 5వ తేదీ వరకు పొడిగించారు. ప్రస్తుతం కాలేజీలు, సీట్లు ఖరారు కావడంతో వెబ్ ఆప్షన్ల ప్రక్రియ, సీట్ల కేటాయింపు, కాలేజీల్లో రిపోర్టింగ్, తరగతుల ప్రారంభానికి సంబంధించి సవరించిన తేదీలను అడ్మిషన్ల కమిటీ త్వరలో ప్రకటించనుంది.

ప్రమాణాలు లేని కాలేజీలకు కోత

రాష్ట్రంలోని మొత్తం 375 ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీలకు 2022–23 విద్యా సంవత్సరానికి ఏఐసీటీఈ అనుమతులు మంజూరు చేసింది. వీటిలో 1,50,837 సీట్లు ఉన్నాయి. ఏఐసీటీఈ నిబంధనల మేరకు ఆ కాలేజీల్లో మౌలిక సదుపాయాలు, బోధన, సిబ్బంది ఉండడంతోపాటు నిర్ణీత ఫీజులను పూర్తిగా చెల్లించారా.. లేదా.. అన్నది పరిశీలించిన తర్వాతే వాటికి యూనివర్సిటీలు అఫిలియేషన్ ఇస్తాయి. అఫిలియేషన్ ఉన్న కాలేజీలకు మాత్రమే ప్రభుత్వం కౌన్సెలింగ్‌కు అనుమతిస్తుంది. వీటిలో ఫీజులు చెల్లించకపోవడం, నిర్ణీత ప్రమాణాలు లేకపోవడంతో 203 కాలేజీలకు మాత్రమే తొలివిడత కౌన్సెలింగ్‌కు అవకాశం దక్కింది. మిగతా కాలేజీలకు కౌన్సెలింగ్‌కు అనుమతించలేదు.

నీట్ ఏ ర్యాంక్.. ఎక్కడ సీట్..?

▶ మొదటి పేజీ తరువాయి

నీట్‌లో క్వాలిఫై అయ్యారు. ఈ లెక్కన నీట్–2021తో పోలిస్తే 2022లో రాష్ట్రంలో 16.11 శాతం మంది అధికంగా అర్హత సాధించారు. జాతీయ స్థాయిలో 59.27 శాతం మంది మాత్రమే అర్హత సాధించగా రాష్ట్రంలో అంతకు మించి అర్హత పొందడం విశేషం.

20 శాతం పెరుగుదల

దేశవ్యాప్తంగా వైద్య విద్యకు ఏటా క్రేజ్ పెరుగుతోంది. 2019తో పోలిస్తే దేశవ్యాప్తంగా నీట్ రాసిన వారి సంఖ్య 2022 నాటికి 20 శాతం మేర పెరిగింది. 2019లో దేశవ్యాప్తంగా 14,10,755 మంది నీట్ రాయగా, ఈ ఏడాది 17,64,571 మంది పరీక్ష రాశారు. ఇక రాష్ట్రం విషయానికి వస్తే 2021తో పోలిస్తే 2022లో నీట్ రాసిన విద్యార్థుల సంఖ్య 11.61 శాతం మేర పెరిగింది. మరోవైపు వైద్య విద్యను అభ్యసించాలనుకునే వారిలో అమ్మాయిలే ఎక్కువ మంది ఉంటున్నారు. గతేడాది దేశవ్యాప్తంగా 6.18 లక్షల మంది అబ్బాయిలు, 8.63 లక్షల మంది అమ్మాయిలు పరీక్ష రాశారు. ఈ ఏడాది 7.63 లక్షల మంది అబ్బాయిలు, 10 లక్షల మందికి పైగా అమ్మాయిలు పరీక్షకు హాజరయ్యారు.

ఆంధ్రా వైద్య కళాశాలలో ఇలా..



సాధారణంగా రాష్ట్రంలో వైద్య విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థుల మొదటి చాయిస్ విశాఖపట్నంలోని ఆంధ్రా వైద్య కళాశాలకే ఉంటుంది. ఈ క్రమంలో అక్కడ 2021–22లో ఎస్టీ కేటగిరీలో 472 స్కోర్‌తో 1,10,270 ర్యాంక్ సాధించిన విద్యార్థికి చివరి సీటు వచ్చింది. ఎస్సీల్లో 79,876 ర్యాంక్ వరకు, బీసీ కేటగిరీల్లో 32,693 ర్యాంక్ వరకు, ఓసీల్లో 15,824 ర్యాంక్ వరకు, ఈడబ్ల్యూఎస్‌లో 20,137 ర్యాంక్ వరకు చివరి సీట్లు వచ్చాయి. మరోవైపు డెంటల్ కోర్సులకు సంబంధించి విజయవాడ ప్రభుత్వ డెంటల్ కళాశాలలో ఓసీ కేటగిరీలో 86,787 ర్యాంక్ వరకు, బీసీ కేటగిరీలో 1,38,271 ర్యాంక్ వరకు, ఎస్సీ కేటగిరీలో 1,65,600 ర్యాంక్ వరకు, ఎస్టీ కేటగిరీలో 2,09,406 ర్యాంక్‌కు చివరి సీటు వచ్చింది.

2021-22లో ఏ కేటగిరీ వారికి ఏ ర్యాంక్ వరకు ఎంబీబీఎస్ సీట్లు వచ్చాయంటే..

ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలో..

కేటగిరీ	కటాఫ్ ర్యాంక్	నీట్ స్కోర్
ఓసీ	62,712	527
బీసీ-ఎ	1,07,379	475
బీసీ-బి	1,00,121	483
బీసీ-సి	99,754	483
బీసీ-డి	80,087	505
బీసీ-ఈ	1,37,914	446
ఈడబ్ల్యూఎస్	36,785	565
మైనారిటీ	1,68,728	419
ఎస్సీ	1,38,996	445
ఎస్టీ	2,02,445	392

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ పరిధిలో..

కేటగిరి	కటాఫ్ ర్యాంక్	నీట్ స్కోర్
ఓసీ	62,504	527
బీసీ-ఎ	1,15,275	467
బీసీ-బి	99,753	483
బీసీ-సి	1,34,164	449
బీసీ-డి	95,125	488
బీసీ-ఈ	1,00,882	482
ఈడబ్ల్యూఎస్	56,618	535
మైనార్టీ	1,27,628	455
ఎస్సీ	1,51,602	433
ఎస్టీ	1,64,696	422

భారతీయ విద్యార్థులకు.. రికార్డు స్థాయిలో యూఎస్ వీసాలు

- ఈ ఏడాది 82 వేలు జారీ
- అమెరికాలో వీసాల్లో 20 శాతం మన విద్యార్థులకే

సాక్షి, అమరావతి: భారతీయ విద్యార్థులకు అమెరికా ఈ ఏడాది రికార్డుస్థాయిలో వీసాలు జారీచేసింది. ఉన్నత విద్య కోసం 2022లో ఏకంగా 82వేల మందికి వీసాలు జారీచేయడం విశేషం. ఈ స్థాయిలో భారతీయులకు వీసాలు జారీచేయడం ఇదే మొదటిసారి. అలాగే, 2022లో విదేశీ విద్యార్థులకు అమెరికా జారీచేసిన వీసాల్లో భారతీయులదే అగ్రస్థానమని అమెరికా కాన్సులేట్ గురువారం ఓ ప్రకటనలో తెలిపింది. మొత్తం విద్యార్థి వీసాల్లో 20 శాతం భారతీయులవే ఉండటం ప్రాధాన్యం సంతరించుకుంది. ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయంతోపాటు కోల్‌కతా, ముంబై, చెన్నై, హైదరాబాద్‌ల్లోని కాన్సులేట్ కార్యాలయాలు ఈ ఏడాది మే నుంచి ఆగస్టులో వీలైనంత వరకు విద్యార్థులకు వీసాలు జారీచేసేందుకు ప్రయత్నించాయి. కాగా, గత దశాబ్ద కాలంగా భారతీయ విద్యార్థులకే అత్యధికంగా వీసాలు అమెరికా జారీచేస్తోంది. కోవిడ్ వ్యాప్తితో ఒక్క 2020లోనే కేవలం 15వేల మందికే జారీచేసింది. కోవిడ్ నియంత్రణలోకి రావడంతో 2021లో 55వేల మందికి ఇచ్చింది. ఈ ఏడాది 82 వేల వీసాలు జారీ చేయడం విశేషం. ఓపెన్ డోర్స్ సంస్థ నివేదిక ప్రకారం 2020–21 విద్యా సంవత్సరంలో అమెరికాలో 1,67,582 మంది భారతీయ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. మరోవైపు 'ఈ ఏడాది రికార్డుస్థాయిలో 82 వేల వీసాలు జారీచేయడం భారతీయ విద్యార్థులు అమెరికన్ విద్యకు ఇస్తున్న ప్రాధాన్యతకు చిహ్నం' అని ఛార్జ్ డి అఫైర్స్ పాట్రీషియా లాసినా తెలిపారు. 'అమెరికా దౌత్య వ్యవహారాల్లో భారతీయ విద్యార్థుల భాగస్వామ్యం చాలా ఎక్కువ' అని మినిస్టర్ కౌన్సిలర్ డాన్ హెఫ్లిన్ అన్నారు.

ఎస్టీ కాంపొనెంట్ నిధులను సకాలంలో ఖర్చుచేయాలి

ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర



సాక్షి, అమరావతి: గిరిజనుల సంక్షేమాన్ని, అభివృద్ధిని కాంక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన రూ.6,144.90 కోట్ల ఎస్టీ కాంపొనెంట్ నిధులను సకాలంలో ఖర్చుచేసి గిరిజనులకు లబ్ధి చేకూర్చాలని ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర అధికారులను ఆదేశించారు. ఎస్టీ కాంపొనెంట్ నోడల్ ఏజెన్సీ 26వ సమావేశం గురువారం సచివాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన రాజన్నదొర నిధుల వినియోగం, వాటితో చేపట్టిన పనుల ప్రగతిని సమీక్షించారు. ప్రాంతాల వారీగా ప్రాధాన్యత క్రమంలో భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులపై అధికారులకు సూచనలు చేశారు. రాష్ట్రంలో గిరిజనుల సంక్షేమానికి, అభివృద్ధికి, గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తమ ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.6,144.90 కోట్ల ఎస్టీ కాంపొనెంట్ నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఇందులో రూ.6,044.90 కోట్లను అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు, రూ.100 కోట్లను గిరిజనుల జీవనోపాధికి ప్రత్యేక ప్రాజెక్టుల అమలుకు కేటాయించినట్లు చెప్పారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు. గిరిజనుల జీవనోపాధి, గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, ఇతర మౌలిక వసతుల కోసం ఇప్పటికే పలు అనుమతులు ఇచ్చామని చెప్పారు. ఏ దశలోనూ నిర్లక్ష్యం చేయవద్దని, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి కాంతీలాల్ దండే, సంచాలకులు ఎం.జాహ్నవి, ట్రైకార్ ఎండీ రవీంద్రబాబు, ఐటీడీఏల పీవోలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు రిజర్వేషన్లు పెంచి మానవత్వం చూపిన సీఎం

సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో దివ్యాంగులకు రిజర్వేషన్లను మూడు నుంచి నాలుగు శాతానికి పెంచి మానవత్వం చూపారని అఖిల భారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. దివ్యాంగులకు రిజర్వేషన్లు పెంచాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో త్వరలో వందలాదిమంది దివ్యాంగులతో సీఎం వైఎస్ జగన్‌ను కలిసి కృతజ్ఞతలు చెబుతామని తెలిపారు. సీఎం నిర్ణయం పట్ల రాష్ట్రంలోని సుమారు పదిలక్షల మంది దివ్యాంగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

కాణిపాకం వినాయకుడికి టీటీడీ పట్టు వస్త్రాలు



వినాయకుడికి పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న టీటీడీ ఈవో ధర్మారెడ్డి దంపతులు, చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సతీమణి స్వర్ణమ్మ తదితరులు

కాణిపాకం(యాదమరి): కాణిపాకం శ్రీవినాయక స్వామికి టీటీడీ తరఫున ఈవో ధర్మారెడ్డి దంపతులు గురువారం పట్టు వస్త్రాలు సమర్పించారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో స్వామి వారి తిరుకళ్యాణం రోజు తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. ఉదయం తిరుమల నుంచి టీటీడీ ఈవో ధర్మారెడ్డి దంపతులు, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సతీమణి స్వర్ణమ్మ స్వామికి పట్టు వస్త్రాలు తీసుకురాగా, వారికి కాణిపాకం ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పట్టు వస్త్రాలను స్వామి వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వాద మండపంలో స్వామివారి చిత్రపటం తీర్థ ప్రసాదాలను అందించారు. టీటీడీ ఈవో వెంట టీటీడీ పార్‌పత్తేదార్ ఉమామహేశ్వర్‌రెడ్డి ఉన్నారు. కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, ఆలయ ఏఈవో విద్యాసాగర్‌రెడ్డి, సూపరింటెండెంట్ కోదండపాణి ఉన్నారు.

నీట్‌లో సత్తా చాటిన ఎస్సీ గురుకులాలు

- నీట్‌లో అర్హత సాధించిన 85 మంది
- వీరిలో 27 మందికి ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్లు వచ్చే చాన్స్
- మంత్రి మేరుగు నాగార్జున వెల్లడి

సాక్షి, అమరావతి: నీట్‌లో ఎస్సీ గురుకులాల విద్యార్థులు సత్తా చాటారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ఈడ్పుగల్లు (కృష్ణా జిల్లా), అడవి తక్కెళ్ళపాడు (గుంటూరు జిల్లా), చిన్నటేకూరు (కర్నూలు జిల్లా)ల్లోని ఎస్సీ గురుకులాల్లో నీట్ కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలు నిర్వహించామన్నారు. ఈ మూడు కేంద్రాల నుంచి 111 మంది విద్యార్థులు నీట్‌కు హాజరయ్యారని.. వారిలో 85 మంది అర్హత సాధించారని వివరించారు. 27 మంది విద్యార్థులు ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్లను సాధించే అవకాశం ఉందన్నారు. వీటిలో చిన్నటేకూరు కేంద్రం విద్యార్థులు 9 ఎంబీబీఎస్, 9 డెంటల్ సీట్లను సాధించే అవకాశం ఉందని తెలిపారు. అలాగే ఈడ్పుగల్లు కేంద్రం విద్యార్థులు 7 సీట్లను, అడవితక్కెళ్లపాడు విద్యార్థులు రెండు సీట్లు సాధించే వీలు ఉందని పేర్కొన్నారు. నీట్‌లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులు, సహకరించిన ఉపాధ్యాయులు, అధికారులను మంత్రి అభినందించారు.

రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటే చరిత్రహీనులవుతారు

- ప్రభుత్వంపై విషం చిమ్మడమే టీడీపీ, ఎల్లో మీడియా లక్ష్యం
- అసత్య కథనాలపై మున్సిపల్ శాఖ మంత్రి సురేష్ ఆగ్రహం



సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం మేలు చేస్తుంటే ఓర్వలేని చంద్రబాబు, వంతపాడే ఎల్లో మీడియా దుష్ప్రచారానికి దిగుతున్నట్లు పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మండిపడ్డారు. రాజధాని ప్రాంతంలో నిరుపేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలనుకోవడం ద్రోహమన్నట్టు ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలు, టీవీ 5 చానల్ చంద్రబాబుతో కలిసి విషప్రచారానికి తెరతీశాయని విమర్శించారు. 'దొడ్డి దారిన సీఆర్డీఏ చట్టం, రాజధానికి ద్రోహం' అంటూ ఆంధ్రజ్యోతి, ఈనాడులో వచ్చిన కథనాలను ఆయన గురువారం ఒక ప్రకటనలో ఖండించారు. తాము రాజధానికి ఏవిధంగా ద్రోహం చేస్తున్నామో చర్చకురావాలని మంత్రి సవాలు విసిరారు. అధికారం కోల్పోయామన్న అక్కసుతో టీడీపీ ముఖ్య నాయకులు దిగజారి ప్రవర్తిస్తున్నారని, వారు తల్లకిందులుగా తపస్సు చేసినా తమ ప్రభుత్వం చేస్తున్న రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోలేరని పేర్కొన్నారు. టీడీపీ నాయకులకు ప్రజలు బుద్ధిచెప్పినా పద్ధతి మార్చుకోకుండా దిగజారి ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. అబద్ధాలను వండివార్చి ఎల్లో మీడియాలో ప్రచురించినంత మాత్రాన ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధిని, ప్రజాసంక్షేమాన్ని అడ్డుకుంటే చరిత్రహీనులుగా మిగిలిపోతారని గుర్తుంచుకోవాలని తెలిపారు. అభివృద్ధి వికేంద్రీకరణ తమ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. 'మీరు పెట్టిన ల్యాండ్ లిటిగేషన్స్ వల్ల అభివృద్ధి నిలిచిపోయిందన్నది వాస్తవం కాదా..' అని ఎల్లో మీడియాను, టీడీపీ నేతలను ప్రశ్నించారు. టీడీపీ సృష్టిస్తున్న అభివృద్ధి ఆటంకాలను అధిగమిస్తూ అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామని, అందుకోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిబద్ధతతో కృషిచేస్తున్నారని తెలిపారు. రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు ప్రతి సంవత్సరం కౌలు చెల్లిస్తున్నామని, తమ ప్రభుత్వ హయాంలో ఇప్పటిదాకా దాదాపు రూ.750 కోట్లు చెల్లించామని వివరించారు. భూములిచ్చిన రైతులకు క్రమం తప్పకుండా కౌలు ఇవ్వడం కూడా ద్రోహమేనా అని నిలదీశారు. ఇవన్నీ దాస్తే దాగేవికాదని, టీడీపీ అబద్ధాలను సృష్టించి ఎల్లో మీడియాలో ఎంతగా ప్రచారం చేసినా అవి వాస్తవాలు కాలేవని ఆయన పేర్కొన్నారు.

క్లుప్తంగా

టెన్త్ పబ్లిక్ పరీక్షలపై బ్లూప్రింట్ విడుదల

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల విధానంలో ప్రభుత్వం మార్పులు చేసిన నేపథ్యంలో అందుకనుగుణంగా బ్లూప్రింట్‌ను విడుదల చేసినట్లు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ దేవానందరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గతేడాది పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో 11 పేపర్లకు బదులు 6 పేపర్లలోనే పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. 2022–23 విద్యా సంవత్సరం నుంచి కూడా ఇదే విధానాన్ని అమలు చేయనున్నారు. ఇందుకు సంబంధించి ఆగస్టు 22న ప్రభుత్వం జీవో 136ను విడుదల చేసింది. ఆరు పేపర్ల విధానానికి అనుగుణంగా మోడల్ పేపర్లు, బ్లూప్రింట్, క్వశ్చన్ పేపర్లవారీగా వెయిటేజీలను www.bse.ap.gov.in లో ఉంచినట్లు దేవానందరెడ్డి వెల్లడించారు.

17న మెగా బ్లడ్ డొనేషన్ డ్రైవ్

సాక్షి, అమరావతి: దేశవ్యాప్తంగా 17న మెగా బ్లడ్ డొనేషన్ డ్రైవ్ నిర్వహించాలని కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్రాలకు ఆదేశాలిచ్చింది. దీంతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు బ్లడ్ డొనేషన్ డ్రైవ్ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో 174 ప్రభుత్వ, ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్‌లున్నాయి. ఎన్జీవోలు, స్వచ్ఛంద సంస్థలు, యువతను సమన్వయం చేసుకుని బ్లడ్ డొనేషన్ డ్రైవ్‌లు చేపట్టాలని జిల్లా అధికారులకు వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి, ఏపీ శ్యాక్స్ పీడీ నవీన్ కుమార్ ఆదేశాలిచ్చారు. ఇందులో భాగస్వామ్యం కావాలనుకునే సంస్థలు, వ్యక్తులు 7995552418 నంబర్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

డీఎంఈగా వినోద్‌కుమార్

సాక్షి, అమరావతి : డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(డీఎంఈ)గా ఏపీవీవీపీ కమిషనర్ డాక్టర్ వినోద్ కుమార్‌కు పూర్తి అదనపు బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ప్రస్తుతం డీఎంఈగా వ్యవహరిస్తున్న డాక్టర్ రాఘవేంద్రరావు ఇక నుంచి అడిషనల్ డీఎంఈగా కొనసాగుతారని ప్రభుత్వం గురువారం ఉత్తర్వులిచ్చింది.

పోలీస్ స్టేషన్ అత్తారిల్లయింది: లోకేశ్

తెనాలిరూరల్: తనపై ఏడు కేసులు పెట్టారని, పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారని, పోలీస్ స్టేషన్ తనకు అత్తారిల్లు అయిందని టీడీపీ ప్రధాన కార్యదర్శి లోకేశ్ పేర్కొన్నారు. ఇటీవల మృతి చెందిన గుంటూరు జిల్లా తెనాలికి చెందిన వ్యాపారవేత్త పాటిబండ్ల నరేంద్రనాథ్ కుటుంబసభ్యులను ఆయన గురువారం పరామర్శించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ పార్టీ నాయకులపై అధికార పార్టీ దాడులు చేస్తోందని ఆరోపించారు. తాము తిరిగి అధికారంలోకి వచ్చాక ఊరుకునేది లేదని చెప్పారు. రాష్ట్రంలో అన్న క్యాంటీన్‌లను ప్రభుత్వం అడ్డుకుంటోందన్నారు. ఆయన వెంట పార్టీ నేతలు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, నక్కా ఆనంద్‌బాబు, ధూళిపాళ్ల నరేంద్ర తదితరులున్నారు.

నేడు కొప్పరపు కవుల కళాపీఠం 20వ వార్షికోత్సవం

సాక్షి, విశాఖపట్నం : కొప్పరపు కవుల కళాపీఠం 20వ వార్షికోత్సవాన్ని శుక్రవారం విశాఖపట్నంలోని కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు కళాపీఠం వ్యవస్థాపకుడు మా శర్మ గురువారం తెలిపారు. కొప్పరపు కవుల జాతీయ ప్రతిభా పురస్కారం–2022'ను ప్రముఖ సినీ దర్శకుడు డాక్టర్ సింగీతం శ్రీనివాసరావుకు ప్రదానం చేస్తామని పేర్కొన్నారు. అవధాన పురస్కారాలను డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ (2020 సంవత్సరానికి), డాక్టర్ జీఎం రామశర్మ(2021 సంవత్సరానికి), డాక్టర్ వద్దిపర్తి పద్మాకర్(2022 సంవత్సరానికి)కు అందజేస్తామని వివరించారు. డాక్టర్ ధూళిపాళ్ల మహాదేవమణికి ప్రత్యేక పురస్కారం ప్రదానం చేస్తామని తెలిపారు.

'విశాఖలో 125 అడుగుల జ్యోతిరావు పూలే విగ్రహాన్ని పెట్టాలి'

సాక్షి, అమరావతి : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావుపూలే స్ఫూర్తిని భావితరాలకు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఏపీ బీసీ సంఘం ప్రతినిధి బృందం విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర పరిపాలన రాజధాని విశాఖపట్నంలో 125 అడుగుల ఎత్తయిన జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ విషయమై బీసీ సంఘ ప్రతినిధులు గురువారం మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిలను వేర్వేరుగా కలిశారు. ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మారేష్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం వినతిపత్రం ఇచ్చింది. దాదాపు 70 శాతం బీసీలు ఉన్న ఉత్తరాంధ్ర ప్రాంతానికి విశాఖ కేంద్రంగా భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి స్ఫూర్తిని నింపాలని విన్నవించారు. ఈ విషయాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి విగ్రహ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కోరారు. మంత్రి బొత్స, ప్రభుత్వ సలహాదారు సజ్జలను కలిసినవారిలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రచార కమిటీ చైర్మన్ జక్క శ్రీనివాసరావు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వేముల బేబీ రాణి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాగిత అజయ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తమ్మిశెట్టి రాము, కరుణ అశోక్‌కుమార్, నల్లమోతు మధు, మర్రి ప్రవీణ్ తదితరులున్నారు.

మళ్లీ మహోగ్రం

శ్రీశైలంలో 4.26 లక్షల క్యూసెక్కులతో పోటెత్తిన కృష్ణమ్మ

- నేడు బ్యారేజీలోకి 4 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వచ్చే అవకాశం


నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్ ప్రాజెక్టు నుంచి పులిచింతలకు పరవళ్లు తొక్కుతున్న నీరు

సాక్షి, అమరావతి/నెట్‌వర్క్: కృష్ణమ్మ మళ్లీ ఉగ్ర రూపం దాల్చింది. ఆల్మట్టికి దిగువన తుంగభద్ర, వేదవతి, భీమా పరీవాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో కృష్ణాలో వరద ఉద్ధృతి పెరుగుతోంది. గురువారం సాయంత్రం 6 గంటలకు శ్రీశైలం జలాశయంలోకి 4,26,201 క్యూసెక్కులు చేరుతుండగా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 12,500, హంద్రీ–నీవా ద్వారా 1,125, కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా 800 క్యూసెక్కులు తరలిస్తున్నారు. కుడి, ఎడమ గట్టు కేంద్రాల్లో విద్యుదుత్పత్తి చేస్తూ 62,091 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయంలో 884.4 అడుగుల్లో 211.95 టీఎంసీలను నిల్వ చేస్తూ స్పిల్‌వే పది గేట్లను 15 అడుగుల మేర పైకి ఎత్తి 3,76,670 క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు. బుధవారం నుంచి గురువారం వరకు కుడిగట్టు కేంద్రంలో 15.201 మిలియన్ యూనిట్లు, ఎడమగట్టు కేంద్రంలో 16.761 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేశారు.

589 అడుగుల్లో సాగర్

శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్‌లోకి 4,23,819 క్యూసెక్కులు చేరుతున్నాయి. సాగర్‌లో 589 అడుగుల్లో 309.06 టీఎంసీలను నిల్వ చేస్తూ స్పిల్‌వే గేట్లు, విద్యుదుత్పత్తి కేంద్రం ద్వారా అంతే స్థాయిలో దిగువకు వదిలేస్తున్నారు. నాగార్జున సాగర్ టెయిల్‌పాండ్ ప్రాజెక్టు పూర్తి స్థాయి మట్టం 75.50 మీటర్లకుగానూ 73.46 మీటర్లకు చేరుకుంది. పులిచింతలలోకి 3,67,262 క్యూసెక్కులు చేరుతుండగా 169.55 అడుగుల్లో 37.73 టీఎంసీలను నిల్వ చేస్తూ 3,98,349 క్యూసెక్కులను దిగువకు వదిలేస్తున్నారు.

వందేళ్లలో రికార్డు వరద..

పశ్చిమ కనుమల్లో సహ్యాద్రి సానువుల్లో జన్మించి దేశంలో అత్యల్ప వర్షపాతం నమోదయ్యే హగరి లోయ గుండా ప్రవహించే వేదవతి (హగరి) వందేళ్ల తర్వాత ఉగ్రరూపం దాల్చింది. అనంతపురం జిల్లాలోని భైరవానితిప్ప ప్రాజెక్టు నిండిపోయింది. ప్రాజెక్టు(బీటీపీ)లోకి 62,085 క్యూసెక్కులు చేరుతుండగా అంతే స్థాయిలో దిగువకు వదిలేస్తున్నారు. బీటీపీ చరిత్రలో ఇదే అత్యధిక వరద. బీటీపీ నుంచి దిగువకు వదిలేస్తున్న జలాలు తుంగభద్ర మీదుగా సుంకేశుల బ్యారేజ్‌లోకి, అక్కడి నుంచి శ్రీశైలంలోకి చేరుతున్నాయి.

పెన్నా పరవళ్లు

పరీవాహక ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు పెన్నా నది మళ్లీ పరవళ్లు తొక్కుతోంది. శ్రీసత్యసాయి జిల్లాలోని అప్పర్ పెన్నార్ ప్రాజెక్టులోకి 16,500 క్యూసెక్కులు చేరుతున్నాయి. నీటి నిల్వ ఇప్పటికే గరిష్ట స్థాయి 1.52 టీఎంసీలకు చేరుకోవడంతో గేట్లు ఎత్తి 11 వేల క్యూసెక్కులను దిగువకు వదిలేస్తున్నారు. పెన్నా అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (పీఏబీఆర్)లోకి 21,030 క్యూసెక్కులు చేరుతున్నాయి. పీఏబీఆర్ సామర్థ్యం 11.1 టీఎంసీలు కాగా నిర్మాణ లోపంతో గరిష్ట స్థాయిలో నిల్వ చేయలేని పరిస్థితి నెలకొంది. పీఏబీఆర్‌లో 5.78 టీఎంసీలను నిల్వ చేస్తూ 13,770 క్యూసెక్కులను దిగువకు వదిలేస్తున్నారు. అనంతపురం జిల్లాలోని మిడ్ పెన్నార్ రిజర్వాయర్‌లోకి 15,329 క్యూసెక్కులు చేరుతున్నాయి. రిజర్వాయర్ నీటి నిల్వ గరిష్ట స్థాయి 4.96 టీఎంసీలకు చేరుకోవడంతో 16,125 క్యూసెక్కులను దిగువకు వదిలేస్తున్నారు. మిడ్ పెన్నార్ చరిత్రలో ఇదే అత్యధిక వరద. చాగల్లు రిజర్వాయర్‌లోకి 24,990 క్యూసెక్కులు చేరుతున్నాయి. ఈ రిజర్వాయర్ నీటి నిల్వ సామర్థ్యం 1.8 టీఎంసీలు కాగా 0.86 టీఎంసీలను నిల్వ చేసి 25 వేల క్యూసెక్కులను దిగువకు వదిలేస్తున్నారు. చాగల్లు చరిత్రలోనూ ఇదే గరిష్ట వరద. గండికోట ప్రాజెక్టులోకి 35 వేల క్యూసెక్కులు చేరుతుండగా నీటి నిల్వ గరిష్టంగా 25.37 టీఎంసీలకు చేరుకోవడంతో గేట్లు ఎత్తి 30 వేల క్యూసెక్కులను దిగువకు వదిలేస్తున్నారు. మైలవరం రిజర్వాయర్‌లో 9.98 టీఎంసీలకుగానూ 5 టీఎంసీలను నిల్వ చేస్తూ 32 వేల క్యూసెక్కులను దిగువకు వదిలేస్తున్నారు. సోమశిల ప్రాజెక్టు 78 టీఎంసీలకుగానూ ఇప్పటికే 72.14 టీఎంసీలకు చేరుకుంది. ప్రాజెక్టులోకి 11,893 క్యూసెక్కులు చేరుతుండగా కండలేరుకు కాలువ ద్వారా 8 వేలు, విద్యుదుత్పత్తి చేస్తూ 2,453 క్యూసెక్కులను దిగువకు వదిలేస్తున్నారు. కండలేరు రిజర్వాయర్‌లోకి 7,790 క్యూసెక్కులు చేరుతుండటంతో నిల్వ 47 టీఎంసీలకు చేరుకుంది. మరో 21 టీఎంసీలు చేరితే కండలేరు నిండిపోనుంది. సోమశిల రిజర్వాయర్‌కు దిగువన కొత్తగా నిర్మించిన మేకపాటి గౌతమ్‌రెడ్డి సంగం బ్యారేజ్‌లో పూర్తి సామర్థ్యం మేరకు 0.45 టీఎంసీలు, నెల్లూరు బ్యారేజ్‌లో 0.4 టీఎంసీలను నిల్వ చేస్తూ ఆయకట్టుకు నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి సోమశిలకు వరద ప్రవాహం వస్తుండటంతో శుక్రవారం ప్రాజెక్టు గేట్లు ఎత్తివేయనున్నారు. సంగం, నెల్లూరు బ్యారేజ్‌లలోకి పెరిగే వరద ప్రవాహాన్ని బట్టి మిగులు జలాలను గేట్లు ఎత్తి సముద్రంలోకి వదిలేయనున్నారు.

నేడు బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక!

ప్రకాశం బ్యారేజ్‌లోకి చేరుతున్న వరద గంట గంటకూ పెరుగుతోంది. గురువారం సాయంత్రం 6 గంటలకు బ్యారేజ్‌లోకి 2,73,222 క్యూసెక్కులు చేరుతుండగా కృష్ణా డెల్టాకు 15,472 క్యూసెక్కులను విడుదల చేస్తూ మిగులుగా ఉన్న 2,57,750 క్యూసెక్కులను సముద్రంలోకి వదిలేస్తున్నారు. ఎగువ నుంచి బ్యారేజ్‌లోకి శుక్రవారం ఉదయానికి నాలుగు లక్షల క్యూసెక్కుల వరద చేరే అవకాశం ఉండటంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు. లోతట్టు ప్రాంతాల వాసులను అప్రమత్తం చేస్తున్నారు.

మావోయిస్టుల డంప్ స్వాధీనం

- భారీగా పేలుడు పదార్థాలు దొరికినట్లు అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ వెల్లడి


మాట్లాడుతున్న ఎస్పీ సతీష్, ఏఎస్పీ తుహిన్ సిన్హా, సీఆర్‌పీఎఫ్ కమాండెంట్లు

సాక్షి, పాడేరు(అల్లూరి సీతారామరాజు జిల్లా): పోలీస్ బలగాల కూంబింగ్‌లో మావోయిస్టుల డంప్ బయటపడిందని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ వెల్లడించారు. గురువారం ఆయన పాడేరులో మీడియాతో మాట్లాడారు. ఈనెల 6న ప్రత్యేక పోలీసు బలగాలు, సీఆర్‌పీఎఫ్ జవాన్లు పెదబయలు మండలం జక్కం అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేస్తుండగా.. మావోయిస్టుల డంప్ బయటపడిందని ఎస్పీ చెప్పారు. ఇందులో చైనాకు చెందిన ఆధునిక సాంకేతిక సామగ్రి, రూ.39 లక్షల నగదుతో పాటు మాన్‌ప్యాక్ సెట్‌లు 6, స్కానర్ 1, ఎలక్ట్రికల్ డిటోనేటర్లు 15, సేఫ్టీ ఫ్యూజ్ బండిల్ ఒకటి, గన్ పౌడర్ 8 కిలోలు, పలు రకాల పేలుడు పదార్థాలు, ఎక్స్‌ప్లోజివ్ బాల్స్, ఎలక్ట్రికల్ చార్జర్లు ఉన్నాయని చెప్పారు. 1947–1950 సంవత్సరాల్లోని వెండి నాణేలు, విప్లవ సాహిత్యం కూడా డంప్‌లో ఉందని పేర్కొన్నారు. పెదబయలు, కోరుకొండ ఏరియా కమిటీలోని మావోయిస్టులు ఈ డంప్‌ను దాచినట్టు తెలిసిందన్నారు. సమావేశంలో ఏఎస్పీ(అడ్మిన్) తుహిన్ సిన్హా, సీఆర్‌పీఎఫ్ 198, 234 బెటాలియన్‌ల అసిస్టెంట్ కమాండెంట్లు ఉదయ్, మురుగవేణి, జి.మాడుగుల సీఐ సత్యనారాయణ పాల్గొన్నారు.

అక్కడ పేదలు ఉండకూడదా?

- అమరావతి రాజధాని ప్రాంతంలో వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వొద్దా?
- అలాంటప్పుడు అది రాష్ట్ర రాజధాని ఎలా అవుతుంది?
- బకాయిలు ఎగ్గొట్టిపోయిందెవరో కనిపించదా?
- ఎల్లో మీడియాలో దారుణంగా విషపు రాతలు
- మాజీ మంత్రి పేర్ని నాని మండిపాటు



సాక్షి, అమరావతి : 'రాజధానిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వొద్దా? కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం మాత్రమే జరగాలా? అమరావతి మీ ఒక్కరి సొత్తా?' అని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని).. చంద్రబాబును, ఎల్లో మీడియాను నిలదీశారు. సీఆర్‌డీఏ చట్ట సవరణ చేసినట్లు ఎల్లో మీడియా దుష్ప్రచారం చేస్తోందని, సీఎం జగన్‌పై విషం చిమ్మడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. గురువారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. 'రాజధానిలో పేదలు, బడుగులు ఉండకూడదా? కేవలం మీ వర్గం వారే ఉండాలా? ఇతరులు రావొద్దా? అలాంటప్పుడు అది రాష్ట్ర రాజధాని ఎలా అవుతుంది?' అని ప్రశ్నించారు. బాబు పాలనలో దోచుకుని దాచుకోవడం పనిగా పెట్టుకున్నారని, రాజధాని పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని నిప్పులు చెరిగారు. నాని ఇంకా ఏమన్నారంటే..

అడుగడుగునా విషం చిమ్ముతున్నారు..

- నిరుపేదలకు రాజధానిలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని బుధవారం మంత్రివర్గం నిర్ణయించడంతో, దుష్టచతుష్టయం గురువారం దుష్ప్రచారం మొదలుపెట్టింది. ఏ దేశంలో అయినా, ఏ రాష్ట్రంలో అయినా రాజధాని అంటే రాష్ట్ర ప్రజలందరిదీ. కానీ ఇక్కడ చంద్రబాబుకు, రామోజీరావుకు, రాధాకృష్ణకు మాత్రం రాజధాని అంటే కేవలం వారికి సంబంధించింది మాత్రమే.
- అందుకే ఏబీఎన్ రాధాకృష్ణ, రాజధానిపై బుధవారం మంత్రివర్గంలో తీసుకున్న నిర్ణయాన్ని తప్పుబడుతూ దారుణంగా రాశారు. అంత పచ్చిగా, దారుణంగా విషం చిమ్మడం మీకు తప్ప.. ఇతర మానవమాత్రులకు సాధ్యం కాదు.
- కృష్ణా, గుంటూరు జిల్లాల్లో నిరుపేదలకు, ఇళ్లు లేని వారికి ఇక్కడ ఇళ్లు, భూములు ఇస్తే.. సామాజిక సమతుల్యత దెబ్బ తింటుందా? అంటే నిరుపేదలు.. ఎస్సీ, ఎస్టీలు, మైనారిటీలు ఇక్కడ ఉండకూడదా? ఈనాడులో కూడా దారుణంగా రాశారు. చివరకు పేపర్ నడుపుతోంది సీఎం జగన్‌పై విషం చిమ్మడానికే అన్నట్లుగా ఉంది.
- చంద్రబాబు తన ఇష్టం వచ్చిన వారికి వేల ఎకరాలిచ్చినా ఎల్లో మీడియాకు కనబడదా? అమరావతిలో ఎందరికో భూములిచ్చారు. చివరకు గన్నవరం విమానాశ్రయం వద్ద తనకు కావాల్సిన వారుంటే, వారికీ ఇక్కడే భూములిచ్చారు.

దౌర్భాగ్య చరిత్ర ఎవరిది?

- పాదయాత్ర పేరుతో మళ్లీ డ్రామాలకు తెర తీశారు. పాదయాత్రకు కలెక్షన్ ఫుల్. సానుభూతి మాత్రం నిల్. ఉద్యమం పేరుతో యథేచ్ఛగా వసూళ్ల రాజకీయం చేస్తున్నారు.
- రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది చంద్రబాబు కాదా? రైతులకు విత్తన బకాయిలివ్వకుండా ఇబ్బంది పెట్టింది చంద్రబాబు కాదా? వరుసగా నాలుగేళ్ల పంట నష్టం ఎగ్గొట్టిందెవరు? టీడీపీ ప్రభుత్వం కాదా? సీఎం జగన్ సంక్షేమం ఇలాగే కొనసాగితే తమకు పుట్టగతులుండవని ఇలా దుష్ప్రచారం చేస్తున్నారు.
- చంద్రబాబు భూములు అమ్మినా సమర్థించారు. ఆయన 600 హామీలిచ్చి, కనీసం 10 కూడా నెరవేర్చకున్నా శూరుడు, వీరుడన్నారు. ఇచ్చిన హామీల్లో మూడేళ్లలోనే 95 శాతం సీఎం జగన్ అమలు చేసినా, అవి మాత్రం మీకు కనిపించవు.
- చంద్రబాబు పదవి దిగిపోయే నాటికి ఖజానాలో కేవలం రూ.100 కోట్లే ఉన్నాయి. ఆ విషయం ఈనాడులోనే రాశారు. అయినా సీఎం జగన్ నిలదొక్కుకున్నారు. ఎక్కడా, ఏ ఒక్క పథకాన్ని ఆపలేదు. ఉద్యోగులకు దేశంలో ఎక్కడా లేని విధంగా ఐఆర్ ఇచ్చారు.
- 2014 నుంచి 2019 వరకు ఒక్క మార్చి నెలలోనే రూ.40 వేల కోట్ల అప్పులు చేసిన దౌర్భాగ్య చరిత్ర ఎవరిది? వెళ్తూ వెళ్తూ కాంట్రాక్టర్లకు రూ.42 వేల కోట్లు బాకీ పెట్టిపోయిందెవరు?

ఉద్యోగులను రెచ్చగొడుతున్నారు..

- విత్తనాలు సేకరించి, రైతులకు ఆ డబ్బులు రూ.800 కోట్లు కూడా ఇవ్వకుండా పోయిందెవరు? ధాన్యం కొనుగోలు చేసి రైతులకు డబ్బులివ్వకుండా రూ.1,200 కోట్లు ఎగ్గొట్టి పోయిందెవరు? నాలుగేళ్ల పంట నష్టం పరిహారం చెల్లించకుండా పోయింది బాబు కాదా?
- ఇన్ని ఆర్థిక సమస్యల మధ్య, అనివార్య పరిస్థితుల్లోనే సీపీఎస్ బదులు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయలేక పోతున్నామని, అర్థం చేసుకుని.. తమ ప్రతిపాదనలను అంగీకరించాలని సీఎం జగన్ ఉద్యోగులను కోరుతున్నారు. కానీ చంద్రబాబు, ఎల్లో మీడియా మాత్రం ఉద్యోగులను రెచ్చగొడుతున్నారు.
- చంద్రబాబుకు ఒక విజ్ఞప్తి. మీ వయస్సు మీ అనుచరులు చెప్పిన దాని ప్రకారం 79 ఏళ్లు. సర్టిఫికెట్ ప్రకారం 74 ఏళ్లు. ఈ పరిస్థితిలో నీ కొడుకు ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం, కిరాయి వ్యక్తులతో ట్వీట్లు పెట్టించడం మీకే నష్టం.

చంద్రబాబు 420.. లోకేశ్ 210

- వైఎస్ జగన్ కుటుంబం గురించి మాట్లాడితే తాటతీస్తాం
- బాబుది మహిళలను అడ్డం పెట్టుకుని రాజకీయం చేసే బతుకు
- మాజీ మంత్రి కొడాలి ధ్వజం



గుడివాడ రూరల్ : సీఎం వైఎస్ జగన్ కుటుంబం గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే 420 చంద్రబాబు, 210 లోకేశ్‌ల తాట తీస్తామని మాజీ మంత్రి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని హెచ్చరించారు. చంద్రబాబుది మహిళలను అడ్డం పెట్టుకుని బతికే నీచపు బతుకని, అడ్రస్ లేని వ్యక్తి చంద్రబాబు అని, ఆయన నారా భువనేశ్వరి భర్తగా, ఎన్టీఆర్ అల్లుడిగానే ఈ రాష్ట్ర ప్రజలకు తెలుసునన్నారు. కృష్ణా జిల్లా గుడివాడలో గురువారం మీడియాతో మాట్లాడారు. దమ్ము, ధైర్యం ఉంటే తుప్పు చంద్రబాబు, పప్పు లోకేశ్‌లు తనపైకి రావాలని, మహిళలను అడ్డుపెట్టుకుని దిగజారుడు రాజకీయాలొద్దని హెచ్చరించారు.

అడ్రస్ లేని బతుకులు..

నాడు లక్ష్మీపార్వతిని అడ్డం పెట్టి ఎన్టీర్‌కు బాబు వెన్నుపోటు పొడిచాడని నాని ధ్వజమెత్తారు. భార్యను అడ్డు పెట్టుకుని ఎన్టీఆర్ అల్లుడిగా రాజకీయాల్లో ఎదిగి, చివరకు పప్పు లోకేశ్‌కు పేరు రావడానికి ఎన్టీఆర్ మనుమరాలితో పెళ్లి చేశాడన్నారు. వీళ్లవి సొంతంగా అడ్రస్ లేని బతుకులని, ఆడవాళ్లను అడ్డు పెట్టుకునే రాజకీయాల్లో ఎదిగారని ఎద్దేవా చేశారు. సీఎంను మార్చాలంటూ లోకేశ్ మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని, ముఖ్యమంత్రిని మార్చేది రాష్ట్ర ప్రజలనే విషయం తెలియని లోకేశ్‌కి ఉన్న రాజకీయ పరిజ్ఞానమేంటో ఇట్టే అర్థమవుతోందన్నారు. వార్డు మెంబర్‌గా గెలవని లోకేశ్‌కు చంద్రబాబు మంత్రిని చేసినా పప్పు పప్పేనన్నారు. ముఖ్యమంత్రి సతీమణి భారతమ్మపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. చంద్రబాబు, అతని తండ్రి ఖర్జూరనాయుడి చరిత్ర అందరికీ తెలుసునన్నారు. శనక్కాయలు దొంగతనం చేసిన చరిత్ర చంద్రబాబు తండ్రిదని, రైల్వేస్టేషన్‌లో జేబులు కొట్టేసిన ఘనత చంద్రబాబుదని, ఇలాంటి నీచ చరిత్ర ఉన్న చంద్రబాబు కుటుంబ సభ్యులకు సీఎం జగన్ కుటుంబాన్ని విమర్శించే స్థాయి లేదన్నారు. బాబు, కొడుకులు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని హెచ్చరించారు.

కర్నూలులో వైభవంగా గణేశ్ నిమజ్జనాలు



వినాయక నిమజ్జనోత్సవాలు కర్నూలులో గురువారం వైభవంగా జరిగాయి. తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న బొజ్జ గణపయ్యలు భారీ భక్తజన సందోహం మధ్య గంగమ్మ ఒడిలోకి చేరుకున్నారు. నగరం నడి మధ్యలో ఉన్న వినాయక్ ఘాట్‌లోని కేసీ కాల్వలో విఘ్నేశ్వరుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. సుమారు రెండు వేల విగ్రహాల నిమజ్జనం పోలీస్ బందోబస్తు మధ్య ప్రశాంతంగా జరిగింది. నిమజ్జనోత్సవ కార్యక్రమంలో గణేశ్ మహోత్సవ సమితి గౌరవాధ్యక్షుడు జి.రాఘవరెడ్డి, కర్నూలు నగర పాలక సంస్థ మేయర్ బీవై రామయ్య, పాణ్యం, కర్నూలు ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, హఫీజ్‌ఖాన్, కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.
-కర్నూలు కల్చరల్

కండకావరంతోనే లోకేశ్ దుర్భాషలు

- అడ్డగోలుగా వాగితే నాలుక తెగ్గోస్తాం: మంత్రి మేరుగు నాగార్జున
- దళితులకు రక్షణ లేదనడం దయ్యాలు వేదాలు వల్లించడమే
- బాబు హయాంలో వెలివేతలు, దాడులు ఎవరూ మరిచిపోలేదు



సాక్షి, అమరావతి: అధికారం పోయిందనే అక్కసుతో అడ్డగోలు విమర్శలు చేస్తున్న చంద్రబాబు, ఆయన తనయుడు లోకేశ్, టీడీపీ నేతలు వైఎస్సార్ కుటుంబంపై నోరు పారేసుకుంటే నాలుక కోస్తామని మంత్రి మేరుగు నాగార్జున హెచ్చరించారు. గురువారం వెలగపూడిలోని సచివాలయం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. కనీసం పంచాయతీ సభ్యుడిగా కూడా గెలవలేని నారా లోకేష్ కండకావరంతో అభ్యంతరకరమైన భాషలో మాట్లాడుతున్నారని మంత్రి నాగార్జున మండిపడ్డారు. రాష్ట్రంలో దళితులకు రక్షణ లేదంటూ లోకేష్ పేర్కొనటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. చంద్రబాబు హయాంలో దళితుల వెలి, దళిత మహిళలను వివస్త్రలను చేయడం, దాడులను ప్రజలు మరిచిపోలేదన్నారు. దళితులుగా పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా? జడ్జీలుగా పని చేసేందుకు బీసీలు పనికిరారు అని దురహంకార వ్యాఖ్యలు చేసిన చరిత్ర చంద్రబాబుదన్నారు. బహిరంగ చర్చకు వస్తే దళిత ద్రోహులెవరో తేల్చుకుందామని లోకేష్‌కు సవాల్ విసిరారు.

ఇటు ఆణిముత్యాలు.. అటు ముద్దపప్పు

దళితుల సంక్షేమం కోసం కృషి చేస్తోంది వైఎస్సార్ కుటుంబమేనని మంత్రి నాగార్జున పేర్కొన్నారు. వైఎస్ రాజారెడ్డి ఈ దేశానికి ఆణిముత్యాల్లాంటి గొప్ప నాయకులను అందిస్తే లోకేశ్ లాంటి ముద్దపప్పును నారా కుటుంబం అందించిందని వ్యాఖ్యానించారు. దళితులతో వియ్యం అందుకుని అంబేడ్కర్ భావజాలాన్ని భుజాలపై మోస్తున్న కుటుంబం వైఎస్ రాజశేఖరరెడ్డిదని చెప్పారు. వైఎస్ రాజారెడ్డి, వైఎస్సార్, సీఎం జగన్, విజయమ్మ, షర్మిలమ్మ, భారతమ్మలపై టీడీపీ నేతలు నోటికొచ్చినట్టు వాగితే నాలుకలు తెగ్గోస్తానని హెచ్చరించారు. తండ్రిని అడ్డుపెట్టుకొని మంత్రి పదవి సంపాదించి కోట్లు కొల్లగొట్టిన లోకేష్‌కు సీఎం జగన్ గురించి మాట్లాడే నైతిక అర్హత కూడా లేదన్నారు. నాడు సెంట్రల్ యూనివర్సిటీలో వేముల రోహిత్ అనే దళిత మేధావి చంద్రబాబు నాయుడి కారణంగా ఆత్మహత్య చేసుకుంటే ఆ కుటుంబాన్ని కనీసం పరామర్శించలేదన్నారు. అప్పట్లో ప్రతిపక్ష నేతగా ఉన్న వైఎస్ జగన్ ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారని గుర్తు చేశారు. రాజధాని ప్రాంతంలో దళితులకు ఇళ్ల స్థలాలిస్తే సామాజిక అసమతుల్యత ఏర్పడుతుందని అడ్డుపడ్డ వ్యక్తి చంద్రబాబు అని విమర్శించారు. ఎస్సీ హాస్టళ్లను మూసివేసిన చరిత్ర కూడా ఆయనదేనన్నారు. అక్కడక్కడా జరిగిన కొన్ని ఘటనలపై సీఎం వైఎస్ జగన్ తక్షణమే స్పందించిన తీరును జాతీయ ఎస్సీ కమిషన్ కూడా ప్రశంసించిందని మంత్రి నాగార్జున గుర్తు చేశారు.

దేశమంతా ఒకే 'సహకారం'

- కోఆపరేటివ్ వ్యవస్థ బలోపేతం: మంత్రి కాకాణి
- చంద్రబాబు జేబుదొంగ.. చేపలు అమ్ముకునే యువతినీ వదల్లేదు
- వేరుశనగ బస్తాల దొంగ ఖర్జూర నాయుడు
- తండ్రి, తాతల చరిత్ర లోకేశ్ తెలుసుకుంటే మంచిది



సాక్షి, న్యూఢిల్లీ: సహకార రంగ వ్యవస్థ, చట్టాల అమలుకు సంబంధించి దేశవ్యాప్తంగా ఒకే విధానం ఉండాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా సూచించారని వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి తెలిపారు. గురువారం ఢిల్లీలో అమిత్ షా అధ్యక్షతన జరిగిన రాష్ట్రాల సహకార శాఖల మంత్రుల సదస్సులో పాల్గొన్న అనంతరం ఆయన ఏపీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. జాతీయ స్థాయిలో మల్టీ ఎక్స్‌పోర్ట్ కో–ఆపరేటివ్ సొసైటీని ఏర్పాటు చేసి సహకార రంగంలో ఎగుమతులకు చర్యలు తీసుకోవాలని సూచించారని చెప్పారు. సహకార వ్యవస్థ, వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందేలా సీఎం జగన్ సూచనల మేరకు రైతాంగానికి అండగా నిలుస్తున్నట్లు కాకాణి తెలిపారు. గ్రామస్థాయిలో అన్ని సేవలు అందిస్తున్న ఆర్బీకేల గురించి సమావేశంలో ప్రస్తావించారు. డీసీసీబీలను 26కి పెంచటానికి సంబంధించి ఆర్బీఐ అనుమతి వచ్చాక విభజన జరుగుతుందని చెప్పారు.

ఏటా అదనంగా 14 లక్షల టన్నులు..

వైఎస్ జగన్ సీఎం అయ్యాక సగటున ఏటా అదనంగా 14 లక్షల టన్నుల ధాన్యం పండుతోందని, రైతులకు ఇబ్బందుల్లేకుండా గిట్టుబాటు ధరలు ఇప్పిస్తున్నామన్నారు. వ్యవసాయానికి సంబంధించి టీడీపీ ప్రభుత్వం పెట్టిన బకాయిలను, ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు గత సర్కారు ఎగ్గొట్టిన పరిహారాన్ని సీఎం జగన్ సర్కారు చెల్లించిందన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు.

'ఫేక్' చరిత్ర నారాదే..

'అసలు లోకేశ్ అనేవాడు ఎవడు? వాడేమైనా ప్రజలు ఓట్లు వేస్తే గెలిచినవాడా? ప్రజాదరణ ఉన్నవాడా? ఏమైనా ఉద్యమంలో పాల్గొన్నవాడా? రూపాయి బిళ్ల నెత్తిమీద పెడితే పావలా విలువ చేయనటువంటి వాడు నెల్లూరు వచ్చి సీఎంను, మంత్రిని, స్థానిక ఎమ్మెల్యేను దూషిస్తాడా? లోకేశ్ ఒళ్లు దగ్గర పెట్టుకుని నోరు అదుపులో పెట్టుకోవాలి' అని హెచ్చరించారు. ఫేక్ నా కొడుకులు ఎవరో రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసన్నారు. చంద్రబాబు వ్యక్తిత్వం, ఆయన కుటుంబానికి ఉన్న విశ్వసనీయత అందరికీ తెలుసని మంత్రి కాకాణి పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు పిక్ పాకెట్లు కొట్టుకునే వాడని ఆ జిల్లాలో ఎవరిని అడిగినా చెబుతారన్నారు. చంద్రబాబు తండ్రి ఖర్జూరనాయుడు రాత్రి వేళ రైతుల పొలాల్లో వేరుశనగ బస్తాలను అపహరించేవాడన్నారు. 'చంద్రబాబు చివరకు చేపలు అమ్ముకుని జీవించే ఓ అమ్మాయిని మోసగించి డబ్బులు తీసుకుని చదువుకున్నాడు. ఎన్టీఆర్ కుమార్తెతో పెళ్లి అయ్యాక మామకు వెన్నుపోటు పొడిచి టీడీపీని హస్తగతం చేసుకున్నారు. చంద్రబాబు లాంటి నీచ చరిత్ర కలిగిన కుటుంబం రాష్ట్రంలో మరొకటి లేదు. లోకేశ్ ముందుగా తన గురించి, తన తండ్రి, తాతల గురించి తెలుసుకుంటే మంచిది' అని కాకాణి మండిపడ్డారు.

చంద్రబాబు, లోకేశ్ క్షమాపణల యాత్ర చేయాలి

- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని
- దాడికి గురైన వైఎస్సార్‌సీపీ కార్యకర్తల కుటుంబాలకు ఆర్థికసాయం


రవిశంకర్‌ను పరామర్శిస్తున్న మంత్రి రజిని

నాదెండ్ల: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, ఆయన తనయుడు లోకేశ్ చేయాల్సింది దొంగ పరామర్శలయాత్ర కాదని క్షమాపణలయాత్ర అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని చెప్పారు. పల్నాడు జిల్లా కనపర్రులో ఈ నెల రెండోతేదీ దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ శ్రేణులను టీడీపీ నాయకులు కారుతో ఢీకొట్టి హత్య చేసేందుకు ప్రయత్నించిన ఘటనలో గాయపడినవారిని గురువారం ఆమె పరామర్శించారు. గాయపడిన కుంచాల శివశంకర్, చెవుల అనిల్‌కుమార్, ఇటీవల ప్రమాదానికిగురై కాలు పోగొట్టుకున్న పెరుమాళ్లపల్లి నటరాజ్‌లను పరామర్శించి రూ.20 వేల చొప్పున సాయం అందించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ అమాయక బీసీ కార్యకర్తలపై అగ్రవర్ణాలకు చెందిన టీడీపీ నేతలు భౌతికదాడులకు దిగటం వారి బరితెగింపునకు నిదర్శనమన్నారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో అలజడి సృష్టించాలనుకోవటం టీడీపీ వారికి అలవాటని, దౌర్జన్యం, హత్యలు వంటి లక్షణాలు ఆ పార్టీ డీఎన్ఏలోనే ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుట్రలో భాగంగానే ఈనెల 2న కారుతో తొక్కించారని, గాయపడినవారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. చంద్రబాబు, లోకేశ్‌లకు మానవత్వం ఉంటే గాయపడిన తమపార్టీ కార్యకర్తల ఇళ్లకు వెళ్లి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో మండలంలో 150 మంది వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై అక్రమంగా రౌడీషీట్ ఓపెన్ చేశారని చెప్పారు. అన్యాయంగా దౌర్జన్యాలకు దిగితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.

పర్యావరణహిత ఇంధన వినియోగం పెరగాలి: నితిన్ గడ్కరీ



సాక్షి, అమరావతి: రోడ్డు ప్రమాదాలను తగ్గిస్తూ పర్యావరణ హిత ఇంధన వినియోగాన్ని పెంచేలా రాష్ట్రాలు చర్యలు తీసుకోవాలని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారులు శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కచ్చితత్వంతో కూడిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ఆయన ఇంజనీర్లకు సూచించారు. ఆధునిక పరిజ్ఞానంతో జాతీయ రహదారుల నిర్మాణానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాష్ట్రాల సూచనలను తెలుసుకునేందుకు 'మంథన్' పేరుతో బెంగళూరులో రెండు రోజులు నిర్వహించనున్న జాతీయ స్థాయి సదస్సును గడ్కరీ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కో–ఆపరేషన్, కమ్యూనికేషన్, కో–ఆర్డినేషన్‌తో పని చేస్తే అద్భుతాలు సృష్టించవచ్చన్నారు. ఈ సదస్సులో పాల్గొన్న ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ జాతీయ రహదారుల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికల్ వలవన్ తదితరులు పాల్గొన్నారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Survey no 125/P, Etcherla Village & Mandal, Srikakulam Dist - 532402. and Pulished at Survey No. 125/P, Etcherla Village & Mandal, Srikakulam Dist - 532402.
Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 08942-281444, 499, 466 Fax No. 08942-281666 RNI Regn No. APTEL/2008/23798. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

ఫ్యాషన్

పలాజో బార్డర్





లెహంగాకు బార్డర్ ఉంటే
ఎంత అందంగా ఉంటుందో మనకు తెలిసిందే!
అదే థీమ్‌తో పలాజోకు
అంచులు తీసుకు వస్తున్నారు డిజైనర్లు
పలాజో స్కర్ట్‌లను మరింత స్పెషల్‌గా తీర్చిదిద్దుతున్నారు.
ప్రత్యేకంగా ఉండే ఈ పలాజోలు
సింపుల్ గా ఉండే టాప్స్‌ను కూడా
గ్రాండ్‌గా మార్చేస్తున్నాయి.
ఈ బార్డర్ పలాజోలు
ప్రింటెడ్, ఎంబ్రాయిడరీలతో
మరింత ఆకర్షణీయంగా మారిపోతున్నాయి.

'ఉదయం బయటి పనుల్లో తీరిక లేకుండా ఉండి పార్టీకి సరైన డ్రెస్‌లో వెళ్లలేకపోతున్నాను' అనుకునేవారికి ఓ చక్కని పరిష్కారం బార్డర్ పలాజో. సింపుల్ కుర్తీకి ప్రత్యేకంగా కనిపించే పెద్ద అంచు ఉన్న పలాజోను బాటమ్‌గా ధరిస్తే చాలు.. రోజంతా సౌకర్యంగానూ ఉంటుంది. పార్టీలో ప్రత్యేకంగానూ కనిపిస్తారు. టాప్-బాటమ్ రెండూ గ్రాండ్ ఎంబ్రాయిడరీతో ఉన్నా పెళ్లి వంటి పెద్ద పెద్ద వేడుకల్లోనూ స్టైలిష్‌గా మెరిసిపోవచ్చు.

విభిన్నం

పుస్తకాలు కాసే చెట్లు!

చెట్లకు డబ్బులు కాస్తాయా! అంటారు. డబ్బులు కాదుగానీ పుస్తకాలు కాస్తాయి... అని సరదాగా అనవచ్చు. ఎలా అంటే...



అలీపూర్ దౌర్‌లో...



అస్సాంలో...



అస్సాంలోని జోర్హాట్ జిల్లాకు చెందిన మహిళలు ఒక బృందంగా ఏర్పడ్డారు. రకరకాల సామాజిక సేవాకార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఒకసారి వీరి మధ్య గ్రంథాలయాల గురించి చర్చ జరిగింది. తమ చిన్నప్పటి రోజులను గుర్తు చేసుకున్నారు.

స్కూల్ అయిపోగానే రోజూ ఊరి గ్రంథాలయానికి వెళ్లేవాళ్లు. లోపల పెద్దవాళ్లు న్యూస్‌పేపర్లు తిరగేస్తూనో, పుస్తకాలు చదువుకుంటూనో గంభీరంగా కనిపించేవారు. తాము మాత్రం ఆరుబయట పచ్చటిగడ్డిలో కూర్చొని బొమ్మలపుస్తకాలు చదువుకునేవారు.

సరదాగా ఎన్నో కబుర్లు చెప్పుకునేవారు.

ఈ ఇంటర్నెట్ యుగంలో చాలామంది పిల్లలు సెల్‌ఫోన్‌ల నుంచి తల బయట పెట్టడం లేదు. పాఠ్యపుస్తకాలు తప్ప వేరే పుస్తకాలు వారి దగ్గర కనిపించడం లేదు. చదివే అలవాటు అనేది బాగా దూరం అయింది.

'మన వంతుగా ఏం చేయలేమా' అనుకుంది మహిళాబృందం.

అప్పుడే 'ట్రీ లైబ్రరీ' అనే ఐడియా పుట్టింది.

ప్రయోగాత్మకంగా మారియాని గర్ల్స్‌హైస్కూల్ ప్రాంగణంలో ఉన్న చెట్లకు బాక్స్‌లు అమర్చి వాటిలో దినపత్రికలు, మ్యాగజైన్‌లు, పుస్తకాలు పెట్టారు.

స్పందన చూశారు.

అద్భుతం.

చెట్ల నీడన పిల్లలు పుస్తకాలు చదువుకుంటున్న దృశ్యం కన్నుల పర్వం!

'పిల్లలకు, లైబ్రరీలకు మధ్య దూరం ఉంది. ఆ దూరాన్ని దూరం చేయడమే మా ప్రయత్నం. సాంకేతికంగా ఎంత ముందుకు వెళ్లినా పఠనం అనేది మనకు ఎప్పుడూ అవసరమే. అది మన ఆలోచన పరిధిని విస్తృతం చేస్తుంది' అంటుంది బృందంలో ఒకరైనా దిపిల పొద్దార్.

విశేషం ఏమిటంటే...

జోర్హాట్ జిల్లా చుట్టుపక్కల గ్రామాలు ఈ ట్రీ లైబ్రరీని స్ఫూర్తిగా తీసుకొని, తమ గ్రామాల్లో కూడా ఏర్పాటు చేసే ప్రయత్నంలో ఉన్నాయి.

'ఈ ట్రీ లైబ్రరీ గురించి విని మా ఊరి నుంచి పనిగట్టుకొని వచ్చాను. నాకు బాగా నచ్చింది. పిల్లలను పుస్తకాల దగ్గరికి తీసుకురావడానికి అనువైన వాతావరణం కనిపించింది. మా ఊళ్లో కూడా ఇలాంటి లైబ్రరీ మొదలు పెట్టాలనుకుంటున్నాను' అంటుంది భోగ్‌పూర్ సత్రా అనే గ్రామానికి చెందిన హిమంత అనే ఉపాధ్యాయిని.

ఇక మజులి గ్రామానికి చెందిన నీరబ్ ఈ 'ట్రీ లైబ్రరీ' గురించి సామాజిక వేదికలలో విస్తృత ప్రచారం చేస్తున్నాడు.

'ఇలాంటివి మా ఊళ్లో కూడా మొదలుపెట్టాలనుకుంటున్నాము' అంటూ మంచి స్పందన మొదలైంది.

మూడు నెలలు వెనక్కి వెళితే...

పశ్చిమబెంగాల్‌లోని అలీపూర్‌దౌర్ యూరోపియన్ క్లబ్ గ్రౌండ్‌లోని చెట్లకు అరలు తయారు చేసి పుస్తకాలు పెట్టారు. ఓపెన్ ఎయిర్ కాన్సెప్ట్‌తో మొదలైన ఈ ట్రీ లైబ్రరీ సూపర్ సక్సెస్ అయింది. ఇది పర్యాటక కేంద్రంగా మారడం మరో విశేషం!

బ్యూటిప్

ఒత్తైన జుట్టుకు...

మొరింగా ప్యాక్





తాజా మునగ ఆకులు రెండు కప్పులు తీసుకుని అరకప్పు పెరుగు, పావు కప్పు ఉసిరిపొడి వేసి పేస్టులా రుబ్బాలి. ఈ మిశ్రమాన్ని కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసి మర్దన చేయాలి. అరగంట ఆరిన తరువాత నీటితో కడిగేయాలి. వారానికి రెండు సార్లు ఇలా చేయడం వల్ల మాడుకు మాయిశ్చర్ అంది జుట్టు ఒత్తుగా, బలంగా పెరుగుతుంది.



ఇంటిప్స్

ప్యాకెట్ మ్యాట్స్!

రోజూ వాడే పాలప్యాకెట్లను పడేయకుండా వివిధ రకాలుగా వాడుకోవచ్చు.



● పాలు నిల్వచేయడానికి వాడే ప్యాకెట్ గట్టిగా ఉంటుంది. అందువల్ల ప్యాకెట్లన్నింటిని వెడల్పుగా కత్తిరించి శుభ్రంగా కడిగి తడి లేకుండా ఆరబెట్టాలి. బాగా ఆరిన తరువాత ఒక దానితో ఒకటి కలిపి చిన్న చిన్న బుక్స్‌కు అట్టలుగా, ప్యాకింగ్ కవర్లుగా వాడుకోవచ్చు. దీనివల్ల నోట్‌బుక్స్, ప్యాకింగ్ చేసిన వస్తువులు తడవకుండా ఉంటాయి. ● పాలప్యాకెట్లను గరాటు ఆకారంలో రోల్ చేసి ఊడకుండా టేప్‌తో గట్టిగా అతికించాలి. ఈ గరాటులో ఫుడ్‌క్రీమ్, మెహిందీ వేసి నచ్చిన విధంగా డిజైన్లు వేసుకోవచ్చు. ● ఇంట్లో చాలా పాల ప్యాకెట్లు ఉన్నప్పుడు అన్నింటిని కలిపి మ్యాట్‌లా కుట్టుకుని వాడుకోవచ్చు. ● ప్యాకెట్లతో విసనకర్రలా తయారు చేసి వాడుకుంటే చల్లటి గాలి వస్తుంది. ● కుండీల్లో మొక్కలు పెంచే స్థలం లేనప్పుడు పాలప్యాకెట్లలో మొక్కలను పెంచుకోవచ్చు. ప్యాకెట్స్‌లో కొద్దిగా మట్టి పోసి విత్తనాలు వేసి చిన్నచిన్న మొక్కలు పెంచుకోవచ్చు.

వంటిల్లు

తక్కువ క్యాలరీలు

ఎక్కువ క్యాల్షియం

నోటికి రుచిగా ఉండే ఆహారం కాకుండా పోషకాలు పుష్కలంగా ఉన్న ఆహారం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. క్యాల్షియం శరీరానికి చాలా అవసరం. క్యాలరీలు కూడా అవసరమే. అయితే అవసరమైన దానికన్నా ఎక్కువైతే బరువు పెరుగుతారు. అందువల్ల క్యాల్షియం సమృద్ధిగా, క్యాలరీలు తక్కువగా ఉండే వంటకాలు ఎలా వండుకోవచ్చో చూద్దాం...

ముల్లంగి నాచిన్ రోటీ



కావలసినవి: ముల్లంగి తురుము – అరకప్పు, ముల్లంగి ఆకుల తురుము – అరకప్పు, రాగి పిండి – అరకప్పు, గోధుమ పిండి – అరకప్పు, నువ్వులు – రెండు టీస్పూన్లు, వేయించిన జీలకర్ర – అరటీస్పూను, పచ్చిమిర్చి పేస్టు – టీస్పూను ఉప్పు – రుచికి తగినంత, నూనె – రోటీ వేయించడానికి సరిపడా.

తయారీ: ● నూనె తప్పించి మిగతా వాటన్నింటిని ఒక గిన్నెలో వేసి చపాతీ పిండిలా కలిపేసి పదినిమిషాలపాటు నానబెట్టుకోవాలి ● నానిన పిండిని ఉండలు చేసుకుని రోటీల్లా వత్తుకోవాలి ● బాగా వేడెక్కిన పెనం మీద పావు టీస్పూను నూనె వేసుకుంటూ రెండు వైపులా చక్కగా కాల్చుకోవాలి ● లైట్ బ్రౌన్ కలర్‌లోకి కాలిన తరువాత వెంటనే సర్వ్ చేసుకోవాలి. ఇవి వేడి మీదే బావుంటాయి. చల్లారితే గట్టిబడతాయి.

బక్‌వీట్ దోశ



కావలసినవి: బక్ వీట్ గింజలు – కప్పు, మినపగుళ్లు – పావు కప్పు, నూనె – టేబుల్ స్పూను, ఆవాలు – టీస్పూను, ఇంగువ – పావు టీస్పూను, పచ్చిమిర్చి తరుగు – రెండు టీస్పూన్లు, కొత్తిమీర తరుగు – రెండు టేబుల్ స్పూన్లు, ఉప్పు – రుచికి సరిపడా.

తయారీ: ● బక్ వీట్ గింజలు, మినపగుళ్లను మెత్తగా పొడి చేసి పక్కన పెట్టుకోవాలి ● స్టవ్ మీద బాణలి పెట్టి నూనె వేయాలి. వేడెక్కిన నూనెలో ఆవాలు వేసి చిటపటలాడాక, ఇంగువ వేయాలి. కాస్త వేగాక పచ్చిమిర్చి, కొత్తిమీర తరుగు వేసి వేగనివ్వాలి ● ఈ తాలింపును మినప పిండిలో వేసి, మూడుంబావు కప్పులు నీళ్లుపోసి గరిట జారుగా కలుపుకోవాలి ● బాగా కాలిన పెనంపై కొద్దిగా నూనెవేసి ఈ పిండిని దోశలా పోసుకుని రెండు వైపులా గోల్డెన్ బ్రౌన్ కలర్‌లోకి మారేంతవరకు కాల్చుకోవాలి. చక్కగా కాలిన దోశను గ్రీన్ చట్నీతో సర్వ్ చేసుకోవాలి. (బక్ వీట్ అనేది చిరుధాన్యాలలో ఒక రకం. ఇది చాల ఆరోగ్యకరం)

పనీర్ ఖీర్



కావలసినవి

కొవ్వుతక్కువగా ఉన్న పాలు – మూడు కప్పులు, పనీర్ తురుము – కప్పు, పంచదార – రెండు టీస్పూన్లు, యాలకుల పొడి – పావు టీస్పూను.

తయారీ: ● మీడియం మంటమీద పాలను మరిగించి పక్కన పెట్టుకోవాలి ● పాలు చల్లారాక యాలకుల పొడి, పనీర్ తురుము వేసి బాగా కలిపి గంటపాటు రిఫ్రిజిరేటర్‌లో పెట్టాలి. గంట తరువాత సర్వ్ చేసుకోవాలి. మధుమేహం ఉన్నవారు కూడా తక్కువ మోతాదులో దీనిని తినవచ్చు.

బొప్పాయి యాపిల్ స్మూతీ



కావలసినవి: బొప్పాయి ముక్కలు – రెండు కప్పులు, గ్రీన్ యాపిల్ ముక్కలు – ఒకటిన్నర కప్పులు, గింజలు తీసిన ఆరెంజ్ తొనలు – పావు కప్పు, పెరుగు – కప్పు, ఐస్ క్యూబ్స్ – ఒకటిన్నర కప్పులు, వెనీలా ఎసెన్స్ – అరటీస్పూను.

తయారీ:

● పదార్థాలన్నింటిని మిక్సీ జార్‌లో వేసుకుని మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి ● మిశ్రమాన్ని వెంటనే సర్వ్ చేసుకుంటే చాలా రుచిగా ఉంటుంది. లేదంటే రిఫ్రిజిరేటర్‌లో పెట్టి చల్లగా ఉన్నప్పుడు సర్వ్‌చేసుకోవాలి.

మసూర్ దాల్ పనీర్ సూప్



కావలసినవి

ఎర్ర కందిపప్పు – పావు కప్పు, పనీర్ ముక్కలు – పావు కప్పు, నూనె – రెండు టీస్పూన్లు, ఉల్లిపాయ ముక్కలు – అరకప్పు, వెల్లుల్లి తురుము – అరటీస్పూను, కారం – పావు టీస్పూను, టొమాటో ముక్కలు – ముప్పావు కప్పు, నిమ్మరసం – రెండు టీస్పూన్లు, ఉప్పు – రుచికి సరిపడా, కొత్తిమీర – గార్నిష్‌కు సరిపడా.

తయారీ: ● కుకర్ గిన్నెలో టీస్పూను నూనె వేసి వేడెక్కనివ్వాలి. కాగిన నూనెలో వెల్లుల్లి, కారం వేసి వేయించాలి ● ఇవి వేగాక ఎర్రకందిపప్పు, టొమాటో ముక్కలు, రెండున్నర కప్పుల నీళ్లుపోసి మూడు విజిల్స్ రానివ్వాలి ● పప్పు చల్లారిన తరువాత మిక్సీజార్ లో వేసి మెత్తగా రుబ్బాలి ● రుబ్బిన పప్పును నాన్ స్టిక్ పాన్‌లో వేసి ఉప్పు వేసి కలిపి రెండు నిమిషాలపాటు సన్నని మంట మీద మగ్గనివ్వాలి ● మగ్గిన పప్పులో మిగిలిన నూనె, పనీర్ ముక్కలు, నిమ్మరసం వేసి కలిపి ఐదునిమిషాలు మగ్గనిచ్చి, కొత్తిమీరతో గార్నిష్ చేసి సర్వ్ చేసుకోవాలి.



'హ్యాష్‌ట్యాగ్' # అనేది ఇప్పుడు మనకు సుపరిచితం. అయితే ఇది వన్స్ అపాన్ ఏ టైమ్ లాటిన్ భాషలో పౌండ్‌కు సింబల్. ఆ తరువాత రకరకాల అర్థాలలో, పేర్లతో ఎన్నో రంగాలలోకి వచ్చింది. ఈ సింబల్‌ను ఆక్టోథోర్ప్, నంబర్ సైన్, హాష్, పౌండ్ సైన్...ఇలా ఎన్నో రకాలుగా పిలిచేవారు.

● సక్సెస్ స్టోరీ

శివాంక్ అగర్వాల్‌కు కవిత్వం వినడం ఇష్టం.
అయితే స్టార్టప్ అనేది కవిత్వం విన్నంత ఈజీ కాదని అర్థమైంది.
అనీష్ ఖండేల్‌వాల్‌కు జోక్స్ వింటూ నవ్వడం ఇష్టం.
అయితే స్టార్టప్ అనేది నవ్వినంత కూల్ కాదని అతడికి అర్థమైంది.
అంతమాత్రాన వీరు వెనక్కి తగ్గలేదు.
నేర్చుకుంటూనే ముందుకు కదిలారు.
'మిత్రన్' అనే తమ కలను నెరవేర్చుకున్నారు...

మిత్రలాభం


● శివాంక్, అనీష్

ముంబైలోని జవేరిబజార్‌కు చెందిన నగల వ్యాపారి అమిత్‌కు టిక్‌టాక్ లేకుండా పొద్దు గడిచేది కాదు. టిక్‌టాక్ నిషేధం తరువాత అతడిని బాగా ఆకట్టుకుంది మిత్రన్. 58 సంవత్సరాల అమిత్‌కు మాత్రమే కాదు ఎంతోమంది కాలేజి విద్యార్థులకు ఈ ఫ్రీ షార్ట్ వీడియో ప్లాట్‌ఫామ్ బాగా నచ్చేసింది.

కంప్యూటర్ సైన్స్ గ్రాడ్యుయేట్స్ అయిన అనీష్ ఖండేవాల్, శివాంక్ అగర్వాల్‌లు గురుగ్రామ్‌లోని ఒక ఆన్‌లైన్ ట్రావెల్ కంపెనీలో పనిచేశారు. ఆ సమయంలోనే షార్ట్-ఫామ్ వీడియో యాప్ ఐడియా తట్టింది.

రాత్రనకా, పగలనకా రోజుల తరబడి ఈ యాప్ గురించి చర్చలు జరిపారు.

విద్వేషం పంచే, హింసప్రేరేపిత కంటెంట్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదనుకున్నారు. దేశంలో ఏ ప్రాంతానికి చెందినవారైనా సులభంగా కనెక్ట్ అయ్యేలా డిజైన్ చేయాలనుకున్నారు. స్థానిక చట్టాలను ఉల్లంఘించకూడదు అనేది మరో గట్టి నిబంధన.

'మిత్రన్' పేరుతో యాప్ లాంచ్ చేశారు.

మొదట్లో యూజర్స్ వీడియోలు చూసే విధంగా మాత్రమే దీన్ని డిజైన్ చేశారు. దీనికి కారణం కంటెంట్ క్రియేట్ చేయడానికి వారు ఆసక్తిగా లేరు అనుకోవడమే. అయితే అప్‌లోడ్ ఫీచర్‌ను యాడ్ చేయాలంటూ రిక్వెస్ట్‌లు వెల్లువెత్తడంతో నెక్స్ట్ వెర్షన్‌లో అప్‌లోడ్ ఫీచర్‌ను యాడ్ చేశారు.

అద్భుతమైన స్పందన వచ్చింది!

ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఝాన్సీలో పుట్టి పెరిగిన శివాంక్ అగర్వాల్‌కు చిన్నప్పటి నుంచి కవిత్వం చదవడం, రాయడం అంటే ఇష్టం. తండ్రి ప్రొఫెసర్. అనిష్ ఝార్ఖండ్‌లోని చకులియలో పుట్టాడు. అక్కడే ఏడవ తరగతి వరకు చదువుకున్నాడు. తండ్రి చిన్నవ్యాపారి.

'ఉద్యోగం చేసుకోకుండా రిస్క్ ఎందుకు' అని వారి తల్లిదండ్రులు ఎప్పుడూ అనలేదు. పైగా వారి నుంచి ప్రోత్సాహం కూడా లభించింది.

'బరిలో రకరకాల ఆటగాళ్లు ఉన్నారు. కొందరు పూర్తిగా ఎంటర్‌టైన్‌మెంట్ వీడియోలు, కొందరు నాన్-ఎంటర్‌టైన్‌మెంట్ వీడియోలపై దృష్టి పెట్టారు. మేము మాత్రం రెండిటినీ మిక్స్ చేశాం. పదిహేను కంటెంట్ విభాగాలను సృష్టించాం.ట్రెండింగ్ టాపిక్ మీద ఒపీనియన్ వీడియోలు క్రియేట్ చేసే అవకాశం ఇచ్చాం' అంటున్నాడు 'మిత్రన్' సీఇవో శివాంక్ అగర్వాల్.

ఇద్దరు వ్యక్తులతో ప్రారంభమైన 'మిత్రన్'లో ఇప్పుడు యాభైమందికి పైగా పనిచేస్తున్నారు. టెక్, ప్రాడక్ట్, మార్కెటింగ్, ఆపరేషన్....ఇలా ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేశారు.


'మిత్రన్' ఇన్‌స్టంట్ సక్సెస్ అయింది.

అంతమాత్రన నల్లేరు మీద నడకలాంటి విజయమేమీ కాదు. తొలి అడుగులోనే షాక్ తగిలింది!

కమ్యూనికేషన్ గ్యాప్ వల్ల గూగుల్ ప్లే స్టోర్ నుంచి 'మిత్రన్'ను తొలగించారు. కరెక్ట్ వే ఏమిటో తెలుసుకొని గూగుల్ టీమ్‌తో టచ్‌లోకి వచ్చి తప్పు సరిదిద్దుకున్నారు. ఇలాంటివి మరికొన్ని కూడా ఎదురయ్యాయి. అయితే ఎక్కడా వెనకడుగు వేయకుండా ముందుకు వెళ్లారు.


వీరి భవిష్యత్ ప్రణాళిక విషయానికి వస్తే...క్వాలిటీ వీడియో ఎడిటింగ్ టూల్స్ రూపకల్పన, బ్రాండ్స్, క్రియేటర్స్‌ను ఒకే వేదిక మీదికి తీసుకురావడం...ఇలా ఎన్నో ఉన్నాయి.

● బ్రెయిన్ జిమ్



ఫటాఫట్ ధనాధన్

చివరి వరుసలో ప్రశ్న స్థానంలో ఉండాల్సిన అంకె ఏమిటి? ఎలా?



జవాబు: ఒకటి: 10+10+10=30 (బిల్డింగ్ విలువ=10 ప్రతి బిల్డింగ్‌లో 10 విండోస్ ఉన్నాయి)
రెండు: 10+3+3 =16 (ట్రాఫిక్ లైట్ విలువ=3)
మూడు: 3+4+4=11 (అన్న, చెల్లి =4)
నాలుగు: 8+3×2 (బిల్డింగ్ విలువ 8 కావడానికి కారణం...దీనికి 8 విండోస్ మాత్రమే ఉన్నాయి)
జవాబు: 8+(3×2)= 14

● గేమింగ్

ఆకాశ హాస్పిటల్‌లో!

సైడ్-స్క్రోలింగ్ 2.5డీ ఎక్స్‌ప్లోరేషన్ గేమ్ వెవర్డ్ స్ట్రాండ్. కథ విషయానికి వస్తే...పద్నాలుగు సంవత్సరాల కేసి అనే అమ్మాయి బడి సెలవుల్లో తల్లి పనిచేసే ఆకాశ ఆసుపత్రిలో ఎక్కువ సమయం గడుపుతుంది. గాల్లో ఎగిరే హాస్పిటల్ ఇది! ఈ హాస్పిటల్‌లో కేసికి రకరకాల అనుభవాలు ఎదురవుతాయి. పేషెంట్ల జీవితాల గురించి తెలుసుకునే అవకాశం లభిస్తుంది. తన అనుభవాలను స్క్రాప్‌పేపర్‌కు రాస్తుంది. టైమ్‌ను తెలివిగా వాడుకుంటూ, ప్రతి క్యారెక్టర్ గురించి తెలుసుకుంటూ ఎన్నో లేయర్స్ ఉన్న ఈ గేమ్‌ను ప్లేయర్స్ ఎక్స్‌ప్లోర్ చేయాల్సి ఉంటుంది. 'ప్లేయర్స్‌కు థియేటర్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వడానికి కొత్త టూల్స్ సృష్టించాం' అని చెబుతున్నారు ఆర్ట్‌డైరెక్టర్ మ్యారీగోల్డ్.



రిలీజ్: సెప్టెంబర్ 15 **జానర్:** ఎడ్వెంచర్, జనరల్ **ప్లాట్‌ఫామ్స్:** పీసి, పీఎస్4, పీఎస్5, నిన్‌టెండో స్విచ్

ENGLISH ఇడియమ్స్

స్కెలిటన్ ఇన్ ది క్లోసెట్



నష్టపరిచే రహస్యం, నలుగురి ముందు చులకన చేసే రహస్యం, తమ ఎదుగుదలను నిరోధించే రహస్యం...మొదలైన సందర్భాల్లో ఉపయోగించే ఇడియమ్...స్కెలిటన్ ఇన్ ది క్లోసెట్ లేదా కప్‌బోర్డ్.

ఉదా: ఐ హ్యావ్ కమ్ టూ నో దట్ రవి హ్యాజ్ ఏ స్కెలిటన్ ఇన్ హీజ్ కప్‌బోర్డ్

ఇక దీని మూలాల్లో వెళితే...

వైద్య పరిశోధనల కోసం మృతదేహాలను ఉపయోగించుకోవడాన్ని యూకె పార్లమెంట్ 1832లో ఆమోదించింది. అంతకుముందు ఉరితీసిన క్రిమినల్స్ శవాలను మాత్రమే ఉపయోగించుకోవడానికి అనుమతి ఉండేది. హాస్పిటల్‌లో రోగులకు అనుమానం రాకుండా చిన్నగది, కప్‌బోర్డ్...మొదలైన చోట్ల శవాలను దాచి పెట్టేవారు. అయితే వాసన వల్ల ఎవరికో ఒకరికి అనుమానం వస్తూనే ఉండేది. ఈ నేపథ్యం నుంచి వచ్చిందే...స్కెలిటన్ ఇన్ ది క్లోసెట్.

● సమ్‌థింగ్ స్పెషల్

మైక్రోసాఫ్ట్ వారి త్రీడి ఇమోజీలు

క్రియేటివిటీని ఎంకరేజ్ చేయడానికి మైక్రోసాఫ్ట్ 1,500 త్రీడి ఇమోజీలను ప్రవేశపెట్టింది. గ్రేట్ క్రియేటివ్ ఎక్స్‌ప్రెషన్ అనదగిన ఈ ఇమోజీలు ఫిగ్మ, గిట్‌హబ్‌లలో అందుబాటులో ఉంటాయి. రకరకాల దేశాలు, ప్రాంతాలు, ప్రజలను దృష్టిలో పెట్టుకొని వీటిని డిజైన్ చేసినట్లు మైక్రోసాఫ్ట్ డిజైన్ అండ్ రిసెర్చ్ సీవిపి జాన్ ఫ్రీడ్‌మన్ చెబుతున్నారు. క్రియేటర్స్ ఈ బ్రైట్ అండ్ కలర్‌ఫుల్ 3డీ ఇమోజీలను స్టిక్కర్స్‌గా రీమిక్స్ చేసుకోవచ్చు.



లేటెస్ట్ ట్విట్టర్ ట్రెండ్

ట్విట్టర్ ట్రెండ్స్ మనకు కొత్తేమీ కాదు. 'వన్ వర్డ్ ట్వీట్' అనేది తాజా ట్విట్టర్ ట్రెండ్. ఈ క్రేజీ ట్రెండ్‌లో జో బైడెన్ నుంచి సచిన్ తెండూల్కర్ వరకు భాగం అయ్యారు. ఇంతకీ ఏమిటీ వన్ వర్డ్ ట్వీట్?

ఒకే వర్డ్‌లో మన వృత్తికి సంబంధించిన భావం, అభిప్రాయం, విశ్లేషణ, నమ్మకం, ఆసక్తి, ప్రశంస, పరిస్థితి...మొదలైనవి తెలియజేయవచ్చు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ 'ఫ్రీడమ్' అని, 'డెమోక్రసీ' అని జో బైడెన్, అజయ్‌దేవగణ్ 'ఫిల్మ్స్' అంటూ సింగిల్ వర్డ్ ఉపయోగించి ట్వీట్ చేశారు. మరి మీరు!

● టెక్..టాక్



త్వరలో వాట్సాప్‌లో...

ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్ వాట్సాప్ కొత్త ఫీచర్స్‌ను తీసుకువచ్చే ప్రయత్నంలో ఉంది. వాటిలో కొన్ని...

పాస్ట్ గ్రూప్ పార్టిసిపెంట్స్(గతంలో ఉన్న గ్రూప్ సభ్యుల జాబితాను చూసే అవకాశం), యూజర్స్ తమ సొంత 'త్రీడి కార్టూన్' అవతార్‌ను సృష్టించుకునే వాట్సాప్ అవతార్, హైడ్ ఆన్‌లైన్ స్టేటస్, కంపానియన్ మోడ్, స్టేటస్ రియాక్షన్ ఫీచర్, గ్రూప్ అడ్మిన్ డిలిట్ ఫీచర్(మెసేజ్‌లను అడ్మిన్ డిలిట్ చేసే ఆప్షన్), డిలీటింగ్ సెంట్ మెసేజెస్ టైమ్ లిమిట్ పెరుగుతుంది.

సినిమా


● అనుపమా పరమేశ్వరన్


● ప్రియమణి


● కల్యాణీ ప్రియదర్శన్

కొంచెం డిఫరెంట్‌గా..

అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన 'పుష్ప: ది రైజ్' ఎంత హిట్ అయిందో ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. రష్మికా మందన్న హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో సునీల్, అనసూయ, ఫాహద్ ఫాజిల్ కీలక పాత్రల్లో నటించారు. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మించిన ఈ సినిమా గత ఏడాది డిసెంబర్ 17న తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో విడుదలై సూపర్‌హిట్‌గా నిలిచింది. కాగా 'పుష్ప' తొలి భాగం బ్లాక్ బస్టర్ అవడంతో సీక్వెల్‌పై (పుష్ప: ది రూల్) భారీ అంచనాలు ఉన్నాయి. తొలి భాగంలో పుష్పరాజ్‌గా ఆకట్టుకున్న అల్లు అర్జున్ 'పుష్ప: ది రూల్'లో కొంచెం డిఫరెంట్ లుక్‌లో కనిపించనున్నారు. ఇందుకోసం లుక్ టెస్ట్ చేశారు. అల్లు అర్జున్‌కి బాలీవుడ్ ప్రముఖ మేకప్ ఆర్టిస్ట్ ప్రీతీ షీల్ మేకప్ చేశారు. ప్రోస్థటిక్ మేకప్ చేశారని తెలిసింది. గత రెండు రోజుల్లో ఈ లుక్ టెస్ట్ జరిగింది. ఈ లుక్ పై సుకుమార్ సంతోషంగా ఉన్నారని టాక్. రెండో భాగంలోనూ రష్మికా మందన్న హీరోయిన్‌గా నటించనున్నారు. ఈ నెల 22న ఈ చిత్రం షూటింగ్ హైదరాబాద్‌లో ఆరంభమవుతుందని తెలిసింది. ఫస్ట్ పార్ట్‌కి సంగీతం అందించిన దేవిశ్రీ ప్రసాద్ రెండో భాగానికి కూడా ఆ బాధ్యతను నిర్వర్తిస్తున్నారు.


● అల్లు అర్జున్

అంగన్నే ఓనమ్ వన్ను!

పండగలప్పుడు పెద్ద హీరోల సినిమాలు విడుదల కావడం కామన్. అయితే ఈసారి ఓనమ్ పండగకి మలయాళంలో పెద్ద చిత్రాలేవీ విడుదల కాలేదు. ఆ రకంగా వెండితెర పండగ మిస్సయింది. అయితే లేట్ అయినా లేటెస్ట్‌గా వస్తామంటూ.. మలయాళ అగ్రహీరోలు మమ్ముట్టి, మోహన్‌లాల్, పృథ్వీరాజ్, దుల్కర్ సల్మాన్ తదితరులు తమ చిత్రాలను రిలీజ్‌కు రెడీ చేస్తున్నారు. ఫ్యాన్స్‌కు 'ఓనమ్' శుభాకాంక్షలు తెలిపారు. ఇక కొందరు కథానాయికలు గురువారం 'అంగన్నే ఓనమ్ వన్ను' (అలా ఓనమ్ వచ్చింది) అంటూ ఓనమ్ స్పెషల్ శారీ కట్టుకుని, ట్రెడిషనల్ జ్యువెలరీ పెట్టుకుని ఫొటోలు షేర్ చేశారు. బంగారు రంగు చారలున్న ఐవరీ కలర్ చీర, మల్లెపువ్వులు, ముత్యాల నెక్లెస్‌కి బంగారు లాకెట్, చెవి దుద్దులతో అందంగా ముస్తాబయ్యారు అనుపమా పరమేశ్వరన్. 'ఓనమ్ చిరునవ్వు ఇదిగో' అంటూ ఆ ఫొటోలు షేర్ చేశారు. మరో మలయాళ కుట్టి కల్యాణీ ప్రియదర్శన్ కూడా జరీ అంచు ఉన్న తెలుపు రంగు చీర, గ్రాండ్‌గా ఉన్న చెవి దుద్దులు, చేతినిండా గాజులు, జడకు మల్లెపువ్వులు పెట్టుకుని తళతళలాడారు. 'అందరికీ హ్యాపీ ఓనమ్' చెప్పి, ఫొటో షేర్ చేశారు కల్యాణీ ప్రియదర్శన్. ఇంకో మలయాళ భామ రమ్యా నంబీసన్ కూడా తెలుపు రంగు చీర, చక్కని నగలతో పాటు నుదుట బొట్టుతో కళకళలాడారు. 'అంగన్నే ఓనమ్ వన్ను' అంటూ ఫొటో షేర్ చేశారు రమ్య. ఇక పండగ సందర్భంగా మంజు వారియర్ కూడా ప్రత్యేకంగా రెడీ అయ్యారు. 'హ్యాపీ ఓనమ్' అంటూ ఫొటో షేర్ చేశారు. ఇంకా ప్రియమణి, సంయుక్తా మీనన్, భావన తదితర తారలు తళుకులీనారు. ఇలా మలయాళ పరిశ్రమలో ఓనమ్ సందడి బాగా కనిపించింది.


● సంయుక్తా మీనన్


● భావన


● మంజు వారియర్


● రమ్యా నంబీసన్

సత్యప్రియ జయదేవ్ వచ్చేశారు

చిరంజీవి హీరోగా మోహన్ రాజా దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'గాడ్ ఫాదర్'. ఇందులో సల్మాన్ ఖాన్ కీలక పాత్ర చేస్తున్నారు. నయనతార, పూరి జగన్నాథ్, సత్యదేవ్ ముఖ్య పాత్రధారులు. కొణిదెల సురేఖ సమర్పణలో ఆర్‌బీ చౌదరి, ఎన్వీ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 5న రిలీజ్ కానుంది. ఈ చిత్రంలో నయనతార చేస్తున్న సత్యప్రియ జయదేవ్ పాత్ర ఫస్ట్ లుక్‌ని రిలీజ్ చేసింది చిత్రయూనిట్. చీరకట్టులో హుందాగా కూర్చొని టైప్ రైటర్‌లో ఏదో లెటర్‌ని రెడీ చేస్తూ కనిపించారు నయనతార. ''మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న చిత్రం 'గాడ్ ఫాదర్'. ఇందులో చిరంజీవి సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లో కనిపిస్తారు'' అని చిత్రయూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: తమన్, కెమెరా: నీరవ్ షా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వాకాడ అప్పారావు.


● నయనతార

క్యాబ్ డ్రైవర్ కథ

కిరణ్ అబ్బవరం, సంజనా ఆనంద్ జంటగా శ్రీధర్ గాదె దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'నేను మీకు బాగా కావాల్సినవాడిని'. కోడి రామకృష్ణ సమర్పణలో కోడి దివ్య ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై కోడి దివ్య దీప్తి నిర్మించిన ఈ సినిమా సెప్టెంబర్ 16న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ చిత్రం ట్రైలర్‌ని హీరో పవన్ కల్యాణ్ విడుదల చేసి, యూనిట్‌కి అభినందనలు తెలిపారు. ''ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన చిత్రమిది. ఇందులో కిరణ్ క్యాబ్ డ్రైవర్‌గా మాస్ లుక్‌లో కనిపించనున్నారు. అన్ని కమర్షియల్ హంగులు సమపాళ్లలో ఉన్న ఈ చిత్రం ప్రేక్షకులకు నచ్చుతుంది'' అని చిత్రయూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: మణిశర్మ, కెమెరా: రాజ్ కె. నల్లి, సహనిర్మాత: నరేష్ రెడ్డి మూలే.


● కిరణ్ అబ్బవరం, పవన్ కల్యాణ్, కోడి దివ్య దీప్తి, సంజన, శ్రీధర్ గాదె

ప్రేక్షకులు సపోర్ట్ చేయాలి

- శ్రీనివాస్

''కే3 కోటికొక్కడు' సినిమా కన్నడలో బ్లాక్ బస్టర్ అయింది. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు కూడా సపోర్ట్ చేయాలి'' అన్నారు శ్రేయాస్ శ్రీనివాస్. కిచ్చా సుదీప్ హీరోగా శివ కార్తీక్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'కే3 కోటికొక్కడు'. గుడ్ సినిమా గ్రూప్ బ్యానర్‌పై శ్రేయాస్ శ్రీనివాస్, దేవేంద్ర డీకే ఈ నెల 16న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈ చిత్రం ఆడియోను లాంచ్ చేశారు. శ్రేయాస్ శ్రీనివాస్ మాట్లాడుతూ– ''ఈ సినిమాలో నాలుగు పాటలు అద్భుతంగా వచ్చాయి. సింహా, గీతా మాధురి, లిప్సిక, సత్యమణి, సాయిచరణ్ పాడారు. ఈ నెల 13న ప్రీ రిలీజ్ ఈవెంట్ జరపనున్నాం'' అన్నారు. ఈ చిత్రానికి సహనిర్మాత: సాయికృష్ణ.


● సాయికృష్ణ, శ్రీనివాస్, వివేక్, సింహా


● ప్రసన్న కుమార్, విజయేంద్ర ప్రసాద్, మోహన్

టాలీవుడ్ హబ్‌ను ఏర్పాటు చేయాలి

- విజయేంద్ర ప్రసాద్

''తెలుగులో 'టాలీవుడ్ హబ్' ఏర్పాటు చేయాలి. దీని కోసం దక్షిణ భారత చిత్రనిర్మాతలు, దర్శకులు తదితరులను ఆహ్వానించాలి. తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి, తెలుగు ఫిలిం ఛాంబర్, ఇతర సినిమా అసోసియేషన్స్ సహకారంతో హైదరాబాద్‌లో సభ నిర్వహించాలి. ఈ సభకు ప్రధాని నరేంద్ర మోదీగారిని ఆహ్వానించాలి'' అన్నారు రచయిత, దర్శకుడు, రాజ్యసభ సభ్యుడు విజయేంద్ర ప్రసాద్. గురువారం తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి కార్యాలయానికి వెళ్లిన విజయేంద్ర ప్రసాద్‌ను నిర్మాతల మండలి తరఫున ప్రసన్న కుమార్, మోహన్ వడ్లపట్ల సత్కరించారు.

ఆక్రోశం


● అరుణ్ విజయ్

అరుణ్ విజయ్ హీరోగా నటించిన తమిళ చిత్రం 'సినం'. జీఎన్ఆర్ కుమార వేలన్ దర్శకత్వంలో ఆర్. విజయ్‌కుమార్ నిర్మించిన చిత్రం ఇది. ఈ యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్‌ను తెలుగులో 'ఆక్రోశం' పేరుతో సీహెచ్ సతీష్ కుమార్, జగన్మోహనిలు విడుదల చేస్తున్నారు. త్వరలో ఈ చిత్రం రిలీజ్ కానుంది. సీహెచ్ సతీష్‌కుమార్ మాట్లాడుతూ – ''నిర్మాతగా కాకుండా ఓ ఆడియన్స్‌గా 'సినం' ట్రైలర్ చూసి ఆశ్చర్యపోయాను. తెలుగులో ఈ సినిమాను విడుదల చేయాలని అప్పుడే నిర్ణయించుకున్నాను. మంచి సినిమా చూశామనే అనుభూతిని ప్రేక్షకులు పొందుతారు'' అన్నారు.

సాక్షి బిజినెస్
శుక్రవారం
9-9-2022

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు		
సెన్సెక్స్ ▲	659	59,688
నిఫ్టీ ▲	174	17,799

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)			
నాస్‌డాక్	11,819	▲	27
డోజోన్స్	31,711	▲	130
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,262	▲	24
డాక్స్	12,904	▼	12
షాంఘై	3,236	▼	11
నికాయ్	28,065	▲	635

అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

జీఆర్‌టీకి రెండు ప్రతిష్టాత్మక అవార్డులు

ముంబై: ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ సంస్థ(పీజీఐ) ఇండియా తన వ్యాపార భాగస్వామ్య కంపెనీ జీఆర్‌టీకి రెండు ప్రతిష్టాత్మక అవార్డులను ప్రదానం చేసింది. జాతీయ స్థాయిలో అత్యుత్తమ రిటైల్ చైన్‌గా నిలిచినందుకు ''ప్లాటినం సీజన్ ఆఫ్ హోప్, ప్లాటినం సీజన్ ఆఫ్ లవ్'' బహుమతులను అందజేసింది. తమ సంస్థ వరుసగా ఏడో ఏటా ఈ అవార్డులకు ఎంపికవ్వడం తమకు, తమ సిబ్బందికి గర్వకారణమని జీఆర్‌టీ జ్యువెలర్స్ ఎండీ జీఆర్ ఆనంద్ అనంత పద్మనాభన్ అన్నారు. ప్లాటినం ఆభరణాల విక్రయాల్లో దక్షిణాదిన జీఆర్‌టీ ప్రముఖ సంస్థగా అవతరించిందని పీజీఐ తెలిపింది.

జనవరిలో మహీంద్రా తొలి ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ

చెన్నై: ఆటోమొబైల్ దిగ్గజం మహీంద్రా అండ్ మహీంద్రా (ఎంఅండ్‌ఎం) తమ తొలి ఎలక్ట్రిక్ స్పోర్ట్స్ యుటిలిటీ వాహనం ఎక్స్‌యూవీ 400ను వచ్చే ఏడాది జనవరిలో ప్రవేశపెట్టనుంది. 2022 డిసెంబర్‌లో టెస్ట్ డ్రైవ్‌లు, 2023 జనవరి తొలి వారం నుంచి బుకింగ్స్ ప్రారంభిస్తామని కంపెనీ ఈడీ (ఆటో, వ్యవసాయ రంగాలు) రాజేష్ జెజూరికర్ తెలిపారు.

బులియన్ రూ.లలో

ముంబై			
బంగారం (99.9 స్వచ్ఛత)	50,902	▲	349
బంగారం (99.5 స్వచ్ఛత)	50,699	▲	348
వెండి (కిలో)	53,496	▲	100

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

9-9-2022	
విశాఖ	475-00
చిత్తూరు	473-00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	445-00
విజయవాడ	445-00
రిటైల్ ధర (డజను)	66.00
8-9-2022 ఫామ్ ధర...	
హైదరాబాద్	395-00
వరంగల్	397-00
రిటైల్ ధర	4.55

వొడాఫోన్ ఐడియాలో ప్రభుత్వానికి వాటా



- 33 శాతం ఇచ్చేందుకు బోర్డు సై
- రూ. 10 ముఖ విలువలో షేర్ల జారీ!

న్యూఢిల్లీ: రుణ భారంతో సవాళ్లు ఎదుర్కొంటున్న వొడాఫోన్ ఐడియా(వీఐఎల్)లో ప్రభుత్వం వాటా తీసుకోనున్నట్లు తెలుస్తోంది. షేరు విలువ రూ. 10 లేదా ఆపై స్థిరత్వాన్ని సాధిస్తే వాటాను పొందనున్నట్లు అధికారిక వర్గాలు తెలియజేశాయి. వొడాఫోన్ ఐడియా బోర్డు రూ. 10 ముఖ విలువకే ప్రభుత్వానికి వాటాను ఆఫర్ చేసింది. ముఖ విలువకే షేర్లను పొందేందుకు సెబీ నిబంధనలు అనుమతిస్తాయని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. షేరు ధర రూ. 10 లేదా ఆపై స్థిరత్వాన్ని సాధించాక టెలికం శాఖ(డాట్) ఇందుకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వనున్నట్లు వెల్లడించాయి. ఈ ఏడాది ఏప్రిల్ 19 నుంచి షేరు రూ. 10 దిగువనే కదులుతోంది. తాజాగా 0.5% నీరసించి రూ. 9.70 వద్ద ముగిసింది.

జూలైలోనే...: వీఐఎల్‌లో ప్రభుత్వం వాటాను సొంతం చేసుకునేందుకు జూలైలోనే ఆర్థిక శాఖ ఆమోదించింది. రూ. 16,000 కోట్లమేర వడ్డీ బకాయిలను ఈక్విటీగా మార్పుచేసి ప్రభుత్వానికి కేటాయించేందుకు వీఐఎల్ ఇప్పటికే నిర్ణయించుకుంది. దీంతో కంపెనీలో ప్రభుత్వానికి 33 శాతం వాటా లభించనుంది. వెరసి వీఐఎల్‌లో ప్రమోటర్ల వాటా 74.99 శాతం నుంచి తగ్గి 50 శాతానికి పరిమితంకానుంది. ప్యాకేజీలో భాగంగా ఏజీఆర్ చెల్లింపులకు సంబంధించి వడ్డీ బకాయిలను ఈక్విటీగా మార్పు చేసేందుకు టెలికం కంపెనీలకు ప్రభుత్వం అవకాశమిచ్చిన సంగతి తెలిసిందే. కంపెనీకి జూన్ చివరికల్లా స్థూలంగా రూ. 1,99,080 కోట్ల రుణ భారముంది.



ఐఫోన్ 14 వచ్చేసింది..

రేటు రూ. 79,900 నుంచి ప్రారంభం

క్యుపర్టినో: టెక్ దిగ్గజం యాపిల్ తాజాగా ఐఫోన్ 14, 14 ప్లస్, 14 ప్రో ఫోన్లను ఆవిష్కరించింది. ఐఫోన్ 14 (6.1 అంగుళాలు), 14 ప్లస్ 6.7 అంగుళాల ఓఎల్ఈడీ డిస్‌ప్లేతో లభిస్తాయి. ఏ15 బయోనిక్ చిప్, గతేడాది ప్రవేశపెట్టిన 12 ఎంపీ డ్యుయల్ కెమెరా సెటప్‌తో పనిచేస్తాయి. ఐఫోన్ 14 రేటు రూ. 79,900 నుంచి, 14 ప్లస్ ధర రూ. 89,900 నుంచి ప్రారంభమవుతుంది. ఐఫోన్ 14 ప్రో (6.1 అంగుళాల డిస్‌ప్లే) రేటు రూ. 1,29,900, ప్రో మ్యాక్స్ వెర్షన్ (6.7 అంగుళాల స్క్రీన్) ధర రూ. 1,39,900 నుంచి ప్రారంభమవుతుంది. రెండు ప్రో మోడల్స్, ఐఫోన్ 14ల ప్రీ ఆర్డరు సెప్టెంబర్ 9 నుంచి మొదలవుతుంది. ఐఫోన్ 14 ప్లస్ అమ్మకాలు మాత్రం అక్టోబర్ 9న ప్రారంభమవుతాయి. కొత్త ఐఫోన్‌లలో అత్యవసర సందర్భాల కోసం శాటిలైట్ యాక్సెస్ ఫీచర్ అందుబాటులో ఉంటుంది. తొలి రెండేళ్ల పాటు ఇది ఉచితం. ముందుగా దీన్ని అమెరికా, కెనడాలో ప్రవేశపెట్టనున్నారు. అలాగే ప్రస్తుతానికి అమెరికాలో వెర్షన్‌లు సిమ్ ట్రే లేకుండా ఈ-సిమ్‌లతో మాత్రమే లభించనున్నాయి. వీటితో పాటు యాపిల్ వాచ్ అల్ట్రాని రూ. 89,900కి కంపెనీ ఆవిష్కరించింది. యాపిల్ వాచ్ సిరీస్ 8, వాచ్ ఎస్ఈ2, ఎయిర్‌పాడ్స్2 ఉత్పత్తులను కూడా ప్రవేశపెట్టింది. అయితే, ఇంతక్రితం వెర్షన్‌తో పోలిస్తే కొత్త ఐఫోన్ 14లో పెద్ద మార్పులేమీ లేవని, పాత చొక్కానే మళ్లీ కొత్తగా కొనుక్కున్నట్లుగా ఉందని సోషల్ మీడియాలో మీమ్స్ పేలుతున్నాయి. యాపిల్ దివంగత వ్యవస్థాపకుడు స్టీవ్ జాబ్స్ కుమార్తె ఈవ్ జాబ్స్ స్వయంగా కొన్నింటిని షేర్ చేయడం గమనార్హం.

డీమ్యాట్ ఖాతాల కొత్త రికార్డ్

- ఆగస్టుకల్లా 10 కోట్లను దాటేశాయ్
- గత నెల్లో కొత్తగా 22 లక్షల ఖాతాలు
- సీడీఎస్‌ఎల్, ఎన్‌ఎస్‌డీఎల్ హవా



ముంబై: ఈ క్యాలండర్ ఏడాది(2022)లో దేశీ స్టాక్ మార్కెట్లు ఆటుపోట్ల మధ్య కదులుతున్నప్పటికీ ఇన్వెస్టర్లు పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్నారు. దీంతో ఆగస్టు చివరికల్లా డీమ్యాట్ ఖాతాలు సరికొత్త రికార్డును నమోదు చేశాయి. తొలిసారి 10 కోట్ల మైలురాయిని దాటాయి. 10.05 కోట్లకు చేరాయి. ఒక్క ఆగస్టు నెలలోనే ఏకంగా 22 లక్షల ఖాతాలు కొత్తగా జత కలిశాయి. డిపాజిటరీ సంస్థలు సీడీఎస్‌ఎల్, ఎన్‌ఎస్‌డీఎల్ గణాంకాలివి. ప్రపంచ దేశాలను వణికించిన కోవిడ్-19 దేశంలో తలెత్తకముందు అంటే 2020 మార్చిలో డీమ్యాట్ ఖాతాల సంఖ్య 4.09 కోట్లను తాకింది. ఆపై మార్కెట్లు తొలుత పతనమైనప్పటికీ వెనువెంటనే కోలుకుని బుల్ పరుగు తీయడంతో ఇన్వెస్టర్లకు హుషారొచ్చినట్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు.

ఎందుకు పెరిగాయంటే..: రెండేళ్లుగా మార్కెట్లు వృద్ధి బాటలో సాగడానికితోడు.. కరోనా మహమ్మారి కారణంగా లాక్‌డౌన్‌లు, ప్రయాణాలపై ఆంక్షలు, ఇంటినుంచే వర్క్ చేసేందుకు వీలు తదితర అంశాలు ఇన్వెస్టర్లను స్టాక్ మార్కెట్లవైపు ఆకర్షించినట్లు నిపుణులు చెబుతున్నారు. ఖాతాలను సులభంగా తెరవగలగడం, మొబైల్, డేటా వంటి సాంకేతిక అంశాల మద్దతు, బ్రోకరేజీ ధరలు తగ్గడం, పబ్లిక్ ఇష్యూల జోరు వీటికి జత కలిసినట్లు తెలియజేశారు. దీంతో ఆగస్ట్‌కల్లా డీమ్యాట్ ఖాతాల సంఖ్య 10 కోట్లను అధిగమించినట్లు వివరించారు. ఈ ఏడాది జనవరిలో 34 లక్షల ఖాతాలు కొత్తగా ప్రారంభంకాగా.. ఫిబ్రవరిలో 29 లక్షలు, మార్చిలో 28 లక్షల చొప్పున జత కలిశాయి. అయితే మార్కెట్ ఆటుపోట్ల కారణంగా జూన్, జూలైల్లో ఇవి 18 లక్షల చొప్పున పరిమితమయ్యాయి!

పోటాపోటీగా సీడీఎస్‌ఎల్-ఎన్‌ఎస్‌డీఎల్

సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (సీడీఎస్‌ఎల్) అత్యధికంగా 7.16 కోట్ల డీమ్యాట్ ఖాతాలను నిర్వహిస్తోంది. నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ సర్వీసెస్(సీడీఎస్‌ఎల్)కు 2.89 కోట్ల డీమ్యాట్ ఖాతాలున్నాయి. ఇక కస్టడీలోని ఆస్తుల(ఏయూసీ) విలువ విషయానికివస్తే సీడీఎస్‌ఎల్ వద్ద రూ. 38.5 ట్రిలియన్లు, ఎన్‌ఎస్‌డీఎల్ వద్ద భారీగా రూ. 320 ట్రిలియన్లకు చేరింది. 2020 ఏప్రిల్‌లో ఇది రూ. 174 ట్రిలియన్లు మాత్రమే. కుటుంబ పొదుపు సొమ్మును ఇన్వెస్ట్ చేసేందుకు సెక్యూరిటీల మార్కెట్ అనువైన మార్గంగా పలువురు భావిస్తుండటం డీమ్యాట్ ఖాతాల వృద్ధికి కారణమని సీడీఎస్‌ఎల్ ఎండీ, సీఈవో నేహల్ వోరా పేర్కొన్నారు. అటు రిటైల్, ఇటు సంస్థాగత ఇన్వెస్టర్ల పెట్టుబడులు ఊపందుకోవడం ఏయూసీలో భారీ వృద్ధికి దోహదం చేసినట్లు ఎన్‌ఎస్‌డీఎల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ వాగల్ తెలియజేశారు.

ఈక్విటీల్లో 6 శాతమే...

డీమ్యాట్ ఖాతాలు 10 కోట్లను దాటినప్పటికీ ఇన్వెస్టర్ల సంఖ్య 6-7 కోట్లుకావచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేశారు. వివిధ బ్రోకరేజీ సంస్థల వద్ద డీమ్యాట్ ఖాతాలు తెరవడంతో వీటి సంఖ్య అధికంగా నమోదవుతున్నట్లు అభిప్రాయపడ్డారు. ఈ లెక్కల ప్రకారం ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్న ఇన్వెస్టర్లు సంఖ్య 6 శాతమేనని వివరించారు. దేశీ రిటైల్ ఇన్వెస్టర్లలో అత్యధికులు మ్యూచువల్ ఫండ్స్, బీమా, పెన్షన్ మార్గాలలో పెట్టుబడులు చేపడుతున్నట్లు తెలియజేశారు.

రెండురోజుల తర్వాత లాభాలు

- కలిసొచ్చిన అంతర్జాతీయ సంకేతాలు
- క్రూడాయిల్ ధరల తగ్గుదల
- సెన్సెక్స్ 659 పాయింట్లు ప్లస్
- 174 పాయింట్లు బలపడి నిఫ్టీ
- బ్యాంకింగ్, ఆర్థిక షేర్లకు డిమాండ్
- జీవితకాల గరిష్టానికి ఇన్వెస్టర్ల సంపద



ముంబై: స్టాక్ సూచీలు రెండురోజుల వరుస నష్టాల తర్వాత గురువారం లాభపడ్డాయి. బ్యాంకింగ్, ఐటీ, ఆటో, ఇంధన షేర్లకు దిగువ స్థాయిలో కొనుగోళ్ల మద్దతు లభించడంతో ఒకశాతం లాభపడ్డాయి. సెన్సెక్స్ 659 పాయింట్లు పెరిగి 59,688 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 174 పాయింట్లు బలపడి 17,799 వద్ద నిలిచింది. మెటల్, ఫార్మా, రియల్టీ షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. ఇటీవల విస్తృతస్థాయి మార్కెట్ ర్యాలీలో భాగంగా బీఎస్ఈ మిడ్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒకటిన్నర శాతం లాభపడ్డాయి. విదేశీ ఇన్వెస్టర్లు రూ.2,913 కోట్ల షేర్లను కొన్నారు. దేశీయ ఇన్వెస్టర్లు రూ.213 కోట్ల షేర్లను అమ్మేశారు. సెన్సెక్స్ సూచీ 659 పాయింట్లు పెరగడంతో బీఎస్ఈలో రూ.1.84 లక్షల కోట్ల సంపద సృష్టి జరిగింది. దీంతో ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్ఈ కంపెనీల మొత్తం మార్కెట్ విలువ జీవితకాల గరిష్ట స్థాయి రూ.280.8 లక్షల కోట్లకు చేరింది. డాలర్ మారకంలో రూపాయి విలువ 23 బలపడి 79.72 వద్ద స్థిరపడింది.

లాభాలు ఎందుకంటే...

ప్రపంచ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు అందాయి. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు చల్లబడ్డాయి. యూఎస్‌లో పదేళ్ల కాలపరిమితి గల ట్రెజరీ బాండ్లపై రాబడులు తగ్గుముఖం పట్టాయి. దేశీయ మార్కెట్లో విదేశీ ఇన్వెస్టర్లు తిరిగి కొనుగోళ్లు చేపట్టారు. అధిక వెయిటేజీ ఆర్థిక, బ్యాంకింగ్, ఐటీ షేర్లు రాణించడం సూచీలకు కలిసొచ్చింది.

మార్కెట్లో మరిన్ని సంగతులు

- బ్యాంకింగ్ షేర్లలో భాగంగా ఐసీఐసీఐ బ్యాంక్ షేరు ఇంట్రాడేలో 3% బలపడి రూ.900.50 వద్ద జీవితకాల గరిష్టస్థాయిని నమోదు చేసింది. చివరికి 2.5% లాభంతో రూ.899 వద్ద స్థిరపడింది.
- మహీంద్రా అండ్ మహీంద్రా షేరు ట్రేడింగ్‌లో మూడుశాతానికి దూసుకెళ్లి రూ.1331 వద్ద జీవితకాల గరిష్టాన్ని అందుకుంది. చివరికి రెండున్నర శాతం లాభంతో రూ.1,321 వద్ద నిలిచింది. కంపెనీ మార్కెట్ విలువ (క్యాపిటలైజేషన్) రూ.1.64 లక్షల కోట్లుగా నమోదైంది. ఈ క్రమంలో మార్కెట్ క్యాప్ పరంగా టాటా మోటార్స్(రూ.1.46 లక్షల కోట్లు)ను అధిగమించి రెండో అత్యంత విలువైన ఆటోమొబైల్ కంపెనీగా అవతరించింది.
- షేర్ల బై బ్యాక్ ప్రతిపాదనతో తాన్లా ప్లాట్‌ఫామ్స్ షేరు ఐదుశాతం లాభపడి రూ.836.35 వద్ద అప్పర్ సర్క్యూట్‌ను తాకింది.

సాక్షి స్పోర్ట్స్

1 అంతర్జాతీయ టి20ల్లో కోహ్లికి ఇది తొలి సెంచరీ. గతంలో 94 నాటౌట్ (హైదరాబాద్‌లో, వెస్టిండీస్‌పై-2019 డిసెంబర్ 6) అతని అత్యధిక స్కోరు.

★ ఈ మ్యాచ్‌కు ముందు కోహ్లి చివరిసారిగా 2019 నవంబర్ 23న కోల్‌కతాలో బంగ్లాదేశ్‌పై టెస్టులో సెంచరీ సాధించాడు.

కోహ్లి కమాల్

1020 రోజులు... ఒకటి కాదు రెండు కాదు దాదాపు మూడేళ్లుగా ఎదురు చూసిన క్షణం... సింగిల్ తీసినంత సులువుగా సెంచరీలు సాధించిన కోహ్లి 70నుంచి 71కి చేరేందుకు మైళ్ల కొద్దీ సుదీర్ఘ ప్రయాణం చేస్తున్న భావన... ఆటలో లోపం కనిపించలేదు, పరుగులు చేయడం లేదనే సమస్య రాలేదు... అయితే తన ఘనతలే తనకు శత్రువుగా మారినట్లుగా, తానే నిర్దేశించిన స్థాయిని అందుకోలేని ప్రతీ సారి అభిమానులకు అదో వైఫల్యంలాగే కనిపించింది. బయట నుంచి విమర్శలు, విశ్లేషణలు సరే సరి. రోజులు గడచిపోతున్నా... టెస్టులు, వన్డేలు ముగిసిపోతున్నా ఆ శతకం మాత్రం రాదే! ఇక ఎప్పుడో, అసలు చేస్తాడా లేదా అనుకుంటున్న దశలో కోహ్లి కొట్టి పడేశాడు. అనూహ్యంగా, గతంలో ఒక్క సెంచరీ లేని ఫార్మాట్‌లో మెరుపు శతకంతో చెలరేగాడు. వేయి రోజులకు పైగా సాగిన వేదనకు తెర దించుతూ తనకే సొంతమైన సొగసరి షాట్లతో సత్తా చాటాడు. చూడచక్కటి సిక్సర్‌తో ఆ ఘనతను అందుకొని చిరునవ్వులు చిందించాడు. ఫలితంపరంగా ప్రాధాన్యత లేని మ్యాచ్‌లో ఈ రోజు మాత్రం జట్టు ఆటకంటే ఒక అద్భుత వ్యక్తిగత ప్రదర్శనకు సలామ్ కొడదాం!



విరాట్ కోహ్లి సెంచరీ

- అఫ్గాన్‌పై 101 పరుగులతో భారత్ ఘనవిజయం

దుబాయ్: విరాట్ కోహ్లి (61 బంతుల్లో 122 నాటౌట్; 12 ఫోర్లు, 6 సిక్సర్లు) అంతర్జాతీయ టి20 కెరీర్‌లో తొలి శతకాన్ని నమోదు చేశాడు. దీంతో ఆసియా కప్‌ను భారత్ విజయంతో ముగించింది. 'సూపర్-4'లోని తమ ఆఖరి పోరులో భారత్ 101 పరుగుల తేడాతో అఫ్గానిస్తాన్‌ను చిత్తుగా ఓడించింది. మొదట భారత్ 20 ఓవర్లలో 2 వికెట్లకు 212 పరుగుల భారీ స్కోరు చేసింది. టోర్నీలో ఇదే అత్యధిక స్కోరు. రాహుల్ (41 బంతుల్లో 62; 6 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు. మరో వైపు మ్యాచ్‌లోనే కాదు... ఈ టోర్నీకే హైలైట్ ఇన్నింగ్స్‌ను కోహ్లి ఆవిష్కరించాడు. 11వ ఓవర్లో 32 బంతుల్లో (5 ఫోర్లు, 2 సిక్సర్లు) ఫిఫ్టీ కొట్టిన కోహ్లి... మరో యాభై పరుగులకు 21 బంతులే సరిపోయాయి. 19వ ఓవర్ తొలి రెండు బంతుల్ని 4, 6గా బాదేసిన విరాట్ కేవలం 53 బంతుల్లో (11 ఫోర్లు, 4 సిక్సర్లు) శతకాన్ని అందుకున్నాడు. 16 ఓవర్లు పూర్తయినప్పుడు కూడా కోహ్లి స్కోరు 68 పరుగులే. శతకం చేస్తాడని ఎవరూ అనుకోలేదు. ఫరీద్ వేసిన 17వ ఓవర్లో 2 బౌండరీలు బాదిన విరాట్ తర్వాత ఫారుఖి బౌలింగ్‌లోను 2 ఫోర్లు కొట్టాడు. ఈ ధాటికి నైంటీస్‌లోకి వచ్చిన కోహ్లి... ఫరీద్ 19వ ఓవర్ రెండు బంతులు వేయగానే సెంచరీ పూర్తయ్యింది. ఫారుఖి వేసిన ఆఖరి ఓవర్లో కోహ్లి 6, 6, 4 కొట్టడంతో 18 పరుగులు వచ్చాయి. తర్వాత కొండంత లక్ష్యాన్ని ఛేదించేందుకు దిగిన అఫ్గాన్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 111 పరుగులే చేసింది. భువనేశ్వర్ (4-1-4-5) పేస్‌కు 9 పరుగులకే 4 వికెట్లను కోల్పోయిన అఫ్గాన్ జట్టులో ఇబ్రహీం (64 నాటౌట్; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఒక్కడే పోరాడాడు.

స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్: రాహుల్ (సి) నజీబుల్లా (బి) ఫరీద్ 62; కోహ్లి నాటౌట్ 122; సూర్యకుమార్ (బి) ఫరీద్ 6; పంత్ నాటౌట్ 20; ఎక్స్‌ట్రాలు 2; **మొత్తం** (20 ఓవర్లలో 2 వికెట్లకు) 212. **వికెట్ల పతనం:** 1-119, 2-125.
బౌలింగ్: ఫారుఖి 4-0-51-0, ముజీబ్ 4-0-29-0, ఫరీద్ 4-0-57-2, రషీద్ 4-0-33-0, నబీ 3-0-34-0, అజ్మతుల్లా 1-0-8-0.
అఫ్గానిస్తాన్ ఇన్నింగ్స్: హజ్రతుల్లా (ఎల్బీ) (బి) భువనేశ్వర్ 0; రహ్మతుల్లా (బి) భువనేశ్వర్ 0; ఇబ్రహీమ్ నాటౌట్ 64; కరీమ్ (సి) కోహ్లి (బి) భువనేశ్వర్ 2; నజీబుల్లా (ఎల్బీ) (బి) భువనేశ్వర్ 0; నబి (ఎల్బీ) (బి) అర్ష్‌దీప్ 7; అజ్మతుల్లా (సి) కార్తీక్ (బి) భువనేశ్వర్ 1; రషీద్ (సి) అక్షర్ (బి) హుడా 15, ముజీబ్ (బి) అశ్విన్ 18; ఫరీద్ నాటౌట్ 1; ఎక్స్‌ట్రాలు 3; **మొత్తం** (20 ఓవర్లలో 8 వికెట్లకు) 111. **వికెట్ల పతనం:** 1-0, 2-1, 3-9, 4-9, 5-20, 6-21, 7-54, 8-87. **బౌలింగ్:** భువనేశ్వర్ 4-1-4-5, దీపక్ 4-0-28-0, అర్ష్‌దీప్ 2-0-7-1, అక్షర్ 4-0-24-0, అశ్విన్ 4-0-27-1, హుడా 1-0-3-1, దీనేశ్ కార్తీక్ 1-0-18-0.

"సెంచరీల మధ్య ఇంత విరామం రావడటం నిజంగా నాకే ఆశ్చర్యంగా అనిపిస్తోంది. నేను 60 పరుగులు చేసినా విఫలం అయ్యాడనడం కూడా ఆశ్చర్యపరిచేది. ఇంత కాలంగా కూడా చాలా బాగా ఆడుతున్నా సెంచరీకి అది సరిపోలేదేమో. గతంలోనూ నాకు దేవుడు ఎన్నో గొప్ప క్షణాలు అందించాడు. ఇదీ దైవనిర్ణయమే. కష్టపడటమే మన చేతుల్లో ఉంది. నేనూ ఈ రోజు చాలా పట్టుదలగా బ్యాటింగ్ చేశా. ఆసియా కప్‌కు ముందు చాలా మంది నాకు ఎన్నో సలహాలిచ్చారు. నేనూ బాగా ఆడిన పాత వీడియోలు మళ్లీ మళ్లీ చూసుకున్నాను. కానీ ఆట మాత్రం అదే. మానసికంగానే ఏదో సమస్య ఉందని అనిపించి కొంత విరామం తీసుకున్నా. ఇప్పుడు కొత్త ఉత్సాహంతో వచ్చి బాగా ఆడా. నా కష్టకాలంలో అండగా నిలిచిన నా భార్య నేను జీవితాన్ని చూసే ధోరణితో మార్పు తెచ్చింది. ఆమెతో పాటు నా కూతురు వామికకు ఈ సెంచరీ అంకితం'

122 టి20ల్లో భారత్ తరఫున ఇదే అత్యధిక వ్యక్తిగత స్కోరు. టీమిండియా ఆటగాళ్లు 10 సెంచరీలు నమోదు చేయగా కోహ్లికంటే ముందు రోహిత్ (4 సెంచరీలు), రాహుల్ (2), రైనా, దీపక్ హుడా, సూర్యకుమార్ యాదవ్ ఈ ఘనత సాధించారు.

71 అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సెంచరీల్లో రికీ పాంటింగ్ (71)తో కోహ్లి సమంగా నిలిచాడు. అతను టెస్టుల్లో 27, వన్డేల్లో 43 సెంచరీలు చేశాడు. సచిన్ (100) అగ్రస్థానంలో ఉన్నాడు.

అల్కరాజ్ అద్భుతం




సబలెంకా

- 5 గంటల 15 నిమిషాల క్వార్టర్స్‌లో సిన్నర్‌పై విజయం
- సెమీస్ చేరిన టియాఫో
- స్వియాటెక్, సబలెంకా కూడా
- యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ

న్యూయార్క్: 315 నిమిషాలు... 19 ఏళ్ల కార్లోస్ అల్కరాజ్, 21 ఏళ్ల జన్నిక్ సిన్నర్ మధ్య జరిగిన యూఎస్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్ సమరమిది. యూఎస్ ఓపెన్ చరిత్రలో రెండో సుదీర్ఘ పోరుగా రికార్డులకెక్కిన ఈ మ్యాచ్‌లో ఇరువురు ఆటగాళ్లు కొదమసింహాల్లా తలపడగా చివరకు అల్కరాజ్‌దే పైచేయి అయింది. భారత కాలమానం ప్రకారం గురువారం ఉదయం ముగిసిన ఈ మ్యాచ్‌లో మూడో సీడ్ అల్కరాజ్ (స్పెయిన్) 6-3, 6-7 (7/9), 6-7 (0/7), 7-5, 6-3 స్కోరుతో 11వ సీడ్ సిన్నర్ (ఇటలీ)పై చిరస్మరణీయ విజయం సాధించి సెమీ ఫైనల్లోకి ప్రవేశించాడు. తద్వారా 1990 (పీట్ సంప్రాస్) తర్వాత యూఎస్ ఓపెన్‌లో సెమీస్ చేరిన పిన్న వయస్కుడిగా గుర్తింపు పొందాడు. సెమీ ఫైనల్లో అల్కరాజ్ 22వ సీడ్ ఫ్రాన్సెస్ టియాఫో (అమెరికా)తో తలపడతాడు. క్వార్టర్స్ మ్యాచ్‌లో టియాఫో 7-6 (7/3), 7-6 (7/0), 6-4 తేడాతో ఆంద్రీ రుబ్లెవ్ (రష్యా)ను ఓడించి సెమీస్ చేరాడు. 2006 (ఆండీ రాడిక్) తర్వాత యూఎస్ ఓపెన్‌లో సెమీస్ చేరిన తొలి అమెరికా ఆటగాడు టియాఫో కావడం విశేషం.

ప్రతీ షాట్‌లో పోరాటం...

ఈ ఏడాది వింబుల్డన్‌లో సిన్నర్ చేతిలో ఓడిన అల్కరాజ్ ప్రతీకారం తీర్చుకునే దిశగా తొలి సెట్‌లో ప్రత్యర్థి సర్వీస్‌ను మూడు సార్లు బ్రేక్ చేసి ఆధిక్యం ప్రదర్శించాడు. అయితే రెండో సెట్‌లో కోలుకున్న సిన్నర్ గట్టి పోటీనిచ్చాడు. నాలుగు సెట్ పాయింట్లు కాపాడుకున్న అతను టైబ్రేక్‌కు తీసుకెళ్లాడు. ఇక్కడా మరో సెట్ పాయింట్‌ను కాచుకొని స్కోరు సమం చేశాడు. మూడో సెట్‌లో కూడా ఇదే ఫలితం పునరావృతమైంది. అయితే ఈ సారి అల్కరాజ్ ముందుగా 4-2తో, ఆపై 6-5తో ఆధిక్యంలోకి వెళ్లి కూడా సెట్‌ను కోల్పోయాడు. సిన్నర్ పదునైన డిఫెన్స్‌తో స్పెయిన్ ఆటగాడిని అడ్డుకోగలిగాడు. నాలుగో సెట్ మళ్లీ హోరాహోరీగా సాగింది. ఇప్పుడు దురదృష్టం సిన్నర్‌ను పలకరించింది. 5-4తో ఆధిక్యంలో ఉండి సెమీస్ చేరేందుకు సర్వీస్ చేసిన అతను అనూహ్యంగా పట్టు కోల్పోయాడు. పుంజుకున్న అల్కరాజ్ పదో గేమ్‌తో పాటు మరో రెండు గేమ్‌లు వరుసగా నెగ్గి ఫలితాన్ని చివరి సెట్‌కు తీసుకెళ్లాడు. అప్పటికే ఇద్దరూ తీవ్రంగా అలసిపోగా...అల్కరాజ్ మాత్రం పట్టుదల కనబర్చి ఏకపక్షంగా సెట్‌ను సాధించి మ్యాచ్ గెలుచుకున్నాడు. సిన్నర్ 8, అల్కరాజ్ 5 ఏస్‌ల చొప్పున కొట్టగా... అల్కరాజ్ అనవసర తప్పిదాలు(38)తో పోలిస్తే సిన్నర్ (61) ఎక్కువ తప్పులతో మూల్యం చెల్లించుకున్నాడు.

నంబర్‌వన్ జోరు...

మహిళల సింగిల్స్‌లో వరల్డ్ నంబర్‌వన్ ఇగా స్వియాటెక్ (పోలండ్), అరైనా సబలెంకా (బెలారస్) సెమీస్‌లోకి అడుగు పెట్టారు. స్వియాటెక్ 6-3, 7-6 (7/4) స్కోరుతో ఎనిమిదో సీడ్ జెస్సికా పెగులా (అమెరికా)పై విజయం సాధించగా...ఆరో సీడ్ సబలెంకా 6-1, 7-6 (7/4)తో కరోలినా ప్లిస్కోవా (చెక్ రిపబ్లిక్)ను చిత్తు చేసింది.

ఆస్ట్రేలియాదే రెండో వన్డే


జంపా

కెయిన్స్: వరుసగా రెండో వన్డే కూడా నెగ్గిన ఆస్ట్రేలియా 'చాపెల్-హ్యాడ్లీ' సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. గురువారం జరిగిన రెండో వన్డేలో న్యూజిలాండ్‌ను 113 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా చిత్తుగా ఓడించింది. చిత్రంగా ఈ పోరులో తొలుత ఆసీస్ 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 195 పరుగులు చేసింది. టాపార్డర్‌లో ఒకే ఒక్కడు స్మిత్ (94 బంతుల్లో 61; 5 ఫోర్లు, 1 సిక్స్) రాణించగా, మ్యాక్స్‌వెల్ (50 బంతుల్లో 25; 1 ఫోర్, 1 సిక్స్), స్టార్క్ (45 బంతుల్లో 38; 2 ఫోర్లు, 1 సిక్స్) మెరుగ్గా ఆడారు. అనంతరం న్యూజిలాండ్ 33 ఓవర్లలో 82 పరుగులకే ఆలౌటైంది. లెగ్ స్పిన్నర్ జంపా (5/35) ఉచ్చులో కివీస్ చిక్కుకుంది. కెప్టెన్ విలియమ్సన్ (17) టాప్‌స్కోరర్ కాగా... ఏడుగురు బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు.

హాకీ ప్రపంచకప్ డ్రా విడుదల

భువనేశ్వర్: వచ్చే ఏడాది భారత్‌లో నిర్వహించే పురుషుల ప్రపంచకప్ హాకీ టోర్నమెంట్‌కు సంబంధించిన డ్రా గురువారం విడుదల చేశారు. భువనేశ్వర్, రూర్కెలా వేదికల్లో వచ్చే జనవరి 13 నుంచి 28వరకు ఈ మెగా ఈవెంట్ జరుగనుంది. ప్రపంచ ఐదో ర్యాంకర్, ఆతిథ్య భారత్ 'పూల్-డి'లో ఇంగ్లండ్, స్పెయిన్, వేల్స్‌లతో తలపడనుంది. ఈ పూల్‌లో మెరుగైన ర్యాంకింగ్ జట్టు భారతే! ఇంగ్లండ్ (6), స్పెయిన్ (8), వేల్స్ (16)లు ఆతిథ్య జట్టుకు దిగువనే ఉన్నాయి. 'పూల్-ఎ'లో ప్రపంచ నంబర్‌వన్ ఆస్ట్రేలియా, 2016 ఒలింపిక్ చాంపియన్ అర్జెంటీనా, ఫ్రాన్స్, దక్షిణాఫ్రికా ఉన్నాయి. ప్రపంచ చాంపియన్ బెల్జియం 'పూల్-బి'లో ఉంది. ఈ పూల్‌లో జర్మనీ, కొరియా, జపాన్ మిగతా జట్లు. 'పూల్-సి'లో గత రన్నరప్ నెదర్లాండ్స్, న్యూజిలాండ్, మలేసియా, చిలీ ఉన్నాయి.

రేప్ కేసులో క్రికెటర్ లమిచానే



కఠ్మాండు: నేపాల్ క్రికెట్ జట్టు కెప్టెన్ సందీప్ లమిచానే 17 ఏళ్ల మైనర్ బాలికను రేప్ చేసినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. ఆగస్టు 21న బాలికకు కఠ్మాండు, భక్తపూర్‌లలోని పలు ప్రదేశాలు చూపించిన లమిచానే ఆ రోజు రాత్రి కఠ్మాండులోని హోటల్ గదిలో అత్యాచారం చేశాడని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు అరెస్ట్ వారెంట్ జారీ చేయడంతో నేపాల్ క్రికెట్ బోర్డు 22 ఏళ్ల లమిచానేను సస్పెండ్ చేసింది. 30 వన్డేలు, 44 టి20లు ఆడిన అతను ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున 2018లో ఐపీఎల్ బరిలో దిగాడు.